RNI.No. APTEL/2014/57702




Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

# ఉదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 11 ‖ సంచిక : 44 ‖ గుంటూరు ‖ బుధవారం, ఏప్రిల్ 10, 2024 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 1.00 ‖ పేజీలు : 12

# తాగునీటిపై స్పెషల్ ఫోకస్?

హైదరాబాద్,ఏప్రిల్ 096 : రాష్ట్రంలో తాగునీటికి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టింది. జూన్ వరకు ఎండల తీవ్రత పెరిగినప్పటికీ తాగునీటి ఎద్దడి లేకుండా అన్ని గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు చేపడుతోంది.

ఏ రోజుకారోజు ప్రభుత్వ యంత్రాంగం తాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహిస్తోంది. ఎక్కడన్నా తాగునీటి ఇబ్బంది ఉన్నట్లు ఫిర్యాదులు, వార్తలు వస్తే.. వెంటనే అక్కడున్న సమస్యను తెలుసుకొని తాగునీటిని అందించేందుకు అవసరమైన చర్యలు చేపడుతోంది.

వేసవిలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను పర్యవేక్షించేందుకు ఇప్పటికే ప్రభుత్వం ఉమ్మడి జిల్లాలకు పది మంది సీనియర్ ఐఏఎస్ లను ప్రత్యేక అధికారులుగా నియమించింది.

రాష్ట్రంలో గ్రేటర్ హైదరాబాద్ ను మినహాయిస్తే మొత్తం 142 పట్టణాలున్నాయి. వీటిలో 130 మున్సిపాలిటీలున్నాయి. 12 కార్పొరేషన్లున్నాయి.

130 పట్టణల్లో తాగునీటి సరఫరాకు ఢోకా లేదు. సాధారణ రోజులతో పోలిస్తే కేవలం పది శాతంలోపు తాగునీటి సరఫరా తగ్గినప్పటికీ ప్రజల అవసరాలకు సరిపడే నీటిని అందిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.

సాధారణ రోజుల్లో సగటున రోజుకు 1398.05 ఎంఎల్ డీ ల (మిలియన్స్ ఆఫ్ లీటర్ ఫర్ డే) తాగునీటి సరఫరా జరుగుతుంది. ప్రస్తుతం 1371 ఎం ఎల్ డీల నీటి సరఫరా ఉంది. 26.31 ఎంఎల్ డీల కొరత ఉంది.

పది మున్సిపాలిటీలతో పాటు కరీంనగర్, ఖమ్మం రెండు కార్పొరేషన్ల పరిధిలో తాగునీటి కొరత ఎక్కువగా ఉంది.

ఎండలు పెరిగిన కొద్దీ ఈ రెండు పట్టణాల్లో నీటి ఎద్దడి పెరుగుతుందనే అంచనాలతో ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతోంది.



తలసరి నీటి అవసరాన్ని పరిశీలిస్తే 27 పట్టణాల్లో ప్రస్తుతం 135 ఎల్ పీ సీ డీ (లీటర్ ఫర్ పర్సన్ ఫర్ డే) కంటే ఎక్కువ నీటి సప్లై ఉంది. 48 పట్టణాల్లో 100 నుంచి 135 ఎల్ పీ సీ డీ ల మధ్య తాగునీటి సరఫరా జరుగుతోంది.

100 ఎల్ పీసీడీ కంటే తక్కువగా సరఫరా అవుతున్న 67 పట్టణాలు సమస్యాత్మకమైనవిగా ప్రభుత్వం గుర్తించింది. అక్కడ ఎండాకాలానికి సరిపడే ప్రత్యామ్నాయ నీటి వనరులను గుర్తించి సరఫరా చేయాలని నిర్ణయించింది.

రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో 23839 ఆవాసాలకు మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా జరుగుతోంది. ఇప్పటికైతే ఎక్కడా తాగునీటి ఎద్దడి లేదని మిషన్ భగీరథ అధికారులు చెబుతున్నారు. అన్ని గ్రామాల్లో 100 ఎల్పీసీడీ నీటి సరఫరా చేస్తున్నారు.

ఎక్కడైనా సమస్య ఉత్పన్నమైనా వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నారు. గ్రిడ్ పంప్లతో పాటు స్టాండ్ బైగా పంప్లు అందుబాటులో ఉంచారు. జిల్లా స్థాయిలో అత్యవసరంగా చేపట్టాల్సిన పనులకు జిల్లా కలెక్టర్లకు మొత్తం రూ.100 కోట్ల నిధులు విడుదల చేశారు. ఒక్కో నియోజకవర్గానికి రూ.కోటి చొప్పున 15వ ఆర్థిక సంఘం నిధులను కూడా ఖర్చు చేసే వెసులుబాటు కల్పించారు. పట్టణాలు, గ్రామాలన్నింటా సమీప నీటి వనరులను ఉపయోగించుకోవాలని ఇప్పటికే అన్ని మున్సిపల్, కార్పొరేషనల్ అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

అటు గోదావరి, ఇటు కృష్ణా పరిధిలోని రిజర్వాయర్లలో నీటి మట్టం తగ్గిపోవటంతో పాటు అక్టోబర్ నుంచి వర్షాలు లేకపోవటంతో తాగునీటి సమస్య ఉత్పన్నమైంది. నాగార్జునసాగర్ నుచి పాలేరు, ఉదయ సముద్రం రిజర్వాయర్ల ద్వారా నల్గొండ, ఖమ్మం పట్టణాలకు నీటిని అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.

మిడ్ మానేర్, ఎల్ ఎండీ నుంచి కరీంనగర్ పట్టణానికి సరిపడే నీటిని అందించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుంటోంది. అవసరమైతే కర్ణాటక లోని నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి కొంత నీటిని విడుదల చేయాలని అక్కడి ప్రభుత్వాన్ని కోరాలని ఇప్పటికే ఇరిగేషన్ విభాగం ప్రతిపాదనలు సిద్ధం చేసుకుంది. నారాయణపూర్ నుంచి జూరాల రిజర్వాయర్ కు వచ్చే నీటితో గద్వాల మిషన్ భగీరథ కు తాగునీటి సరఫరా చేసుకోవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు 131 పట్టణాల్లో అందుబాటులో ఉన్న 294 ప్రభుత్వ ట్యాంకర్లతో పాటు 97 ట్యాంకర్లను అద్దెకు తీసుకుంది. అత్యవసరమైతే ప్రజలకు ఇబ్బంది లేకుండా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ఆదేశాలు ఇచ్చింది.

# కవిత జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపు



ఢిల్లీ: ఎంఎల్సి కవిత జ్యుడిషియల్ కస్టడీని ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు మార్చి 23 వరకు పొడిగించింది. మంగళవారంతో కవిత జ్యుడిషియల్ కస్టడీ ముగియడంతో రౌస్ రెవెన్యూ కోర్టు ప్రత్యేక జడ్జి కావేరి బవేజా ముందు ఆమెను ఇడి అధికారులు హాజరుపరిచారు. కవిత బయట ఉంటే కేసు దర్యాప్తుపై ప్రభావం పడుతుందని జ్యుడీషియల్ కస్టడీ పొడిగించాలని ఇడి తరపు న్యాయవాది కోరారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ మనీ లాండరింగ్ కేసులో దర్యాప్తు కొనసాగుతుండడంతో మరో 14 రోజులు పొడిగించాలని కోర్టును ఇడి కోరింది. కవిత జ్యుడీషియల్ కస్టడీ పొడిగించడానికి ఇడి దగ్గర ఏమీ లేవని ఆమె తరుపు న్యాయవాది రానా కోర్టుకు తెలిపారు.

కవిత ప్రభావితం చేసే వ్యక్తి కాదని, గత రెండు సంవత్సరాల నుంచి దర్యాప్తు సాగుతోందని, కవిత కోర్టులో నేరుగా మాట్లాడేందుకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేయడంతో జడ్జి నిరాకరించారు. ఇరువర్గాల వాదనలు విన్న తరువాత రౌస్ రెవెన్యూ కోర్టు కవిత జ్యూడీషియల్ కస్టడీని మరో 14 రోజుల పాటు పొడిగిస్తూ తీర్పు వెల్లడించింది. కోర్టు అనుమతి ఇవ్వడంతో భర్త అనిల్, కుటుంబ సభ్యులతో ఆమె మాట్లాడారు. లిక్కర్ పాలసీ మనీ లాండరింగ్ కేసులో మార్చి 15న కవిత అరెస్టు అయిన విషయం తెలిసిందే. పది రోజులు ఇడి కస్టడీలో ఉండగా 14 రోజుల పాటు తీహార్ జైల్లో ఉన్నారు.

# రణ్దీప్ సూర్జేవాలాకు ఎన్నికల సంఘం నోటీసు !

న్యూఢిల్లీ: బిజెపి ఎంపీ హేమా మాలినిపై వివాదాస్పద వ్యాఖ్య చేసినందుకు ఎన్నికల సంఘం కాంగ్రెస్ నాయకుడు రణ్దీప్ సూర్జేవాలాకు షోకాజ్ నోటీసు ఇచ్చింది. బిజెపి షేర్ చేసిన వీడియోలో సూర్జేవాలా "ప్రజలు తమ ఎంపీ/ఎంఎల్ఏ లను ఎందుకు ఎన్నుకుంటారు? ప్రజా గళాన్ని వారు వినిపిస్తారని. నాకడానికి ఎన్నుకున్న హేమా మాలినిలా కాదు" అన్నారు. కాగా సూర్జేవాలా దీనిని ఖండించారు. బిజెపి ఐటి సెల్ మార్ఫ్ వీడియో క్లిప్ ను సోషల్ మీడియాలో పెట్టిందన్నారు. "హేమాజీ అంటే మాకెంతో గౌరవం, ఆమె ధర్మేంద్ర జీని వివాహం చేసుకున్నారు. ఆ లెక్కన ఆమె మాకు కోడలితో సమానం" అని స్పష్టం చేశారు.



సూర్జేవాలా చేశారన్న వ్యాఖ్యలపై హేమా మాలిని స్పందించారు. "పేరు ప్రఖ్యాతులున్న వారిని కాంగ్రెస్ లక్ష్యం చేసుకుంటోంది. పేరుప్రఖ్యాతులున్న వారిని తక్కువ చేయడం వల్ల వారికేమి మేలు జరుగదు. వారు మహిళలను ఎలా గౌరవించాలో ప్రధాని మోడీ నుంచి నేర్చుకోవాలి" అని మథురా ఎంపీ అయిన హేమా మాలిని అన్నారు.సూర్జేవాలి అన్న వీడియో సంగ్రహాన్ని ఎన్నికల సంఘం షేర్ చేస్తూ " ఆయన వ్యాఖ్యలు అమర్యాదగా, అసభ్యంగా ఉన్నాయి. అవి శ్రీమతి హేమా మాలినిని అవమానించే విధంగానే కాదు, ఆమె పార్లమెంట్ సభ్యత్వాన్ని కూడా కించ పరిచే విధంగా ఉన్నాయి. అంతేకాక ఓ పార్లమెంటు సభ్యురాలి గౌరవాన్ని, హుందాతనాన్ని, ప్రజా జీవితంలో ఉన్న మహిళను, మహిళలను అగౌరవపరిచేదిగా ఉంది'' అని పేర్కొంది. హేమా మాలిని ఉత్తర్ ప్రదేశ్ లోని 80 నియోజకవర్గాల్లో ఒకటైన మథుర నుంచి వరుసగా మూడో సారి పోటీచేయబోతున్నారు. ఆమె పోటీ చేసే లోక్ సభ ఏడో దశ ఎన్నిక ఏప్రిల్ 26న జరుగనున్నది. ఓట్ల లెక్కింపు జూన్ 4న జరుగనున్నది. నర్తకి, నటి, ఇద్దరు పిల్లల తల్లి, పార్లమెంటు సభ్యురాలు అయిన హేమా మాలినిపై వ్యాఖ్యానించేప్పుడు కాంగ్రెస్ నేత సూర్జేవాలా కాస్త ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడి ఉంటే బాగుండేది.

# రవీంద్ర భారతి లో ఘనంగా ఉగాది వేడుకలు..

హైదరాబాద్,ఏప్రిల్ 09 : శ్రీ క్రోధినామ నామ తెలుగు ఉగాది పర్వదిన వేడుకలు మంగళవారం రవీంద్ర భారతిలో సంప్రదాయకంగా అత్యంత వైభవంగా ఘనంగా జరిగాయి. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ & రాష్ట్ర భాషా ,సాంస్కృతిక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర పర్యాటక ,సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు పాల్గొని తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. నవ వసంతం లో అందరికి మేలు జరగాలని , సుఖ సంతోషాలతో , ఆయురారోగ్యాలతో జీవించాలని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆకాంక్షించారు.



జీవితంలో ఎదురయ్యే ఒడిదొడుకులను అధిగమించాలని షడ్రుచుల సమ్మేళనం అయిన ఉగాది వచ్చిడి సూచిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోషాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్, రాష్ట్ర బి. సి. కమిషన్ చైర్మన్ వకులభరణం కృష్ణ మోహన్ పాల్గొన్నారు.వేడుకలకు హాజరైన వారికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతి కుమారి స్వాగతం పలికారు. జీవితంలో కష్ట సుఖాలను ప్రతిబింబించే 6 రుచుల (షడ్రుచుల) కలయికే ఉగాది అని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.


ఈ వేడుకల్లో భాగంగా బ్రహ్మశ్రీ శ్రీ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి గారు శ్రీ క్రోదినామ తెలుగు సంవత్సర పంచాంగ పఠనం చేశారు. ఈ సంవత్సరం తిథి, రాశి, వార ఫలాలు గురించి ఆయన వివరించారు.

శ్రీ క్రోధి నామ సంవత్సరం అంటే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.

సమాజంలో మంచి చెడులు వుంటాయని, ఆయా అంశాల పట్ల కోపతాపాలకు తావివ్వకుండా సంయమనంతో ప్రశాంతంగా వ్యవహరించాలని రాష్ట్ర ప్రజలకు సూచించారు. శ్రీ క్రోధినామ ఉగాది వేడుకల్లో రాష్ట్ర పర్యాటక సాంకృతిక శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీమతి శైలజ రామయ్యర్ , రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ %డ% సమాచార పౌర సంబంధాల శాఖల స్పెషల్ కమిషనర్ శ్రీ ఎం . హనుమంతరావు, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు శ్రీ మామిడి హరికృష్ణ, దైవజ్ఞ శర్మ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఉగాది వేడుకలకు శ్రీ దక్షిణామూర్తి వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

# విజిలెన్స్ ఎండ్ ఎన్ఫోర్స్మెంట్ డి జి రాజీవ్ రతన్ కు సంతాపం తెలియజేసిన పోలీస్ అధికారులు.....

హైదరాబాద్,ఏప్రిల్ 09 : తెలంగాణ రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ జనరల్ రాజీవ్ రతన్ మంగళవారం నాడు మరణించారు. హైదరాబాద్ లోని రాయదుర్గం పోలీస్ స్టేషన్ ప్రాంతంలో ఉన్న ఏఐజి ఆసుపత్రి లో గుండెపోటుతో చికిత్స పొందుతూ ఆయన చనిపోయారు. తమ సహచర ఐపీఎస్ అధికారి ఆకస్మికంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ మరణించడంతో పలువురు ఐపీఎస్ అధికారులు ఆసుపత్రికి చేరుకొని శ్రద్ధాంజలి ఘటించారు. మరో ఆరు నెలల్లో ఉద్యోగ విరమణ పొందనున్న తరుణంలో సమర్థుడిగా ,మృదుస్వభావిగా , క్రమశిక్షణయుతమైన విధంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించే తమ సహచర ఐపీఎస్ అధికారి ఇక లేడు... తిరిగి రాడు అన్న వార్త పలువురు ఐపీఎస్ అధికారులలో ఆవేదన కలిగించింది. విషయం తెలుసుకున్న ఐపీఎస్ అధికారులు హుటాహుటిన ఏఐజి ఆసుపత్రికి చేరుకుని మౌనంగా వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు. రాష్ట్ర డిజిపి రవి గుప్తా, ఇంటలిజెన్స్ అడిషనల్ డీజీపీ బి .శివధర్ రెడ్డి, రైల్వేలు రోడ్ సేఫ్టీ అడిషనల్ డీజీపీ మహేష్ ఎం భగవత్, ఆర్టీసీ ఎండీ వి.సి సజ్జనార్, పోలీస్ కమిషనర్లు అవినాష్ మహంతి, తరుణ్ జోషి తదితరులు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డీజీ రాజీవ్ రతన్ భౌతికకాయాన్ని సందర్శించిన వారిలో ఉన్నారు.



**బుధవారం మధ్యాహ్నం అంత్యక్రియలు....**

విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ జనరల్ రాజీవ్ రతన్ భౌతిక కాయానికి బుధవారం మధ్యాహ్నం మహాప్రస్థానంలో అంత్యక్రియ నిర్వహించాలని అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఏఐజి ఆస్పత్రిలో ఉన్న ఆయన భౌతికయాన్ని బుధవారం ఉదయం ఆయన స్వగృహానికి తీసుకువెళ్తారు. మధ్యాహ్నం షేక్ పేట ప్రాంతంలోని మహాప్రస్థానానికి తీసుకువచ్చి అంత్యక్రియలు జరుపుతారు.

**ఐపీఎస్ అధికారిగా వివిధ హోదాల్లో ఉద్యోగ బాధ్యతలు...**

1991 ఐపీఎస్ బ్యాచ్ కి చెందిన రాజీవ్ రతన్ కరీంనగర్ జిల్లా ఎస్పీ గాను, హైదరాబాద్ రీజియన్ ఐజిగాను , అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ గాను ,రాష్ట్ర డిజిపి కార్యాలయంలో ఆర్గనైజేషన్ అడిషనల్ డీజీపీ గాను, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్గాను పనిచేసిన ఆయన ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ జనరల్ గా పనిచేస్తున్నారు. వచ్చే అక్టోబర్ నెలలో ఆయన ఉద్యోగ విరమణ పొందాల్సి ఉంది.

కానీ అకస్మాత్తుగా మంగళవారం నాడు గుండెపోటుతో మరణించారు.

## రాజీవ్ రతన్ మృతిపట్ల సిఎం రేవంత్ రెడ్డి సంతాపం

హైదరాబాద్: సీనియర్ ఐపిఎస్ అధికారి రాజీవ్ రతన్ హఠాన్మరణంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సుదీర్ఘ కాలంగా రాష్ట్రంలో పోలీసు విభాగానికి ఆయన అందించిన విశిష్టమైన సేవలను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. సమర్థవంతంగా, నిజాయితీగా విధులు నిర్వహించిన అధికారులను తెలంగాణ ప్రజలు ఎన్నటికీ మరిచిపోరన్నారు. రాజీవ్ రతన్ మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రస్తుతం రాజీవ్ రతన్ తెలంగాణ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్‌గా పని చేస్తున్నారు. మంగళవారం ఉదయం ఆయన తీవ్ర గుండెపోటు రావడంతో ఏఐజి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.

1991 ఐపిఎస్ బ్యాచ్ కు చెందిన రాజీవ్ రతన్ సమర్థవంతమైన అధికారిగా పేరు తెచ్చుకున్నారు. ఇటీవల మేడిగడ్డ ప్రాజెక్టుపై ప్రభుత్వం నియమించిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్? విచారణకు ఆయనే సారథ్యం వహించారు. గతంలో ఆయన కరీంనగర్ ఎస్పీగా, ఫైర్ సర్వీసెస్ డిజిగా సేవలందించారు. హైదరాబాద్ రీజియన్ ఐజిగా, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండిగా వివిధ హోదాల్లో పని చేశారు.

# సంపాదకీయం

## మోడీ భజనలో ఉత్తరాది మీడియా!

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ దేశ వ్యాప్తంగా భిన్న వర్గాల నుండి మోడీ పదేళ్ల పాలనపై విశ్లేషణ ఎక్కువైతున్నది. ఆయన పాలన కొనసాగాలని కోరేవాళ్లకన్నా మరో ఐదేళ్లు ఆయనే ప్రధానిగా ఉంటే దేశంలో సామాజిక న్యాయం, రాజ్యాంగ భద్రత ఇంకెంత దెబ్బ తింటాయో, నచ్చనివారిపై వ్యవస్థల దుర్వినియోగం ఎలా విరుచుకుపడుతుందో అనే బెంగ వాటిలో ప్రస్ఫుటమవుతోంది. నిజానికి ప్రస్తుతం బిజెపి ఏలుబడి గురించి ఉన్నదున్నట్లుగా రాసే పత్రికలు తక్కువే. మోడీకి దాసోహమైన పత్రికల నుండి, టివి ఛానళ్ల నుండి వెళ్లిపోయిన రాజకీయ విశ్లేషకులు సొంతంగా యూ ట్యూబ్ ఛానళు తెరిచి తమ ఘోషను వినిపిస్తున్నారు. బెదిరింపులకు, కేసులకు లొంగకుండా తమ అభిప్రాయాలను వ్యక్తపరుస్తున్న వారి సాహసానికి సలాం కొట్టాల్సిందే. అయితే అవి సామాన్యుల దాకా చేరవు. ఓట్లపై వాటి ప్రభావం తక్కువే ఉంటుంది.

దక్షిణ భారతంలో కాషాయ పాలన లేనందున ఇక్కడి ప్రభుత్వాలు పత్రికలకు కాస్త నోరు విప్పే అవకాశాన్ని ఇస్తున్నాయి. తెలుగు పత్రికలు చాలా మట్టుకు ప్రాంతీయ పార్టీలకు వత్తాసుగా నిలుస్తున్నా జాతీయ స్థాయిలో బిజెపి, కాంగ్రెస్‌లపై విమర్శలకు అడ్డేమీ చెప్పడం లేదు. అయితే దేశ వ్యాప్తంగా వెళ్లే ఇంగ్లీషు పత్రికలు, వాటి ఆన్‌లైన్ ఎడిషన్లు, ఇంగ్లీషు, హిందీ ఛానళ్లు బహిరంగంగా మోడీ భజన చేస్తున్నాయని తెలుస్తోంది. కొన్ని యూ ట్యూబ్ ఛానళ్లలో మోడీ పాలనపై వాస్తవిక సామాజిక విశ్లేషణ జరుగుతుండగా ప్రధాన మీడియాలో మాత్రం పెద్ద సంఖ్యలో ఆయనకు అనుకూలంగా మాట్లాడేవారిని పిలిపించి వ్యతిరేకంగా మాట్లాడే గొంతులను నొక్కేలా, ఎద్దేవా చేసేలా కార్యక్రమాలను నిర్మిస్తున్నారు. ఈ రకంగా చూస్తే మోడీ మూడోసారి ప్రధాని పీఠంపై కూచోగానే దేశంలో భారీ మార్పులు జరిగే అవకాశం కనబడుతోంది. అంబేడ్కర్‌కు దండం పెడుతూనే రాజ్యాంగాన్ని మార్చే చట్టాలు వచ్చేట్లున్నాయి. భిన్న సామాజిక వర్గాల అభ్యున్నతికి రాజ్యాంగం ప్రసాదించిన రిజర్వేషన్లు పలుచబడేలా 10% ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు ప్రవేశపెట్టినా ఎదిరించినవారు లేరు. ముస్లిం తదితర మైనారిటీల పట్ల బిజెపి నేతలు, కార్యకర్తలు బహిరంగంగా విమర్శలకు తెగబడుతున్నారు. హిందూ మతంలోని వర్ణ వ్యవస్థను పెంచి పోషించి దళిత, ఆదివాసీ, నిమ్నవర్గాలను అడుక్కి నెట్టేసి అగ్ర వర్ణాలకు ఊడిగం చేయించే ప్రమాదం ఉంది. వామ పక్షీయులకు, హేతువాదులకు రక్షణ కరువవుతున్నది. నిజానికి ఏ మతం అయినా ఆయా జాతిలో ఉన్న ఉన్నత వర్గాలకే మేలు చేస్తోంది అనేది చారిత్రిక సత్యం.

ఏ కాలంలోనైనా మతం వల్ల రాజులైన క్షత్రియులు, మంత్రులైన బ్రాహ్మలు తప్ప మరే వర్గాలు బాగుపడకపోగా అవి ఎన్నో కష్టనష్టాలు అనుభవించాయి. ఉత్తరభారతంలో ఉన్నంతగా మతమౌఢ్యం దక్షిణాన లేదు. అందుకే బిజెపి ఉచ్చులో వారు పడడం లేదు. అయితే పరిస్థితి ఎలా ఉందంటే దక్షిణ భారత, మైనారిటీల ఓట్లు బిజెపి గెలుపును అడ్డుకోలేవు. మైనారిటీలకు వారు సీట్లు ఇవ్వరు, వారి ఓట్లను ఆశించరు. ఇందువల్ల బిజెపి కోల్పోయేదేమీ లేదు. ఇక దక్షిణ రాష్ట్రాల విషయానికొస్తే గత ఎన్నికల్లో కర్ణాటకలో 25, తెలంగాణాలో 4 చోట్ల తప్ప మిగితా 3 రాష్ట్రాల్లో బిజెపి ఖాతా తెరవలేదు. ఈసారి కర్ణాటకలో కాంగ్రెస్ పాలన ఉన్నందున మళ్ళీ అన్ని సీట్లు రాకపోవచ్చు. ఇక్కడ తేలేదేమిటంటే బిజెపి గెలుపోటములపై దక్షిణాది ప్రభావం శూన్యం. దేశ వ్యాప్తంగా మేము విస్తరించామని బిజెపి చెప్పుకోవడానికే మాత్రమే ఇక్కడి సీట్లు పనికొస్తాయి. సెక్యులర్ విధానాల విషయంలో బిజెపికి ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్‌ను ఎంచుకోవచ్చు. అయితే గత ఎన్నికల్లో 52 సీట్లకే పరిమితమైన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఏ మేరకు కోలుకుంటుందో చెప్పలేము. పై సంఖ్యలో సగం దక్షిణాది పుణ్యమే. ఈసారి కూడా అదే పరిస్థితి ఉండొచ్చు. నెహ్రూ కాలం నుండి జాతీయ కాంగ్రెస్‌ని మోడీ నోటికొచ్చినట్లు తీసేసి మాట్లాడుతున్నా ఆయన మాటలకు దీటుగా సమాధానం ఇచ్చే సత్తా ఆ పార్టీలో ఎవరికీ లేదు. సంఖ్యా బలం, పద చాతుర్యంతో మెండుగా ఉన్న మోడీ నిండు సభలో కాంగ్రెస్‌ను కడిగేస్తుంటే ఆ పార్టీ నాయకుల ఎదుర్కోలేకపోయారు. మతమే ఆయన బలం. హిందూ దేవతలను, సంప్రదాయాలను ఉటంకిస్తూ ఓటర్ల మనసులో 'మన పార్టీ బిజెపి' అన్నరీతిలో బలమైన ముద్ర వేస్తున్నారు. అలా హిందువుల్లో సగానికి పైగా ఉన్న బహుజన వర్గాలను కూడా భక్తి, ముక్తి మార్గాల పేరుతో తమ బుట్టిలో వేసుకొని మోడీ ప్రచార యాత్ర నడిపిస్తున్నారు.

సున్నితమైన మతం అంశంపై కాంగ్రెస్ నోరు విప్పే పరిస్థితి లేదు. ఎంతో కాలం తమ వెంట నడచిన మైనారిటీ, దళిత వర్గాలను కాంగ్రెస్ ఆకట్టుకోలేక పోతోంది. బిజెపి కేవలం అగ్రవర్ణాల ప్రయోజనమే కోరుతుంది అని, ఆలయాలు, దేవుళ్ళ కన్నా సామాజిక భద్రత ముఖ్యం అని కాంగ్రెస్ ధైర్యంగా చెప్పలేకపోతోంది. హిందువుల్లోని 90% అయిన శ్రామిక, వృత్తి జీవులు మతమాయలో పడిపోయారని ఉత్తర భారత ఓటర్ల ముందు ఘంటాపథంగా ప్రకటించలేకపోతోంది. సామాన్యుల కోసం బిజెపి ఇంతకాలం ఏమి చేసింది, తాము ఏం చేస్తాం అనే స్పష్టతను ఈయడంలో కాంగ్రెస్ విఫలమవుతోంది. ఉత్తరాన పుట్టిన బిజెపి దేశాన్నంతా ఏలుతుంటే దక్షిణాది రాష్ట్రాలు నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. మేధావి వర్గం, మానవ వనరులు, ప్రకృతి అనుకూలత ఉన్నా పారిశ్రామిక అభివృద్ధిలో కేంద్రం సహకరించడం లేదు. ఆ రాష్ట్రాల్లో తన జెండా ఎగుర వేయాలని చిన్న పార్టీలపై కక్ష కట్టింది. 2014 నుండి మోడీ పాలనలో దక్షిణది రాష్ట్రాలు చిక్కులే ఎదుర్కొన్నాయి. పదవులకు భ్రమసి దక్షిణాది పార్టీలు బిజెపితో జత కొడుతున్నాయి. తెలుగు రాష్ట్రాల విభజన చట్టాన్ని సరిగ్గా అమలు చేయకుండా రెండు రాష్ట్రాలకు అన్యాయం చేసింది. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ప్యాకేజీ అని ఆ చట్టంలో ఉన్నా ఆ రాష్ట్రానికి అది కేంద్రం పనే కాదన్నట్లు పక్కన పెట్టేసింది. తెలంగాణ ఏర్పాటును తల్లిని చంపి బిడ్డని బతికించారని మోడీ ఎప్పుడు అంటుంటారు. మొదటి నుంచి తెలంగాణకు నిధుల కేటాయింపులో బిజెపి వివక్ష చూపుతోంది.

గత కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించిన ఓటర్లు ప్రధానిని ఖంగు తినిపించారు. కేరళ అంటే మోడీకి ఎప్పుడు కళ్ళ మంటే. వరుస వరదలతో ఆ రాష్ట్రం కుదేలు అవుతే విదేశీ నిధులు సమకూర్చుకునేందుకు కేంద్రం అనుమతి నిరాకరించింది. తమిళ ప్రజలు ద్రావిడ సంప్రదాయాలను పాటిస్తూ రాముణ్ణి ఎప్పుడు దూరముంచుతున్నారు. సనాతన ధర్మంపై నోరు విప్పి ఉదయనిధి స్టాలిన్ ద్రావిడ మార్గాన్ని ప్రకటించారు. అయితే ఉత్తరాన మార్పుకు ప్రతి రాష్ట్రంలో విపక్షాల ఐక్యత అవసరం. కాంగ్రెస్‌ను మించిన నాయకులు బయటి పార్టీల్లో ఉన్నారు. త్యాగాలకు మారు పేరుగా చెప్పుకొనే కాంగ్రెస్ పార్టీ ప్రధాని పదవిని వదులుకునేందుకు సిద్ధపడాలి. ఇతర పార్టీలకు కోరినంత పెత్తనం స్వేచ్ఛనీయాలి. గుజరాత్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఓటర్లకు మతం, జాతి కన్నా ప్రజాస్వామ్యం, సౌభ్రాతృత్వం దేశ సుస్థిరతకు అత్యవసరమని హితబోధ చేసే సమర్థ గొంతుకలు కావాలి. ప్రణాళికాబద్ధంగా వెళ్లేందుకు సమయమింకా మించిపోలేదు.

# మాతృత్వం దేవుడిచ్చిన ఓ అమూల్య వరం !

సృష్టికి మూలం అమ్మ. కనిపించే, కదిలే దేవత తల్లి. త్యాగానికి పరాకాష్ట మాతృమూర్తి. మాతృత్వం స్త్రీలకు దేవుడిచ్చిన అమూల్యమైన వరం, ఓ మధుర జ్ఞాపకం, ఓ సున్నిత భావోద్వేగ అంశం. కుటుంబ సభ్యుల గుండె చప్పుడు అమ్మ. తల్లి పాత్రలో అత్యంత త్యాగం దాగి ఉంటుంది. సంతానలేమి స్థితిని ఏ స్త్రీ అయినా శాపంగా భావిస్తుంది. తల్లి కాలేని స్త్రీని సమాజం గొడ్రాలను గేలి చేస్తూ చులకన భావనలతో చూస్తుంది. అమ్మ అన్ని పాత్రల్లో ఇమిడి ఉన్నప్పటికీ అమ్మ పాత్రలో ఇమడడం ఇతరులకు అసాధ్యం. ప్రసవం పునర్జన్మ అని తెలిసినప్పటికీ ప్రతి మహిళ అమ్మ కావాలని పూజలు చేస్తుంది.



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

జాతీయ సురక్షిత మాతృత్వ దినం–2024 నినాదం:

వైద్యశాస్త్రం ఎంత ప్రగతి సాధించిన ప్రసవ సమయంలో అనేక మంది తల్లులు మరణించడం విచారకరం. మాతృత్వపై ప్రాధాన్యాన్ని గుర్తించిన "వైట్ రిబ్బన్ అలియాన్స్" సంస్థ చొరవతో భారత ప్రభుత్వం జాతిపిత మహాత్మాగాంధీ సతీమణి కస్తూర్బా గాంధి జన్మదినం సందర్భంగా 2003 నుంచి ప్రతి ఏట 11 ఏప్రిల్ రోజున "జాతీయ సురక్షిత మాతృత్వ దినోత్సవం" పాటించుట ఆనవాయితీగా మారింది. జాతీయ సురక్షిత మాతృత్వ దినం – 2025 నినాదంగా "రిమెయిన్ ఎట్ హెూం ఎమిడ్ కరోనా వైరస్, ప్రొటెక్ట్ మదర్ అండ్ ఇన్ఫాంట్" అనబడే అంశాల తీసుకొని అవగాహన కల్పిస్తున్నారు.

మాతాశిశు ఆరోగ్య సంరక్షణ:

ప్రసవ వేళల్లో అత్యంత ప్రమాదకరమైన దేశాల్లో భారత దేశం ప్రధానమైంది. ప్రపంచవ్యాప్త ప్రసూతి సమయ మరణాల్లో 15 శాతం వరకు భారత్‌లోనే జరుగుతున్నాయని, 99 శాతం అభివృద్ధి చెందుతున్న దేశాల్లో జరుగుతున్నాయని, మన దేశంలో ప్రతి ఏట 44,000ల వరకు తల్లులు మరణిస్తున్నారని తెలుస్తున్నది. 1990 – 2015 మధ్య 44 శాతం వరకు ప్రసవ మరణాలు తగ్గినట్లుగా వివరాలు తెలుపుతున్నాయి. గ్రామీణ మహిళల్లో ప్రసవ మరణాల రేటు అధికంగా ఉండడం గమనించారు. నివారించదగిన కారణాలతో ప్రతి రోజు 830 మంది గర్భిణి స్త్రీలు మరణిస్తున్నట్లు గణాంకాలు తెలియజేస్తున్నాయి. ప్రసవానికి ముందు, ప్రసూతి వేళ, ప్రసవానంతరం తల్లి, పిల్ల ఆరోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యాన్ని ఇవ్వడం ప్రభుత్వ కనీస భాధ్యత.

ప్రసూతి మరణాల రేటు :

మన దేశంలో ప్రసూతి మరణాల నిష్పత్తి లక్షకు 130 (2014–16) నుంచి 97 (2018–20) వరకు తగ్గింది. 2016లో 33,800 తల్లులు ప్రసవ వేళ మరణించగా, 2020లో 25,200లకు తగ్గడం గమనించారు. విశ్వవ్యాప్తంగా ఈ నిష్పత్తిని 70 లోపు వరకు తగ్గించుటకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. గర్భిణి స్త్రీలతో ముడిపడి ఉన్న అనారోగ్యాల్లో అంటువ్యాధులు, గ్రూప్ బి స్ట్రెప్టో కోకస్ బ్యాక్టీరియా, హైపెరెమెసిస్ గ్రావిడారమ్, అధిక రక్తస్రావం లాంటివి అతి ముఖ్యమైనవి. గర్భిణి స్త్రీల సురక్షిత ప్రసవాలకు, ప్రసవ పూర్వ వైద్య సదుపాయాల కల్పన, ప్రసవ సమయాల్లో అర్హత కలిగిన వైద్యుల అందుబాటు, ఆసుపత్రి ప్రసవాలు, అత్యవసర ప్రసవ సంరక్షణ, ప్రసవానంతర సంరక్షణ, మాతృమూర్తులకు కనీస అవగాహన, తల్లుల త్యాగాలను గుర్తించడం లాంటివి మాతాశిశు ఆరోగ్యానికి దోహదపడతాయి.

నా ఉనికికి మూలం అమ్మ. తల్లి ప్రేమకు తత్సమానమైనది లేదు. అమ్మ త్యాగానికి నిర్వచనం లేదు. అమ్మతనం అమృతానందమయం. మాతృత్వం దేవుడిచ్చిన అద్భుత అవకాశం. ప్రసవ దశలో మాతృ మూర్తులు, నవజాత శిశువుల ఆరోగ్యాలు దేశాభివృద్ధికి గీటు రాళ్లుగా మారాలి. మాతృమూర్తిని నిర్లక్ష్యం చేసిన సమాజం రాక్షస మూకతో సమానమని నమ్మాలి. మాతృత్వాన్ని, తల్లి త్యాగ నిరతిని నిత్యం మనసులో పూజించుకోవాలి. తల్లి తనానికి తలవంచి దండం పెట్టుకోవాలి.


# ఫిరాయింపుదారులకు ప్రోత్సాహకాలా?

బెల్లం చుట్టూ ఈగలు ముసిరినట్లు, అధికారం ఎక్కడ ఉంటే అక్కడ రాజకీయ నేతలు చేరుతారు. పదవులు, డబ్బులు సమకూరేంత వరకు పార్టీ అధినేతను ఇంద్రుడూ, చంద్రుడూ అంటూ పొగుడుతారు. పార్టీ అధినేతకు, పార్టీకి వీర విధేయత ప్రకటిస్తారు. పార్టీకి అధికారం చేజారితే వెంటనే... ఎక్కడ అవకాశం ఉంటే అక్కడికి చేరిపోతారు. నిన్నటి దాక పూనకం వచ్చినట్లు ఊగిపోతూ చెడదిట్టిన పార్టీలోకి సిగ్గూ, ఎగ్గూ, బిడియం లేకుండా చేరిపోతారు. పేర్లు పెట్టి వ్యక్తిగతంగా బూతులు తిట్టుకున్నవారు తెల్లారేసరికి పార్టీ కండువాలు మార్చుకుంటూ, నవ్వు మొఖాలతో కౌగలించుకుంటూ ఫొటోలకు ఫోజులిస్తూ కనపడతారు. ఈ ఊసరవెల్లి వలస రాజకీయాలు దేశవ్యాప్తంగా జరుగుతూనే ఉన్నా అవకాశవాదానికీ, అధికార దాహానికీ పార్టీ ఫిరాయింపులకి నిలయంగా చైతన్యగడ్డ తెలంగాణ కూడా అతీతం కాకపోవటం నిజంగా శోచనీయం. ఒకసారి పార్టీ సిద్ధాంతాలు నచ్చి, అందులో ప్రాథమిక కార్యకర్తగా ప్రవేశించి, వివిధ దశల్లో నమ్మకంగా పనిచేసిన కార్యకర్తలకే వారి శక్తి, సామర్థ్యాల మేరకు పూర్వం పార్టీ అవకాశాలు కల్పించేది. ఈ సంస్కృతి మన దేశంలో మొదట వామపక్షాల్లో, ఆ తరువాత జనసంఘ్ బీజేపీలో కనిపించేది. వారే పార్టీ జెండాలు మోసేవారు. పార్టీ సిద్ధాంతాలను బలంగా నమ్మేవారు. ఏళ్ళ తరబడి ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిస్వార్థంగా పార్టీ కోసం అహర్నిశలూ పనిచేసేవారు. వారే పార్టీ సిద్ధాంత భావ వ్యాప్తికి తోడ్పడేవారు. పార్టీ కోసం ప్రాణత్యాగాలకు సైతం వెనుకాడే వారు కాదు. కొన్నిసార్లు వివిధ అంతర్గత, బాహ్య కారణాల వల్ల పదవులు వచ్చినా, రాకున్నా పార్టీనీ, దాని సిద్ధాంతాన్నీ మనసా, వాచా బలంగా నమ్మి, గాఢంగా విశ్వసించి పనిచేసేవారు. ఇప్పుడు కాలం మారింది. ఇప్పుడు అలాంటి పార్టీలూ, పార్టీ నేతలూ కరువయ్యారు. మారుతున్న పరిస్థితులతో రాజీపడి బీజేపీ, వామ పక్షాలు కూడా పార్టీ క్రమశిక్షణకు తిలోదకాలు ఇచ్చారు. ఇప్పుడు పార్టీలు టిక్కెట్ ఇచ్చేటప్పుడు అభ్యర్థి గుణగణాలు చూడటం లేదు, పార్టీపట్ల నిజాయితీగా అంకిత భావంతో పనిచేసిన వ్యక్తేనా, కాదా! అని ఆరాతీయటమూ లేదు. ఎన్నికల్లో గెలుపు గుర్రాలకే విలువ ఉంటుంది. ఆ విలువ కులం, మతం, ధనం ఆధారంగా నిర్ణయించబడుతుంది. రాజకీయ వారసులకూ, వలసవాదులకు, అవినీతిలో మునిగి తేలిన వారికి తమపార్టీ వ్యతిరేకమని సిద్ధాంతాలు చెబుతూనే ఆచరణలో బీజేపీ అలాంటివారికే పార్టీ టికెట్లు ఇచ్చిన ఉదంతాలు దేశమంతటా కనిపిస్తుంది. వామపక్షాల్లో కూడా కొన్ని చోట్ల సడలింపులు ఉన్నప్పటికీ, ఇప్పటికీ కొంత మెరుగ్గా సిద్ధాంత బలంతో కార్యకర్తలు పనిచేస్తున్నారు. పాతతరం నాయకుల్లో ఈ ధోరణి ఇంచుమించు ప్రతి రాజకీయ పార్టీలోనూ ఉండేది. కొన్నిసార్లు సిద్ధాంత విభేదాలు వస్తే బహిరంగంగా తాను ఎందుకు ఏ కారణాలతో విడిపోతున్నాడో పార్టీ అతర్గత సమావేశాల్లో గట్టిగా వాదించేవారు. ఆ తరువాత బహిరంగ పత్రికా ప్రకటన చేసి మరో పార్టీని స్వయంగా స్థాపించేవారు. అంతే కానీ పూటకోపార్టీ మారే అయారాం, గయారాం సంస్కృతి ఉండేదికాదు. ఇప్పుడు వారూ, వీరూ అనే తేడా లేదు. అన్ని పార్టీలు ఈ దుష్ట సంస్కృతికి గేట్లు తెరిచాయి. అధికారం ఎక్కడ ఉంటే పోలో అంటూ అక్కడ చేరిపోతారు. కండువాలు మార్చుకోవడం ఇప్పుడు ఎంత తేలికైందో...! జెండాలు మోసినోళ్లకి కాకుండా వ్యక్తిగత ఎజెండాలతో కండువాలు మార్చిన వాళ్ళకి అవకాశాలు ఇస్తున్నంతకాలం పార్టీ పిరాయింపులు జరుగుతూనే ఉంటాయి. వారిపై స్పీకర్లు చట్టపరిధిలో చర్యలు తీసుకోవాలి. కానీ స్పీకర్లు కూడా అధికార పార్టీకి అనుకూలంగానే విధేయత ప్రకటిస్తున్నారు. ఇలాంటి ఫిరాయింపు నేతలకు ప్రజలు కూడా 'కర్రుకాల్చి వాత పెట్టినట్లు' రానున్న ఎన్నికల్లో ఓడించి ప్రజా చైతన్యసత్తా చాటాలి. ఒక సిద్ధాంతం, కట్టుబాటు లేకుండా ఇలా పార్టీ ఫిరాయించే వారికి గట్టిగా బుద్ధి చెప్పితీరాల్సిన సమయం ఆసన్నమయింది. ఒక పార్టీలో పుట్టి,పెరిగి, ఎమ్మెల్యేలుగా, ఎంఎల్‌సీలుగా, ఎంపీలుగా, మంత్రులుగా, ఉప ముఖ్య మంత్రులుగా అనేక అవకాశాలను పార్టీ కలిపిస్తే కూడా తృప్తి లేకపోవటం, పార్టీకి కనీసం కృతజ్ఞత చూపక పోవటం అమానుషం. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీని వీడిన వారిని ఓటర్లు ఉపేక్ష చేయకూడదు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ బీఆర్‌ఎస్ మూడు ప్రధాన రాజకీయ పార్టీలు పోటీలు పడి మరీ, వలసలను ప్రోత్సహిస్తున్నాయి. నాయకులు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి అధికార దాహంతో అవకాశాలను వెతుక్కుంటూ ప్రతి ఎన్నికలకు పార్టీలు మారుస్తూ మారుతూ ఊసరవెల్లిని సిగ్గుపడేలా చేస్తున్నారు. తెప్పలుగ చెరువు నిండిన, కప్పలు పదివేలు చేరు అనే సుమతీ శతక కారుని భాష్యాన్ని నిజం చేస్తున్నారు. ఒక పార్టీలో ఉన్న నాయకుడికి మరొక పార్టీ ఎంపీ లేదా ఎమ్మెల్యే టికెట్ ఇవ్వటం, మరొకవైపు ఏ పార్టీ టికెట్ ఇస్తే నాయకులు ఆ పార్టీలోకి మారడంతో పార్టీలు డ్రామా కంపెనీలుగా, నాయకులు డ్రామా నటులుగా మారిపోయినట్టుగా కనిపిస్తుంది. అయితే, వీరు తెలుసుకోవాల్సింది ఏంటంటే ఈ పార్టీ ఫిరాయింపుల హవా కొంతకాలమే కొనసాగుతుంది. నాయకులు తమ వ్యక్తిత్వాన్ని, నమ్మకాన్ని, విశ్వాసాన్ని, ప్రజాస్వామ్య విలువలను... పదవులకోసం, ధనం కోసం, ఇతర వ్యాపార, ఆర్థిక ప్రయోజనాల కోసం అమ్ముకొనటానికి సిద్ధమైనప్పుడు సంతలో అంగడి సరుకవుతారే గానీ, విలువలు గల ప్రజా ప్రతినిధులు కాలేరు. వారు చరిత్ర హీనులుగా, రాజకీయ కళింకితులుగా చరిత్రలో శిలాక్షరాలతో లింఖించబడతారే గాని నిష్కళింకితులు కాబోరు. ఈ అపవిత్రపు డాగు, మచ్చ చరిత్ర పుటల్లో శాశ్వతంగా నిలిచిపోతుంది. అందరూ, అన్ని విషయాలను గమనిస్తున్నారు. సమయం వచ్చినప్పుడు వారి తీర్పు భయంకరంగా ఉంటుంది. అన్ని రోజులూ మనవి కావు. మరో సారి ప్రజలు విజ్ఞత చూపి అవకాశవాద, ఫిరాయింపుదార్లను గుర్తు పెట్టుకుని మరీ ఓడిస్తే, వారికి గుణపాఠం నేర్పినట్లు అవుతుంది.

# సహజ సురక్షిత వైద్యం హెూమియో

హెూమియోపతి వ్యవస్థాపకుడు డాక్టర్ హనీమాన్ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఆయన జన్మించిన ఏప్రిల్ 10 న ప్రపంచ హెూమియోపతి దినోత్సవాన్ని జరుపు కుంటారు. హెూమియోపతి గురించి అవగాహన పెంచడానికి, హెూమియోపతికి ప్రాప్యతను మెరుగు పరచడానికి దీనిని జరుపుకుంటారు. డాక్టర్ క్రిస్టియన్ ఫ్రెడరిక్ శామ్యూల్ హనీమాన్ ఏప్రిల్ 10, 1755వ సంవత్సరంలో ఫ్రాన్స్‌లోని పారిస్‌లో జన్మించాడు. ఆయన హెూమియోపతి, మానవ ఫార్మకాలజీ పితామహుడు, నానోమెడిసిన్ సృష్టికర్త. గొప్ప శాస్త్రవేత్త. ఈ సంవత్సరం 2021 హనీమాన్ 266 వ పుట్టినరోజు అవుతుంది. ప్రపంచ హెూమియోపతి దినోత్సవాన్ని డాక్టర్ హనీమాన్ పుట్టిన జ్ఞాపకార్థం జరుపు కుంటారు. హెూమియోపతిని మరింత అభివృద్ధి చేయడానికి సవాళ్లు, భవిష్యత్తు వ్యూహాలను అర్థం చేసుకోవడానికి జరుపు కుంటారు. నేడు ప్రపంచం లోని వందకు పైగా దేశాలలో హెూమియోపతి వైద్య పద్ధతిని అనుసరిస్తున్నారు. హెూమియోపతి రంగంలో ప్రపంచం లోనే అగ్రస్థానంలో ఉన్న దేశం భారత దేశం.మలేరియా వ్యాధి నివారణకు సింకోన బెరడుతో చేసిన మందు వాడుతారని తెలుసుకున్న హనీమన్ ఆ బెరడు మలేరియాను ఏ విధంగా నివారిస్తుందో తెల్సుకోవాలను కున్నాడు. అందుకోసం సింకోనా బెరడుతో కషాయం తయారు చేసుకొని తనమీద తన స్నేహితులమీద ప్రయోగాలు జరిపి, ఏ ఔషదమైతే ఆరోగ్యవంతునిలో ఒక వ్యాధి లక్షణాలను కలుగజేస్తుందో ఆ లక్షణాలున్న వ్యాధికి ఆ ఔషదం ఇచ్చినప్పుడు వ్యాధి నయమవుతుందని తెలుసు కున్నాడు. తన ప్రయోగ ఫలితాలను గురించి 1976లో లాన్సెట్ జర్నల్‌లో ప్రచురించడంతో పాటు, ఈ నూతన వైద్య విధానికి హెూమియోపతి గా నామకరణం చేశాడు.

హెూమియోపతి అనేది గ్రీకు పదాల హెూమియో నుండి ఉద్భవించింది. హెూమియో అంటే సారూప్యత మరియు పాథోస్, అంటే బాధ లేదా వ్యాధి. ఒక పదార్థం ఏ బాధని కలిగిస్తుందో ఆ బాధని నివారించటానికి అదే పదార్థాన్ని మందుగా వాడాలి అన్నది హెూమియోపతి మూల సూత్రం. సారూప్య లక్షణ వైద్యం. హెూమియోపతి నేడు పాటిస్తున్న అత్యంత ఆధునిక వైద్య విధానం, మరియు ఇది వ్యాధి యొక్క మూల కారణాన్ని పరిష్కరించడం ద్వారా రోగులకు లోపలి నుండి చికిత్స చేయగలదు. హెూమియో పతి మందులు బాహ్య లక్షణాలను అదుపులో పెట్టటానికి ప్రయత్నించవు. బయటకి కనిపించే లక్షణాలకు మూల హేతువు ఏదో వాటి మీద పని చేస్తాయి. ఉదాహరణకు జ్వరం, దగ్గు మొదలయినవి బయటకి కనిపించే లక్షణాలు. ఈ లక్షణాలు పొడచూపగానే వాటిని వెంటనే అణచి పెట్టటానికి మందు వేసుకుంటే అసలు కారణంపై ప్రభావం చూపి, నయం కాగలదని ఆధునిక వైద్య శాస్త్రం కూడా అంగీకరిస్తుంది. హెూమియోపతి మందులు ప్రకృతిలో లభించే మూలాల నుండి తయారు చేయబడతాయి. హెూమియోపతి అనేది సురక్షితమైన, సున్నితమైన సహజమైన వైద్యం, హానిమన్ కనిపెట్టిన వైద్య సూత్రాలు నాలుగు...అవి 1. సారూప్య ఔషధ సిద్ధాంతం, 2. దీర్ఘ వ్యాధుల చికిత్స (మయాజమ్స్), 3. ఔషధాలను పొటెన్సీలుగా మార్చుట (పొటెంటైజేషన్), వ్యాధి తీవ్రతను బట్టి ఎంత పొటెన్సీలో మందును ఇవ్వాలి, 4. డోసులను ఎప్పుడు ఎక్కడ ఎలాగ ఎన్ని ఇవ్వాలి. ప్రపంచంలోని వైద్య విధానాలలో అల్లోపతి అనే ఆధునిక వైద్యం (ఇంగ్లీషు వైద్యం) మొదటి స్థానం ఆక్రమించింది. దాని తర్వాత ఆయుర్వేద, హెూమియోపతి, యునాని, నేచురోపతి, ఆక్యుపంక్చర్ ఇలా అనేక వైద్య విధానాలున్నాయి.




హెూమియోపతి వైద్యం 2వ స్థానంలో ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ హెూమియోపతి వైద్యాన్ని రెండవ అతి పెద్ద వైద్య విధానంగా గుర్తించింది. ప్రపంచ వ్యాప్తంగా, రెండు వందల మిలియన్ల మందికి పైగా హెూమియోపతిని రోజూ వైద్యం కోసం ఉపయోగిస్తారు.ఈ చికిత్సా విధానం స్విట్జర్లాండ్, పాకిస్తాన్, మెక్సికో, ఇండియా, చైనా వంటి అనేక దేశాల జాతీయ ఆరోగ్య పద్ధతుల్లో పొందుపరచ బడింది. 66 దేశాల్లో ఈ హెూమియోపతి వైద్యం ప్రాచుర్యంలో వుండగా, భారతదేశ జనాభాలో 38 శాతం ప్రజలు ఈ వైద్యాన్ని పొందుతున్నారు. భారత దేశంలో వంద మిలియన్ల మంది వ్యక్తులు వ్యాధులను నయం కాగలవనే విశ్వాసంతో హెూమియోపతి వ్యవస్థపై ప్రత్యేకంగా ఆధార పడుతున్నట్లు. ఒక నివేదిక చెపుతోంది.ప్రస్తుతం రెండు లక్షల వేలకు పైగా రిజిస్టర్డ్ హెూమియో వైద్యులు ఉన్నారు. హెూమియోపతి భారత దేశంలో అత్యంత ప్రాచుర్యం పొందిన వైద్య వ్యవస్థలలో ఒకటి, వాస్తవానికి, ఆయుష్ (ఆయుర్వేదం, యోగా మరియు ప్రకృతివైద్యం, యునాని, సిద్ధ, మరియు హెూమియోపతి) సేవలలో రెండవది. భారత దేశంలో ఆయుష్ వ్యవస్థలతో పోల్చితే వినియోగ దారులు, అభ్యాసకులు, విద్యా సంస్థలు, ప్రజారోగ్య క్లినిక్ లు పెరుగుతున్నాయి. అకాడెమిక్ హెూమియోపతి ఇన్స్టిట్యూట్స్ ఆయుష్ కాలేజీలలో 35.8%, హెూమియోపతి ప్రాక్టీషనర్లు మొత్తం ఆయుష్ లో 37% ఉన్నారు. మన దేశంలో హెూమియోపతిలో అతిపెద్ద ఔషధ తయారీ మరియు వ్యాపార రంగంగా ఉంది. గొంతు నొప్పి, మైగ్రేన్లు, చెవి ఇన్ఫెక్షన్లు, జలుబు వంటి తీవ్రమైన రోగాలను ఆర్థరైటిస్, ఆటిజం, డిప్రెషన్ మరియు ఉబ్బసం వంటి దీర్ఘకాలిక పరిస్థితులతో పరిష్కరించడానికి ఇది ఉపయోగ పడుతుందని చెపుతారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# అసమాన ప్రతిభాశాలి యజ్ఞేశ్వర చింతామణి

చిర్రావూరి యజ్ఞేశ్వర చింతామణి. ఈ పేరు చాలా మందికి తెలియనిది. నేటి జర్నలిస్టులు గాని, రాజకీయ నాయకులు గానీ చింతామణి గురించి ఎక్కువగా విని ఉండక పోవచ్చు. ఆయన ఒక తెలుగువాడిగా పుట్టడం తెలుగు వారందరికీ గర్వ కారణం. చదువులో రాణించలేక పోయినా, ఆంగ్ల భాషలలో విశ్వవిద్యాలయ పట్టా లేకున్నా, పుట్టిన గడ్డను వదిలి, నిండా 18ఏళ్లు నిండకుండానే, ఒక ఆంగ్ల పత్రిక కు సంపాదకుడుగా కాగలిగి, దాదాపు మూడు దశాబ్దాల కాలం అదీ ఇంగ్లీషు వారి పరిపాలనా సమయంలో ముఖ్య సంపాదకత్వ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించిన అసమాన ప్రతిభాశాలి చింతామణి. చిర్రావూరు యజ్ఞేశ్వర చింతామణి 1880 – 1941) పోప్ ఆఫ్ ఇండియన్ జర్నలిజంగా పేరుపొందిన ప్రసిద్ధ పాత్రికేయులు, ఉదారవాద రాజకీయ నాయకులు. అలహాబాదు నుండి వెలువడిన లీడర్ అనే ఆంగ్ల పత్రికకు 1909 నుండి 1934 వరకు మూడు దశాబ్దాలపాటు సంపాదకత్వం వహించారు. ఈయన ఇండియన్ హెరాల్డ్, స్టాండర్డ్ పత్రికలను కూడా వ్యవస్థీకరించారు.1880 ఏప్రిల్ 10న తెలుగు నూతన సంవత్సరాది నాడు చింతామణి జన్మించారు. విజయనగరం ఆస్థానంలో రాజపురోహితులు. ఆయన తండ్రి చిర్రావూరు రామసోమయాజులు, వేదపండితుడు, విజయనగరం సంస్థానంలో మహారాజా విజయరామ గజపతిరాజుకు రాజగురువు. తాతలు, తండ్రుల లానే చింతామణి కూడా పురోహితులు అవుతారని అందరూ అనుకున్నారు. యజ్ఞేశ్వర చింతామణికి 10 యేటనే వివాహమైనది. చింతామణి అనారోగ్యం వల్ల, మాతృవియోగం వల్ల ఎఫ్.ఏ పరీక్షలో ఉత్తీర్ణుడు కాలేక పోయారు. అయితే, యువరాజా సూచనతో, విజయనగరం మహారాజా కాలేజ్‌లో ఇంగ్లీషు చదువు కోసం వెళ్ళినా, చింతామణి విశాఖలో స్థానిక రాజకీయ వ్యక్తులతో తిరగటం ప్రారంభించారు. విశ్వవిద్యాలయాల నుండి పట్టాలు పొందలేక పోయాయినా, అసమానమైన ఆంగ్లభాషా పాండిత్యాన్ని సంపాదించారు. చదువుకొనే రోజుల్లోనే పత్రికలకు వ్యాసాలు రాశారు చింతామణి. స్వయంకృషితో పట్టు సాధించి, అనేక సభలలో ఉపన్యాసాలను ఇచ్చేవారు. పత్రికా రచనపై ఆయనకు ఆసక్తి మెండుగా ఉండేది. ప్రారంభ దశలో "తెలుగు హార్స్" అనే పత్రికకు సంపాదకుడిగా ఉన్నారు. ఈయన వ్రాసే వ్యాసాలు వైజాగ్ స్పెక్టేటర్ పత్రికలో అచ్చు అవటం ప్రారంభమైంది. ఆ తర్వాత కొంతకాలానికే 18 యేళ్ల వయసులోనే వైజాగ్ స్పెక్టేటర్ పత్రికకు సంపాదకత్వం వహించే అవకాశం లభించింది. అప్పట్లో 30 రూపాయలు జీతం ఇచ్చారు. ఆ తరువాత చింతామణి ఆ పత్రికను 300 రూపాయలకు కొని, తనతో పాటు వైజాగ్ స్పెక్టేటర్ పత్రికను విజయనగరానికి తీసుకొచ్చారు. తర్వాత ఆ వారపత్రికకు "ఇండియన్ హెరాల్డ్" అని నామకరణం చేశారు. ఆ తర్వాత ఈ విషయాన్ని జ్ఞప్తికి తెచ్చుకుంటూ చింతామణీ "నేను కేవలం సంపాదకుడినే కాదు, ఫోర్మెన్, ప్రూఫ్ రీడర్, విలేఖరి, ఉపసంపాదకుడు, యజమాని అన్నీ నేనే" అని వివరించారు. పత్రిక బాగా ప్రాచుర్యం పొందినా ఆర్థిక ఇబ్బందుల వల్ల రెండు సంవత్సరాలలో దాన్ని మూసివేయవలసి వచ్చింది. ఆ సమయంలోనే చింతామణి భార్య మృతి చెందగా, మద్రాసుకు మకాం మార్చి, కొంతకాలం యునైటెడ్ ఇండియా అనే వారపత్రికలోను, ఆ తర్వాత జి. సుబ్రమణ్యం అయ్యర్ సంపాదకత్వంలో వెలువడుతున్న "మద్రాస్ స్టాండర్డ్" దినపత్రికలో ఒక సంవత్సరం పాటు పనిచేశారు. 1903లో నాగేంద్రనాథ్ గుప్తా ప్రారంభించిన "ఇండియన్ పీపుల్" పత్రికకు సంపాదకత్వం వహించడానికి అలహాబాదు మకాం మార్చారు. 1909 అక్టోబరులో మదన్ మోహన్ మాలవ్యా, తేజ్ బహద్దర్ సప్రూ వంటి మితవాద కాంగ్రెస్ నాయకులు "లీడర్" అనే ఆంగ్ల దినపత్రికను ప్రారంభించారు. "ఇండియన్ పీపుల్" పత్రిక "లీడర్" పత్రికలో కలిసిపోయింది.

చింతామణి లీడర్ పత్రిక సంపాదకత్వ బాధ్యతను స్వీకరించారు. చింతామణి నిష్పక్షపాతమైన విమర్శకుడిగా పేరు గడించారు. ఈ పత్రికలోని సంపాదకీయాలు ఇతడికి మంచి పేరు ప్రతిష్ఠలను తెచ్చిపెట్టగా, 1916 వరకు లీడర్ పత్రికా సంపాదకుడిగా ఉన్నారు. 1927నుండి మళ్లీ లీడర్ పత్రికకు సంపాదకునిగా వ్యవహరించారు. పత్రికా రంగంతో పాటు రాజకీయాలపై కూడా ఆసక్తి ఉంది. 20 సంవత్సరాలు కూడా నిండని వయసులో 1900 సంవత్సరం చివరలో లాహెూరులో జరిగిన అఖిల భారత జాతీయ కాంగ్రెస్ మహాసభలకు హాజరయ్యేందుకు ప్రయాణ ఖర్చులకు డబ్బు లేకపోతే అప్పు చేసి వెళ్లారు.

# అభయాంజనేయ స్వామి ఆలయ ఆవరణలో ఘనంగా ఉగాది వేడుకలు




రామకృష్ణాపూర్, ఏప్రిల్ 09(వుదయం ప్రతినిధి) రామాలయం ఏరియాలోనీ వర్తక సంఘం ఆధ్వర్యంలో అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణం ప్రజలకి ఉగాది పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రోధి నామ తెలుగు కొత్త సంవత్సరంలో ప్రజల అందరికీ శుభం కలగాలని ప్రజల యెుక్క ఆశలు ఆకాంక్షలన్నీ నెరవేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పోగుల మల్లయ్య,వ్యాపార వేత్తలు సుదర్శన్ గౌడ్,సెలెక్ట్ కుమార్,శంకరయ్య ,ప్రభాకర్,డాక్టర్ రవి,డాక్టర్ శ్రీనివాస్,బత్తిని రవి,పిల్లి సది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మర్సుకోల రాంజీ గోండ్ 167వ వర్ధంతి వేడుకలు



కాసిపేట ఏప్రిల్ 9 (వుదయం విలేకరి) కాసిపేట మండలంలోని యాప కేంద్రం వద్ద తుడుందెబ్బ మండల కమిటీ ఆధ్వర్యంలో మొట్టమొదటి ఆదివాసి స్వాతంత్ర్య సమరయోధుడు మర్సుకొల రాంజీ గోండ్ 167వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాబోవు రోజులో రాష్ట్ర ప్రభుత్వం రాంజీ గోండ్ చరిత్రను సమాజానికి తెలిసే విధంగా పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని, రాంజీ గోండ్ మ్యూజియం ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.వీటి ఏర్పాటుకు ఆదివాసులందరు ఐక్యంగా ఉండి పోరాటాలు చేయాలని రాబోవు రోజులో రాంజీ గోండ్ వర్ధంతి నీ బారి ఎత్తున జరుపుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆడ జంగు తుడుందెబ్బ రాష్ట్ర కోశాధికారి, పెంద్రం హన్మంతు తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, ఆత్రం జంగు తుడుందెబ్బ మండల గౌరవ అద్యక్షుడు,సంద్రాభూమన్న తుడుందెబ్బ మండల అద్యక్షుడు, కుర్సేంగ తిరుపతి తుడుందెబ్బ మండల కార్యదర్శి, కనక గోవర్ధన్ తుడుందెబ్బ మండల ఉపాధ్యాక్షులు, చిక్రం రాందాస్ తుడుందెబ్బ మండల ప్రచార కార్యదర్శి, మంగ శ్రీకాంత్, సక్కు,యువకులు తదితరులు పాల్గొన్నారు

# ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు



ఖమ్మం ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి):తెలుగు నూతన సంవత్సరాది శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది తెలుగు నూతన సంవత్సరాన్ని ఆనందోత్సాహాలతో,సుఖ సంతోషాల మధ్య అన్ని వర్గాల ప్రజలు జరుపు కోవాలన్నారు. ఉగాది పచ్చడి లాగే మీ జీవితం షడ్రుచుల సంగమంగా మారాలని కోరుతూ,తెలుగు వారు సంప్రదాయాలకు ప్రతిరూపమైన ఉగాది సందర్భంగా శ్రీ క్రోది నామ సంవత్సరం అంత శోభ యమానంగ విర జిల్లాలని ఆకాంక్షించారు.

# రిజిస్ట్రేషన్ కన్సల్టెన్సీ కార్యాలయం ప్రారంభం



మధిర ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి):: ఉదయ్ రిజిస్ట్రేషన్ కన్సల్టెన్సీ పేరిట ముదిగొండలో ఏర్పాటు చేసిన నూతన కార్యాలయాన్ని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముదిగొండ మండల క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ దేవరపల్లి అనంత రెడ్డి, వైస్ ఎంపీపీ మంతెన దామోదర్ రావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక ప్రజల అవసరాల కోసం ఈ ప్రాంతంలో కన్సల్టెన్సీ ఆఫీస్ ను ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. చక్కటి ఆదరణ పొంది, మంచి పేరు గడించాలని ఆకాంక్షిస్తూ.. అందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వాకా వెంకటేష్ రెడ్డి, జూలకంటి సంజీవరెడ్డి, మందనపు శ్రీనివాసరావు, మీగడ శ్రీనివాసరావు, కందుల రంగారావు, వాకదాని కన్నయ్య, కొమ్మినేని రాధాకృష్ణ , ఊరుకొండ రాజు, పంజాల రాజేష్, సయ్యద్ రఫీ, జట్టు అశోక్, తాళ్ల శ్రీను, మారుతి వీరయ్య, బసవరాజు,యుగంధర్, కొమ్ము ఉపేందర్, పాదర్తి రాంప్రసాద్, శీను, కాంగ్రెస్ కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం నగరంలో ఎన్నికలు సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోండి ... జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్.



అనంతపురం, ఏప్రిల్ 9 : ( వుదయం ప్రతినిధి ) ఎన్నికల ప్రక్రియకు ఎవరైనా ఆటంకపరిచినా, ఓటర్లను ప్రలోభపెట్టినా చట్టపరమైన చర్యలు చేపట్టండి. ఫ్రీ %డ% ఫెయిర్ ఎన్నికలే పోలీసు లక్ష్యం. స్థానిక ఎస్డీపీఓ కార్యాలయంలో ఈరోజు నగర పోలీసు అధికారులతో సమావేశమై ఎన్నికల వేళ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్ధేశం చేసిన జిల్లా ఎస్పీ జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్.అనంతపురంలో ఎన్నికలు సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని నగర పోలీసులను జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఐపీఎస్ ఆదేశించారు. స్థానిక ఎస్డీపీఓ కార్యాలయంలో ఈరోజు నగర పోలీసు అధికారులతో సమావేశమై ఎన్నికల వేళ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన దిశానిర్ధేశం చేశారు. ముందుగా... నగర మరియు పోలీసు స్టేషన్ల పరిధులు, భౌగోళిక స్థితిగతులు మరియు క్రిటికల్ పోలింగు స్టేషన్లు, తాజా పరిస్థితులు, తదితరాలపై సమీక్ష చేశారు. ఆతర్వాత ఆయన పలు ఆదేశాలు జారీ చేశారు. నగరంలో ఎన్నికల ప్రక్రియకు ఎవరైనా ఆటంకపరిచినా, ఓటర్లను ప్రలోభపెట్టినా చట్టపరమైన చర్యలు చేపట్టాలన్నారు. రౌడీషీటర్లు, సమస్యలు సృష్టించే వారిపై ప్రత్యేక నిఘా వేయాలన్నారు. ఫ్రీ %డ% ఫెయిర్ ఎన్నికలే పోలీసు లక్ష్యమనే విషయాన్ని స్పష్టంగా తెలియజేయాలన్నారు. గొడవలు, అల్లర్ల జోలికెళితే చట్టపరంగా పటిష్ట చర్యలుంటాయని కౌన్సెలింగ్ ద్వారా వివరించాలన్నారు. ఓటర్లను ప్రలోభపెట్టినా... తాయిలాల ఎర చూపి అక్రమాలకు పాల్పడాలనుకున్నా చర్యలు తప్పవని పేర్కొనాలన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేందుకు అంకితభావంతో పని చేయాలని సూచించారు. ఈసమావేశంలో అనంతపురం డీఎస్పీ జి.వీరరాఘవరెడ్డి, నగర సి.ఐ లు రెడ్డెప్ప, క్రాంతికుమార్, ధరణీకిశోర్, ప్రతాప్ రెడ్డి, నారాయణరెడ్డిలు పాల్గొన్నారు.

# వాకిటి సత్యం రెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నేతలు...



కోరుట్ల ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన వాకిటి సత్యం రెడ్డికి ఉగాది కానుకగా జిల్లా స్థాయిలో ఆయన సేవలను గుర్తించిన కిసాన్ కాంగ్రెస్ సెల్ రాష్ట్రస్థాయి కిసాన్ కాంగ్రెస్ సెల్ కోఆర్డినేటర్ గా నియమించారు పెట్టి నియామకంపై కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుతు నారాయణ కూన గోవర్ధన్ జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు దామెర రాజశేఖర్ రెడ్డి వేములవాడ దేవస్థానం మాజీ డైరెక్టర్ కూడా గోవర్ధన్ మామిడి రాజశేఖర్ రెడ్డి గణేష్ గోపిడి నరేష్ రెడ్డి వంగ అశోక్ రామరాజు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# చేనేత ఐక్యవేదిక యువజన విభాగం

## రాష్ట్ర అధ్యక్షుడిగా కుడికాల భాస్కర్



హనుమకొండ, ఏప్రిల్ 09(వుదయం ప్రతినిధి) :తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ విభాగాల నిర్మాణం లో భాగంగా మైన్ కమిటీ వారికి రక్షణ కవచం మాదిరిగా ఉండే యువజన విభాగంను ఏర్పాటు చేస్తున్నట్లు ఐక్యవేదిక అధ్యక్షులు రాపోలు వీర వెూహన్ తెలిపారు. ఈ సందర్భంగా యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా హనుమకొండ జిల్లా కు చెందిన పద్మశాలి సంఘం నాయకుడు కుడికాల భాస్కర్ ను, ప్రధాన కార్యదర్శిగా యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన యువ కిషోరం జెల్ల రఘును నియమించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. వీరి నియామకాలు వెంటనే అమలులోకి వస్తాయని,రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం ప్రతిజిల్లాలో కమిటీలు నియమించాలని, జాతి చైతన్యం కోసం చేనేత వృత్తి పరిరక్షణకు కృషి చేయాలని కోరుతూ నూతన అధ్యక్ష కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కె హెచ్ అర్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరికలు...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 9,(వుదయం ప్రతినిధి ),తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ 130 డివిజన్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు నాగిరెడ్డి, మహిళా కాంగ్రెస్ 130 డివిజన్ అధ్యక్షురాలు తులసి ఆధ్వర్యంలో 100 మంది ప్రజలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో 130 డివిజన్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ హరి కిరణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మధుసూదన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కారం, నర్సింహా రెడ్డి, రాజు చారి, తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిన పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ,రాయల నాగేశ్వరరావు



మధిర ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ని మధిర క్యాంపు కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మరియు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. వీరితో పటు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

# బి. ఆర్ ఎస్.పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన , ఎం.ఎల్.సి.దండే విఠ్ఠల్,







కోమురం భీమ్ అసిఫాబాద్,,ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి): పెంచికల్ పేట్ మండల కేంద్రంలో మంగళవారం రోజున బీ. ఆర్. ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా , ఎం .ఎల్.సి దండే.చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి జిల్లా బీ. ఆర్.ఎస్ , ఎంపీ.అభ్యర్థిగా, ఆత్రం.సక్కు, ను కేటాయించడం తో బీ. ఆర్.ఎస్ కార్యకర్తలు, సైనికుల్లా పని చేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా పలువురిని పార్టీ కండువా కప్పి, పార్టీలో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు , నగనూరి. శ్రీనివాస్, రాచకొండ.కృష్ణ, బిట్టి.శ్రీనివాస్, శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# నెరెళ్ల లో ఎడ్ల బండ్ల పోటీలు



ధర్మపురి ఏప్రిల్ 09(వుదయం విలేకరి):మండలంలోని నేరెళ్ల గ్రామంలో ఉగాది పండుగ పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాసారపు బాల గౌడ్ ఆధ్వర్యంలో ఎడ్ల బండ్ల పోటీలు నిర్వహించారు పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి చింత ఇందన్న,రెండవ బహుమతి ఆకుల రాజు,మూడవ బహుమతి పాదం గంగరాజాం లకు బహుమతులను కాసారపు బాల గౌడ్ కాసారపు రాజగౌడ్ రాజరాపు రాజేశంలు అందజేశారు.ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ రెడ్డవేణి సత్యం,మాజీ సర్పంచ్ పలిగిరి సత్యం,గోవిందుల పల్లె అధ్యక్షులు పురంశెట్టి.మల్లేశం, బైరి గణేష్, ఆరోభిందో అధినేత జజాల రవీందర్,సింగల్ విండో వైస్ చెర్మన్ షేర్ల రాజేశం పాల్గొన్నారు.

# బండలాగుడు పోటీలను ప్రారంబించిన సింగిల్ విండో చైర్మన్ నర్సయ్య...



అచ్చంపేట2024 ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి ) నాగర్ కర్నూల్ జిల్లా... అచ్చంపేట నియోజకవర్గం ఉగాది పండుగ సందర్భంగా బల్మూర్ మండలం పోలిశెట్టి పల్లి గ్రామంలో మండల స్థాయి వృషభ రాజుల బండలాగుడు పోటీలను సింగిల్ విండో చైర్మెన్ జబ్బు నర్సయ్య యాదవ్ ప్రారంభించారు.ఈ పోటీలకు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని తిలకించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకులు గంట్ల సురేష్, నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఏనుగు దాడిలో మరణించిన, కుటుంబాన్ని పరామర్శించిన ఎం.ఎల్.సి



కోమురం భీమ్ అసిఫాబాద్, ,ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి): పెంచికల్ పేట్ మండలంలోని కొండపల్లి గ్రామానికి చెందిన, కారు.పోషన్న, గత వారం రోజుల క్రితం, ఏనుగు దాడిలో మరణించగా వారి కుటుంబన్ని పరామర్శించిన ,ఉమ్మడి జిల్లా , ఎం.ఎల్.సి .దండే. విఠ్ఠల్ , ఆయన వెంట, నాయకులు, నగనూరి. శ్రీనివాస్, ఎల్కారి.సుధాకర్, బిట్టి.శ్రీనివాస్, కార్యకర్తలు ఉన్నారు.

# కిసాన్ కాంగ్రెస్ సేల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ గా వాకిటి సత్యం రెడ్డి

## రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం...


TELANGANA PRADESH KISAN CONGRESS



కోరుట్ల ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి) తెలంగాణ ప్రదేశ్ కిసాన్ కాంగ్రెస్ సేల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ గా మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన వాకిటి సత్యం రెడ్డిని రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ సేల్ అధ్యక్షులు సుంకేట అన్వేష్ రెడ్డి నియమించారు ఇట్టి నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని అన్వేష్ రెడ్డి తెలిపారు ఈసందర్భంగా వాకిటి సత్యం రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కో ఆర్డినేటర్ పదవి బాధ్యత అప్పగించిన కిసాన్ కాంగ్రెస్ సేల్ రాష్ట్ర అధ్యక్షులు అన్వేష్ రెడ్డికి తన నియమకానికి సహకరించిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి టీపీసీసీ డెలిగేట్ సభ్యులు కల్వకుంట్ల సుజిత్ రావు లకు అభినందనలు తెలిపారు రాబోయే రోజుల్లో రైతుల శ్రేయస్సు కోసం కృషి చేస్తానని తెలిపారు జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా పని చేస్తున్న సత్యం రెడ్డికి రాష్ట్ర కో ఆర్డినేటర్ పదవి రావటం పట్ల ఆయన అభిమానులు కాంగ్రెస్ శ్రేణులు ఆనందం వ్యక్తం చేశారు

# చెత్తను ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలి

అంబర్‌పేట, ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి): అంబర్ పేట డివిజన్ పటేల్ నగర్‌లో డివిజన్ బీఆర్ఎస్ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఎస్ఎఫ్ఎ సిబ్బందితో కలిసి చెత్త ఉన్న ప్రదేశాలను పరిశీలించి, చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తుండాలని సూచించారు. ఆలయ పరిసర ప్రాంతాలు, వద్ద మసీదుల వద్ద ఎక్కడ కూడా చెత్త లేకుండా ఎప్పటికప్పుడు క్లీన్ చేస్తూ ఉండాలని సిబ్బందికి సూచించారు.


## పబ్లిక్ నోటీసు

ఇది రాజకీయంగా సామాన్య ప్రజల దృష్టికి పార్టీ పేరుతో రిజిస్టర్ చేయాలని ప్రతిపాదించారు. **దక్షిణ భారతీయ సెక్యులర్ పార్టీ** యెుక్క కార్యాలయం పార్టీ **H No 1-87, గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉంది. కరివేముల గ్రామం, దేవనకంద మండలం, కర్నూలు, జిల్లా- కర్నూలు, ఆంధ్రప్రదేశ్-518465.** ఈ పార్టీ దీనికి దరఖాస్తును సమర్పించింది. భారత ఎన్నికల సంఘం, న్యూఢిల్లీ దాని కోసం సెక్షన్ 29A కింద రాజకీయ పార్టీగా నమోదు ప్రజాప్రాతినిధ్య చట్టం 1951- పేరు/చిరునామా
పార్టీ ఆఫీస్ బేరర్లు ఇలా ఉన్నారు:
**అధ్యక్షులు కె. వెంకటేశ్వర్లు** R/o H.No. 1/15, ఎస్సీ కాలనీ, కరివేముల గ్రామం, దేవనకొండ మండలం, కర్నూలు జిల్లా-518465, ఆంధ్ర ప్రదేశ్
ఉపాధ్యక్షుడు - **బంగి భరత్ రాజ్ కుమార్** R/o డోర్ నెం 23-196 కార్వన్‌పేట్, ఆదోని, కర్నూలు జిల్లా-518465, ఆంధ్రప్రదేశ్
ప్రధాన కార్యదర్శి- **ఎం. అనిల్ కుమార్ మునగాల**, R/o 51-980-22 ఇందిరాగాంధీ నగర్, కర్నూలు, కర్నూలు జిల్లా- 518004, ఆంధ్రప్రదేశ్
జాయింట్ సెక్రటరీ- **మాల నాగేంద్ర కుమార్** R/o 1/42 sc కాలనీ, ఖైరుప్పల, ఆస్పరి మండలం, కర్నూలు జిల్లా-518004, ఆంధ్రప్రదేశ్
కోశాధికారి - **కె.జాన్హవి విపంచి** R/o 87-950-6 టెలికాం నగర్, కల్లూరు మండలం, కర్నూలు జిల్లా- 518002, ఆంధ్రప్రదేశ్
**దక్షిణ భారతీయ సెక్యులర్ పార్టీ** రిజిస్ట్రేషన్‌పై ఎవరికైనా అభ్యంతరం ఉంటే, వారు తమ అభ్యంతరాలను 30 రోజులలోపు సెక్రటరీ (రాజకీయ పార్టీ), భారత ఎన్నికల సంఘం, నిర్వాచన్ సదన్, అశోక్ రోడ్, న్యూఢిల్లీ - 110001 అనే చిరునామాకు పంపవచ్చు. ఈ నోటీసు ప్రచురణ.

# ఉజ్వల భవిష్యత్తుకు ఈ ఉగాది తోడ్పడాలి

**తెలుగు ప్రజలకు ఉగాధి శ్రీ క్రోధి నామ సంవత్సర శుభాకాంక్షలు**

**డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క**




మధిర ,ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి): రాష్ట్ర ప్రజలకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికి క్రోధినామ సంవత్సరాది సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగ ప్రజలందరికీ సకల శుభాలను పంచాలన్నారు. ప్రజల జీవితాల్లో సుఖ శాంతులు తేవాలని, కష్టాలు, నష్టాలు తొలగి ఆనందమయ జీవితాలకు ఈ పండుగ నాంధి కావాలని ఆకాంక్షించారు. 'షఢ్రుచుల సమ్మేళనంతో ప్రారంభమయ్యే ఉగాది.. తెలుగు లోగిళ్లలో నూతన సంవత్సర శోభను తెస్తూ, కొత్త లక్ష్యాలకు, కొత్త ఆలోచనలకు, ప్రతి ఒక్కరి ఉజ్వల భవిష్యత్తుకు, తద్వారా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడాలన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారంటీల వల్ల లబ్ధి పొందుతున్న ప్రజల జీవితాల్లో ఆనందాలు నిండాలన్నారు. ఈ క్రోధి నామ సంవత్సరంలో ఇంటింటా ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు నిండాలి' అని అభిలాషించారు. ఈ క్రోధినామ సంవత్సరంలో సమృద్ధిగా వర్షాలు కురువాలని, పంటలు బాగా పండాలని, రైతులు బాగుండాలని, సకల వృత్తుల వారు ఆనందంగా ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ విడుదల చేసినందున నిరుద్యోగులకు ఈ ఏడాది ఉద్యోగ నామ సంవత్సరం కావాలన్నారు.

# నందీశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ నంది చౌక్ వద్ద గల నందీశ్వర దేవాలయంలో ఉగాది పర్వదినం సందర్భంగా నందీశ్వరుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు భక్తుల సౌకర్యార్థం ఆలయ నిర్వహకులు ఉగాది పచ్చడిని ఏర్పాటు చేశారు ఇట్టి ఉగాది పచ్చడి అర్చకులు జువ్వడి కృష్ణారావుకు తీర్థ ప్రసాదాల రూపకంగా అందజేశారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ చైత్ర శుద్ధ పాఠం రోజున సృష్టి మొదలైందని అందుకే ఆ రోజునే యుగాది లేదా ఉగాదిగా పిలుస్తారన్నారు ఈ ఉగాది పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు చేకూరాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుని వేడుకున్నట్లు తెలిపారు ఈకార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం నాయకులు ఎంబెరి సత్యనారాయణ అర్చకులు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం అయిలాపూర్ లో గల శ్రీలక్ష్మీ నర్సింహస్వామి దేవాలయంలో ఉగాది పర్వదినం సందర్భంగా శ్రీ లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈసందర్భంగా అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందరు చేసి వెద ఆశీర్వచనాన్ని అందించారు అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని జువ్వాడి కృష్ణారావు టెంకాయ కొట్టి ప్రారంభించారు ఈకార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కొంతం రాజు రాజం కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదా నాయకులు కార్యకర్తలు శ్రీలక్ష్మీనర్సింహస్వామి దేవాలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఎన్.ఎస్.యు.ఐ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నేతలు




కరీంనగర్, ఏప్రిల్09(వుదయం ప్రతినిధి): మంగళవారం కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షుడు మునిగంటి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేక్ ను జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పురిమల్ల శ్రీనివాస్ పలువురు నాయకులతో కలిసి కట్ చేసి ఎన్ఎస్యుఐ కార్యకర్తలకు తినిపించి శుభాకాంక్షలు తెలియజేసినారు..అనంతరం నాయకులు మాట్లాడుతూ ఈ సమాజంలో ఎంతో ప్రాముఖ్యత ప్రాధాన్యత కలిగిన విద్యార్థి రాజకీయ రంగ ప్రవేశానికి ఎన్ ఎస్ యు ఐ వేదిక లాంటిదని ఈ వేదిక ద్వారా రాజకీయాలలో రాణించిన ఎంతోమంది నేతలు నేడు అత్యున్నతమైన స్థానాల్లో ఉన్నారని, ఈ జిల్లాకు చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఎన్ ఎస్ యు ఐ ద్వారా రాజకీయ అరంగేట్రం చేసి రాష్ట్ర ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షునిగా ఎదిగి పార్టీకి అందించిన సేవలను గుర్తించిన అధిష్టానం పార్లమెంట్ సభ్యునిగా ఎంపీల ఫోరం కన్వీనర్ గా నియమించడంతో పాటు నేడు రాష్ట్ర మంత్రిగా అవకాశం కల్పించడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వారు మంచి భవిష్యత్తు కలిగిన నేతలుగా గుర్తింపు పొందినారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్ నాయకులు మడుపు మోహన్, మునిగంటి అనిల్, ఆకారపు భాస్కర్ రెడ్డి, మల్లికార్జున రాజేందర్, బాల బద్రి శంకర్, పడిశెట్టి భూమయ్య, పెంచాల లక్ష్మణరావు, వీర దేవేందర్, బొమ్మ ఈశ్వర్ గౌడ్, గాలిపెల్లి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు





ధర్మపురి ఏప్రిల్ 09(వుదయం విలేకరి):పట్టణంలో మంగళవారం స్వర్గీయ తోట సుశీలమ్మ జ్ఞాపకార్థం తోట. శంకర్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని చలివేంద్రం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ వేసవికాలంలో ధర్మపురికి వచ్చే వేలాదిమంది భక్తుల సౌకర్యార్థం, అమ్మ జ్ఞాపకర్ధంగా నంది చౌక్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సంఘనబట్ల దినేష్,కౌన్సిలర్ సంఘనబట్ల సంతోషి,చిలుముల. లక్ష్మణ్,సింహారాజు. ప్రసాద్,జె. సుముఖ్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎన్ఎంసి లో ఘనంగా ఉగాది వేడుకలు...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 9,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్తలు, ఆలయ చైర్మన్, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, గ్రామ పెద్దలు లీడర్ నర్సింహా రెడ్డి, సంజీవ్ రెడ్డి, నగేష్ చారీ, జనార్ధన్ రెడ్డి, కార్పొరేటర్లు సురేష్ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తల్లారి వీరేష్ సమక్షంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 10:31 గంటలకు శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో అర్చకులు రాము స్వామి తో ఉగాది నూతన సంవత్సర పంచాంగ శ్రవణం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ తెలుగువారి నూతన సంవత్సరం ఉగాది నుండి ప్రారంభం అవుతుందని ఈ నూతన సంవత్సరం అందరికి శుభం, అన్నిట్లో విజయం చేకూరాలని కోరుతూ కార్పొరేషన్ ప్రజలకు ఉగాది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, బొర్రా చందు, బాల వెంగయ్య చౌదరి, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఆలయ ప్రెసిడెంట్ రాజ్ మోహన్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు నాగరాజ్ యాదవ్, తల్లారి సాయి, లక్ష్మా రెడ్డి, సుధాకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, బొర్రా అశోక్, శ్రీశైలం యాదవ్, కుమార్ యాదవ్, బక్క మల్లేష్, ప్రేమ్ కుమార్, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, అజయ్ వర్మ, గ్రామ ప్రజలు పంచాంగ శ్రవణంలో పాల్గొన్నారు.

# చింతలమానేపల్లి పోలీస్ స్టేషన్ అకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



చింతలమానేపల్లి, ఏప్రిల్ 9(వుదయం ప్రతినిధి ) కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్నగర్ డివిజన్ పరిధిలో గల చింతలమానేపల్లి పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఇందులో భాగంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా పోలీస్ స్టేషన్ లో కేసులకు సంబంధించిన ఫైళ్లను, పోలీస్ స్టేషన్ కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. తదుపరి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇందులో భాగంగా పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదిదారులతో మర్యాద పుర్యకంగా ఉంటూ వారి యొక్క సమస్యలను ఓపికతో విని వాటిని పరిష్కరించాలని, ప్రజలకు మంచి సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. సిబ్బంది పోలీసు స్టేషన్ లోని ప్రతి గ్రామం గురించి అవగాహన కల్గివుండాలని, ప్రజలతో మమేకమై, ప్రజలకు మరింత చేరువ కావాలని తెలిపారు. ఉత్తమ పనితీరు కనబరిచిన వారికి ప్రతిఫలం దక్కుతుందని తెలియజేశారు. అదేవిదంగా ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు.

స్టేషన్ రికార్డులను, పరిసరాలను, శుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, ఎలక్షన్స్ కు సంబంధించి తగు సూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో ఎన్నికల నియమావళి రాజకీయ పార్టీలకు, వ్యక్తులకు అతీతంగా నిష్పక్షపాతంగా పారదర్శకంగా పక్కా అమలు చేయాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో చెక్పోస్ట్ నందు విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తతో విధులను నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాజ్నగర్ డిఎస్పి కరుణాకర్, సిఐ సాదిక్ పాషా , ఎస్ఐ నరేష్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంఐఎం ఎమ్మెల్యే కు ఘన స్వాగతం

చార్మినార్, ,ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి): హైదరాబాద్ నగరం చార్మినార్ నియోజకవర్గ పరిధిలో స్థానిక ఎంఐఎం నేతల ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ కు స్థానిక నేతలు పూలమాల శాలువాలతో ఘనంగా సత్కరించి స్వాగతించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంఐఎం కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# క్రీడాకారుల అభ్యున్నతికి కృషి చేస్తాం

-నియోజకవర్గ క్రీడాకారులను ప్రోత్సహించెందుకు ప్రభుత్వం తరపున...

-సహాయ సహకారాలు అందిస్తాం

-ప్రభుత్వ విప్ అడ్లూరి.లక్ష్మణ్







ధర్మపురి ఏప్రిల్ 09(వుదయం విలేకరి):క్రీడాకారుల అభ్యున్నతికి కృషి చేస్తామని,నియోజకవర్గ క్రీడాకా రులను ప్రోత్సహించెందుకు ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందిస్తామని,ప్రభుత్వ విప్ అడ్లూరి. లక్ష్మణ్పేర్కొన్నారు. మంగళవారం ముందుగా ఉగాది పండుగ సందర్భంగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణానికి చెందిన పవర్ లిఫ్టర్ విరంచి స్వప్నిక గతంలో పలు పోటీల్లో గెలుపొంది సుమారు 45 మెడల్స్ సాధించింది. వచ్చే నెల 5 వ తేదీన హాంకాంగ్ లో జరగనున్న పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొననుండగా ఆమెకు ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షు డు సంగణబట్ల. దినేష్,ఇందారపు కిరణ్ మిత్ర బృందం ఆద్వర్యం లో 2 లక్షల రూపాయలు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తరపున 50 వేల రూపాయలు మొత్తం 2 లక్షల 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని స్వప్నికకు అందజేశారు. ఈ సంద ర్భంగా విప్ మాట్లాడుతూ పవర్ లిఫ్టర్ విరంచి స్వప్నిక హాంకాంగ్ లో జరగనున్న పవర్ లిఫ్టింగ్ పోటీల్లో విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, హాంకాంగ్ లో జరగనున్న పోటీల్లో స్వప్నిక పాల్గొనడానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని సంగనబట్ల దినేష్ ఇందారపు కిరణ్ వారి మిత్రబృందం తరపున 2 లక్షల రూపాయల సహాయాన్ని అందజే సినందుకు వారిని అభినందించారు. భవిష్యత్తులో స్వప్నిక కు ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేముల రాజేష్, నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింహ రాజు ప్రసాద్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాందెని మొగిలి, జక్కు రవీందర్ ఎన్ఎస్యుఐ అసెంబ్లీ అధ్యక్షులు అప్పం శ్రావణ్,టౌన్ యూత్ అధ్యక్షులు అప్పం తిరుపతి, వొజ్జల లక్ష్మణ్,సుముక్, అశెట్టి. శ్రీనివాస్ ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# పీర్జాదిగూడలో ఆర్ వి ఫౌండేషన్ "చలివేంద్రాలు" ప్రారంభం.

-ఆర్ వి ఫౌండేషన్ ద్వారా తుంగతుర్తి రవి సేవలు ఆదర్శనీయం

-ముఖ్యఅతిథిగా పాల్గొన్న తోటకూర వజ్రేష్ యాదవ్

-తన వంతు సామాజిక బాధ్యతగా ప్రతి సంవత్సరం చలివేంద్రాలు ఏర్పాటు

-ప్రజలందరూ చలివేంద్రాలు వినియోగించుకోవాలని తుంగతుర్తి రవి విజ్ఞప్తి










మేడిపల్లి ,ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రోజురోజుకు ఉష్ణోగ్రతలు ఎక్కువ కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజల, వాహనదారుల దాహార్తిని తీర్చేందుకు ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చలివేంద్రాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు,మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.... ఆర్ వి ఫౌండేషన్ స్థాపించి తుంగతుర్తి రవి పేదలకు ఉచిత వైద్య శిబిరాలు,రక్తదాన శిబిరాలతో పాటు ప్రతి సంవత్సరం మండువేసవిలో పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో రద్దీ ఎక్కువగా ఉండే అనేక ప్రదేశాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి వేలాదిమంది ప్రజల దాహార్తిని తీర్చుతున్నాడని అందుకు తుంగతుర్తి రవిని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని అన్నారు. అనంతరం తుంగతుర్తి రవి మాట్లాడుతూ తన వంతు సామాజిక బాధ్యతగా గత కొన్ని సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ముఖ్యంగా ప్రతి సంవత్సరం ఉగాది సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రద్దీ ఎక్కువగా ఉండే మేడిపల్లి పోలీస్ స్టేషన్,హనుమాన్ టెంపుల్ విష్ణుపురి కాలనీ,కార్య సిద్ధి వినాయక ఆలయం మేడిపల్లి, పీర్జాదిగూడ కమాన్ మొత్తం నాలుగు ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేశామని,వాహనదారులు,ప్రజలు ఉద్యోగులు,చలివేంద్రాలను వినియోగించుకోవాలని ఈ వేసవిలో ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తుంగతుర్తి రవి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు,యువజన నాయకులు,మహిళా నాయకులు, కార్పొరేషన్ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చడానికి కార్పొరేషన్ లో పలు రద్దీ ప్రదేశాల్లో చలివేంద్రాల ఏర్పాటు

**-ప్రతి డివిజన్ లో మూగజీవాల కోసం ప్రత్యేక నీటి తోట్టెల ఏర్పాటు**
**-పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మున్సిపల్ కమిషనర్ త్రిళేశ్వర్ రావు**






వేడిపల్లి ,ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి): వేసవిలో ఎండలు భగభగ మండుతున్న నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు కమీషనర్ త్రిళేశ్వర్ రావు మంగళవారం తెలిపారు.

ఈ సందర్భంగా కమిషనర్ త్రిళేశ్వర్ మాట్లాడుతూ....

ఈ వేసవిలో ఎండల తీవ్రత దృష్ట్యా, నగర ప్రజల సౌకర్యార్థం ,ప్రయాణికుల కోసం, ప్రధాన కూడళ్ళు, బస్టాండ్ సమీపంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ప్రజలు,ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

-మూగ జీవాల కోసం ప్రతి డివిజన్ లో నీటి తోట్టెల ఏర్పాటు

అదేవిదంగా ప్రతి డివిజన్లో మూగజీవాలు తాగేందుకు ప్రత్యేకంగా నీటి తొట్టెలు ఏర్పాటు చేయడంతో పాటు తాగునీటి తొట్టెలో ఎల్లప్పుడూ నీరు నిల్వ ఉండేలా మున్సిపల్ సిబ్బంది పర్యవేక్షించడం ద్వారా వేసవిలో మూగజీవాల దాహర్దిని తీర్చడానికి అవకాశం లభిస్తుందని తెలిపారు.





# ముస్లిం సోదరులకు ఇస్తారు విందు బొడ్డుపల్లి వెంకటాచారి





మహబూబాబాద్ డోర్నకల్ /,ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి): డోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామంలో రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన గ్రామన్నికి చెందిన బొడ్డుపల్లి వెంకట చారి ,ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో పేదవాడి ఆకలి విలువ తెలుసుకునే విధంగా కటిక ఉపవాస దీక్ష చేస్తున్నటువంటి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అల్లా ఆశీస్సులతో గ్రామ ప్రజలు సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలని మసీదు సంబంధించిన విషయంలో ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి వచ్చిన వెంటనే నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని ముందు భవిష్యత్తులో రంజాన్ పర్వదినం ఉపవాసం ఉంటున్నా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు అందజేస్తానని.. అద్వాన్సుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఆయనకు మసీదులో ముస్లిం సోదరులు ఘనంగా శాలువా తో సన్మానించారు.ఈ కార్యక్రమం లో సాధర్ సహేబ్ సొందు సహాబ్, షేక్ మదర్ సాహెబ్ ,ఎస్కే జానీ ,సిద్దయ్య , నిజం, మహమ్మద్ పాషా, సైదా హుస్సేన్, హిమాం సాహెబ్ , మాలిక్ష , సలీమ్, మహేందర్ ముస్లిం సోదరులు పాల్గొన్నారు

# శ్రీలక్ష్మీ నృసింహుని ఆలయంలో ఉగాది పర్వదిన వేడుకలు







ధర్మపురి ఏప్రిల్ 09(వుదయం విలేకరి):ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో మంగళవారం ఉగాది పర్వదినం పురస్కరించుకొని శేషప్ప కళావేదికపై పంచాంగ శ్రవణము నిర్వహించారు.ఈ సందర్భములో వివిధ కళల యందు నిష్ణాతులైన కొరిడె నరహరి శర్మ (పురాణం), కొరిడె శంకర్ (సంగీతం),గుండి రాంకుమార్ (సాహిత్యం), డా? గోలి శ్రీలత (సాహిత్యం),బుగ్గారవు రాజేంద్రప్రసాద్, పంచాంగకర్త లకు దేవస్థానము వారి తరుపున ఉగాది పురస్కారము అందజేసి సత్కరించారు.ఈ కార్యక్రమములో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, దేవస్థాన వేదపండితులు బొజ్జ రమేష్,పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ, ఉపరపధాన అర్చకులు నేరళ్ళ శ్రీనివాసాచార్యులు, స్థానిక వేదపండితులు కొరిడె చంద్రశేఖర్ శర్మ,పణతుల వెంకటరమణ, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్యులు, అర్చకులు నంబి నర్సింహమూర్తి, బొజ్జ సంతోష్ కుమార్,బొజ్జ సంపత్ కుమార్,బొజ్జ రాజగోపాల్, సూపరింటెండెంట్ డి.కిరణ్, సీనియర్ అసిస్టెంట్ ఎ.శ్రీనివాస్, డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ సంగి.సత్తెమ్మ,జక్కు.రవీందర్ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉగాది పంచాంగ శ్రవణం.



నర్సంపేట ,ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి): మంగళవారం స్థానిక నర్సంపేట శ్రీ భూనీలా సమేత వేంకటేశ్వరస్వామి దేవస్థానం, నర్సంపేట ఉగాదిపర్వదినము పురస్కరించుకుని సాయంత్రం నాలుగు గంటలకు శ్రీ క్రోధి నామ సం.ఉగాది పర్వదిన శుభ సందర్భంగా పంచాంగ శ్రవణము ఆలయ అర్చకులు రామనుజాచార్య పంచాంగాలకి పూజాదికాలు చేసిరాశి ఫలితాలు రాజ పూజ్య, అదాయ వ్యయాలు వివరించారు, అనంతరం తీర్థప్రసాద వితరణ జరుగినది, ఇట్టి పర్వదిన వేడుకల్లో ఆలయ చైర్మన్ ఎర్ర జగన్మోహన్ రెడ్డి, మరియు కమిటీ సభ్యులు బండారు దామోదర్, సింగిరికొండ రవీందర్, చింతల నిరంజన్, గోక.నరేందర్ రామగోని సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన వైఎస్ఆర్





యాదాద్రి భువనగిరి / మోటకొండూరు ,ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని మసీదు లో మండల కేంద్రానికి చెందిన ముస్లిం సోదరులందరికి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న ఆలేరు నియోజకవర్గ నాయకులు మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డి. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తాటిగుడా లో మర్సుకోల రాంజీ గోండ్ 167 వ వర్ధంతి వేడుకలు



కాసిపేట ఏప్రిల్ 9 (వుదయం విలేకరి ) కాసిపేట మండలం లోని తాటిగూడ గ్రామంలో మంగళవారం ఆదివాసీ సేన ఆధ్వర్యంలో మర్సుకోల రాంజీగొండ్ 167వ వర్ధంతి నీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసి సేన మండల అధ్యక్షడు మడావి వెంకటేశ్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ సేనలతో పోరాడి అమరులైన రాంజీ గొండ్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కు చెందిన, గిరిజన జాతికి చెందిన వారు కావడం గర్వకారణమని అన్నారు. అతని పోరాట స్పూర్తి నీ ఆదివాసీ లు అనుసరించాలని కోరారు రాంజీ గోండ్ ఉద్యమ చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్పించాలని చేసిన సేవలను కొనియాడారు అంతకు ముందు రాంజీగొండ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెంద్రం,శంకర్ మడావి శేఖర్ వేలాది అర్జు ఆత్రం రేవతి మడావి లక్ష్మి జంగు భాయి సుగుణ ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు

# సుద్దాల గ్రామంలో ఘనంగా కంఠ మహేశ్వర స్వామి బోనాలు



యాదాద్రి భువనగిరి /గుండాల ,ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి): కంఠ మహేశ్వర స్వామి బోనాల సందర్భంగా గుండాల మండల పరిధిలోని సుద్దాల గ్రామంలో ఉగాది పండుగ పర్వదినం సందర్భంగా ఘనంగా బోనాలు సమర్పించారు. ఆ కాంఠమహేశ్వరుని కరుణా కటాక్షాలు మనందరిపై నిండుగా ఉండాలని మనస్ఫూర్తిగా ఆ స్వామి వారి ఆశీస్సులతో ఆ స్వామి చల్లని దీవెనలతో ప్రజలంతా అష్టైశ్వర్యాలతో ఉండాలని బోనాల పండుగ ఘనంగా జరుపుకొని ఆడపడుచులు మరియు ప్రజలు స్వామి ని వేడుకుంటూ మొక్కులను భక్తి శ్రద్ధలతో స్వామివారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సుద్దాల ఆడపడుచులు గ్రామస్థులు సుద్దాల ప్రజలు సుఖ సంతోషాలతో పాడి పంటలతో ప్రజలు సుఖంగా ఉండాలని జరుపుకున్నారు.

# ఆర్యవైస్య సంఘం ఆధ్వర్యంలో క్రోధి నామ సంవత్సర ఉగాది పంచాంగం ఉత్సవాలు.



నర్సంపేట ,ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి): నర్సంపేట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ని మండల అధ్యక్షుడు సింగిరికొండ మాధవ శంకర్ గుప్త ఆధ్వర్యంలో వాసవి కళ్యాణమండపం లో ఏర్పాటు చేసిన ఉగాది పంచాంగ శ్రవణంలో వేద పండితులు క్రిష్ణమూర్తి శర్మ, నరసింహమూర్తి ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణాన్ని పటించినారు. ఈ సందర్భంగా మాధవ్ శంకర్ మాట్లాడుతూ అందరకీ శ్రీ క్రోధి నామ ఉగాది తెలుగు సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ సంవత్సరం అందరికీ అన్ని పనులు విజయవంతం అవ్వాలని సంకల్ప కార్యాలు అన్ని నిర్విఘ్నంగా పూర్తి కావాలి అని ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు కలగాలి అని, భగవంతుడి అనుగ్రహం తో మన దేశం,మన రాష్ట్రం, మన గ్రామం, మన కుటుంబం, అలాగే మనం ప్రశాంత మైన వాతావరణం లో వుండాలి అని అందరకీ తెలుగు సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా వాసవి యువజన సంఘం అధ్యక్షులు మల్యాల వినయ్ కుమార్ గుప్తా, అంచురి క్రిష్ణమూర్తి,సింగిరికొండ రాజ, బాల భాస్కర్, రామనాథం, శ్రీ రాం ఈశ్వరయ్య, కిరణ్, వీరేశలింగం, ఇమ్మడి పద్మ, మల్యాల కిరణ్మయి, సుమన్, విజయ్ బాదం యముడు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలతో అసభ్యకరంగా ప్రవర్తించిన మాధవ రెడ్డి ని ఉద్యోగం నుంచి తొలగించాలి

**– విద్యా బుద్ధులు చెప్పాల్సిన ఉపాద్యాయులే ఇల చేస్తే విద్యార్థులకు రక్షణ ఎక్కడ**
**– డి ఈ ఓ, ఎం ఈ ఓ తక్షణమే స్పందించాలి – ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్ కుమార్**



యాదాద్రి భువనగిరి / గుండాల ,ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి): పిల్లలతో అసభ్యకరంగా ప్రవర్తించిన మాధవ రెడ్డి ని ఉద్యోగం నుంచి తొలగించాలి అని, విద్యా బుద్ధులు చెప్పాల్సిన ఉపాద్యాయులే ఇల చేస్తే విద్యార్థులకు రక్షణ ఎక్కడ ఉంటది అని, డి ఈ ఓ, ఎం ఈ ఓ తక్షణమే స్పందించాలి అని ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్ కుమార్ అన్నారు. అనంతరం ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ గత కొంత కాలంగా గుండాల మండల ప్రైమరీ స్కూల్లో జరుగుతున్న అఘాయిత్యాలు ఆలస్యంగా వెలుగులోకి రావడం జరిగింది.విద్యా బుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులు చిన్న పిల్లలతో అసభ్యకరంగా ప్రవర్తించిన తీరు సభ్యసమాజాని కలచివేసింది అన్ని అన్నారు. చాక్లెట్ ఆశ చూపి పిల్లలతో అసభ్యకరంగా ప్రవర్తించిన అండెం మాధవ రెడ్డి పైన ఫోక్సు కేసు నమోదు చేసి చేతులు దులుపుకోవడం కాదు డీఈఓ ఎంఈఓ స్పందించి అతన్ని విధులనుంచి తొలగించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. నిత్యం విద్యాసంస్థలలో అధికారుల పర్యవేక్షణ లోపంతోటే ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని అన్నారు. తక్షణమే డీఈవో ఎంఈఓ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని విద్యాసంస్థలలో పరిశీలన చేసి విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాలు కూడా నిర్వహించాలని అన్నారు.

# ఉగాది శుభాకాంక్షలు తెలిపిన కె ఎస్ అర్...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 9,(వుదయం ప్రతినిధి ),క్రోది నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకొని నిజాంపేట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి నిజాంపేట్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి మందిరాన్ని, నిజాంపేట్ లోని శ్రీ సీతారామాంజనేయ స్వామివారిని సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా కె ఎస్ అర్ మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్ ప్రజలందరి పై ఎల్లప్పుడూ ఆ సీతారామాంజనేయ స్వామి వారి ఆశీస్సులు ఉండాలని, ధన ధాన్య సంపదలతో తులతూగేలా ఉండాలని, అందరికీ దుఃఖ రాహిత్యమైనటువంటి జీవితం లభించాలని కోరుతూ క్రోధి నామ సంవత్సరం అందరికీ శుభం జరగాలని కోరుకున్నారు. కార్పొరేషన్ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# హిందువాహిని ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు



ముధోల్, ఏప్రిల్9 (వుదయం ప్రతినిధి) ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని హిందూ వాహిని ముధోల్ శాఖ ఆధ్వర్యంలో పశుపతినాథ్ ఆలయం ప్రాంగణంలో వేదపండితులు ప్రణిత్ శాస్త్రి, ప్రకాష్ శాస్త్రి, రాజబాబు శాస్త్రి, మధుకర్ ఆధ్వర్యంలో మంత్రోచ్చారణల మధ్య ఉగాది ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ముందుగా గుడి పాడ్వ కలశానికి, భరతమాత, భగత్ సింగ్ చిత్ర పటాలకు పూజలు నిర్వహించి పంచాంగ శ్రవణం, హరికథలు వినిపించారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆవిర్భావం గురించి తెలియజేశారు. అనంతరం ఉగాది పచ్చడిని పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో హిందూ బంధువులు, హిందూ వాహిని కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# శ్రీక్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని కరీంనగర్ డిసిసి కార్యాలయంలో పంచాంగ శ్రవణం.




కరీంనగర్, ఏప్రిల్09(వుదయం ప్రతినిధి):మొదట పురోహితులు సాంబశివ శర్మ భగవంతుని పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమక్షంలో పంచాంగం చదివి వినిపించినారు. జనులందరూ కష్టాన్ని నమ్ముకుని జీవించడంలో మంచి ఫలితాలను ఆశించవచ్చని, కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలకు, పార్టీని నమ్ముకుని కష్టపడ్డ కార్యకర్తలకు మంచి రోజులు రానున్నాయని, ఈ ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు రాష్ట్రంలో సంపూర్ణ ఆయురారోగ్యాలతో జీవించనున్నారని తెలుపినారు. రాష్ట్రంలో సకాలంలో వర్షాలు పడి రైతన్నలందరూ ఆనందమయమైన జీవితాన్ని గడపాలని భగవంతుని కోరుకుంటున్నట్లుగా పలువురు కాంగ్రెస్ నేతలు తెలిపినారు.అనంతరం జిల్లా ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు తెలుగు నూతన సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్, పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు వులి ఆంజనేయులు గౌడ్ నాయకులు మడుపు మోహన్, మునిగంటి అనిల్, ఆకారపు భాస్కర్ రెడ్డి, మల్లికార్జున రాజేందర్, సిరాజ్ హుస్సేన్, పొన్నం మధు,బాల బద్రి శంకర్, పడిశెట్టి భూమయ్య, రోళ్ళ సతీష్, సిరిపురం నాగప్రసాద్, విక్టర్, కుంభాల రాజ్ కుమార్, కుర్ర పోచయ్య, నూనె గోపాల్ రెడ్డి, పెంచాల లక్ష్మణరావు, వీర దేవేందర్, బొమ్మ ఈశ్వర్ గౌడ్, గాలిపెల్లి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో అత్యాధునిక వైద్య సదుపాయాలతో ఘనంగా శ్రీ బాలాజీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం.

**డి ఎం హెచ్ ఓ డాక్టర్ మాలతి చేతుల మీదుగా ప్రారంభోత్సవం**

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు డాక్టర్ జగదీష్ బాబు**

**హాస్పిటల్ అధినేత వైద్య వృత్తిలో ప్రతిష్టాత్మక అవార్డు గ్రహీత డాక్టర్ శ్యామ్ కుమార్ కు పలువురి శుభాకాంక్షలు**

**ఖమ్మం, ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి):ఖమ్మం పట్టణం వైరా రోడ్డు లోని శ్రీ బాలాజీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మంగళవారం అట్టహాసంగా ప్రారంభమైంది.**



ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మాలతి మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ప్రముఖ పల్మనాలజిస్ట్ డాక్టర్ జి శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో అధునాతన అత్యాధునిక వైద్య పరికరాలతో పూర్తి చేసుకున్న హాస్పిటల్ భవనాన్ని పలువురు ప్రముఖ వైద్యులతో కలిసి డీఎంహెచ్ఓ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎం.హెచ్.ఓ డాక్టర్ మాలతి మాట్లాడుతూ.. డాక్టర్ జి శ్యామ్ కుమార్ తను వైద్య రంగంలో మరింతగా రాణించాలని అభిలషించారు. దినదినాభివృద్ధి చెందుతూ ప్రజల ఆదర అభిమానాలు చూడగొని ప్రజా వైద్యశాలగా పేరు తెచ్చుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఆధునిక పద్ధతిలో అధునాతన పరికరాలతో నిర్మించుకున్న హాస్పిటల్ అందరికీ చేరువ కావాలని అమె కోరారు. ఈ ఈ హాస్పిటల్ అధినేత డాక్టర్ జి శ్యామ్ కుమార్ వైద్య వృత్తిలోనే ప్రతిష్టాత్మక అవార్డునందుకొని, ప్రపంచాన్ని గడగల్లాడచిన కరోనా కోవిడ్ 19 సమయంలో మనిషిని మనిషి ముట్టుకోవాలంటే భయపడే రోజుల్లో ఎంతోమంది కరోనా బారిన పడి ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుంటే ఆ క్లిష్ట సమయంలో తనదైన వైద్యం అందించి ప్రాణాలు కాపాడారని, ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం ఆయనకు ప్రతిష్టాత్మక పురస్కారం అందించిందని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ప్రధాన భవనాన్ని డిఎంహెచ్వో ప్రారంభించగా ఫార్మసీని ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు, ల్యాబ్ ను డాక్టర్ కే జగదీష్ బాబు, ఐసీయూను డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, క్యాజువాలిటీని డాక్టర్ హనుమాన్, కన్సల్ టేషన్ రూమ్ ను మాజీ ఎంపీపీ లక్ష్మణ్ నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తొలుత ప్రముఖులు జ్యోతి ప్రజ్వలన చేశారు. వేద పండితులు ఆశీర్వచనంతో డాక్టర్ జి శ్యామ్ కుమార్ కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు ఆర్క హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ రవికుమార్, ప్రముఖ క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ వీరపనేని ప్రదీప్, డాక్టర్ మోహన్, డాక్టర్ బొల్లి కొండ శ్రీనివాసరావు, డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు, డాక్టర్ గోపగాని సురేందర్, డాక్టర్ బావ్ సింగ్, కార్పొరేటర్లు పాకాల పార్టీ విజయనిర్మల శేషగిరి, మక్బూల్, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు, సేవాలాల్ సేన ఖమ్మం జిల్లా అధ్యక్షులు కిషన్ నాయక్, ఆర్ఎంపీల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు, శ్రీ బాలాజీ మల్టీస్పెషల్టి హాస్పటల్ సిబ్బంది డాక్టర్ శివారెడ్డి సురేష్ స్వర్ణలత వీరన్న భావన రమణ లలిత సంతోషి వనిత నాగరాజు స్వరూప ఖమ్మం జిల్లాకు చెందిన వివిధ పత్రికలు, చానళ్ల జర్నలిస్టులు పాల్గొన్నారు.

# స్నేహ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



కమలాపూర్ ఏప్రిల్ 9 (వుదయం ప్రతినిధి) తోగరి హనుమయ్య గారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం కానిపర్తి బస్టాండ్ ప్రాంగణంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది ఉగాది పండుగ ను పురస్కరించుకొని స్నేహ సేవా ఫౌండేషన్ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటుచేయడం జరిగింది కార్యక్రమంలోవ్యవస్థాపకులు:మాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షులు:కొత్తూరి ఇంద్రసేన ప్రదాన కార్యదర్శి:నరెడ్ల సీతారాంరెడ్డి వర్కింగ్ అధ్యక్షుడు:జనగాని సుమన్ ఉపాధ్యక్షులు:జనగాని సాంబయ్య,మాదిరెడ్డి సంధ్యారాణి మరియు మాజీ ఎంపీడీవో హన్మయ్య ,కోడిగుటి బాలరాజు,కన్నెబోయిన అశోక్ ,నరేందర్ రెడ్డి ,గ్రామ పెద్దలు ప్రజలు పాల్గోని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయటం జరిగినది

# రేషన్ బియ్యం పట్టివేత



బెల్లంపల్లి, ఎప్రిల్9 (వుదయం ప్రతినిధి) అక్రమంగా తరలిస్తున్న 12,5 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సోమవారం రాత్రి స్వాధీనం చేసుకున్నట్టు తాండూర్ ఎస్ఐ జగదీష్ గౌడ్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మండలంలోని రేచిని గ్రామ శివారులో కన్నెపల్లి మండలం జనకపూర్ గ్రామానికి చెందిన గుల్లా రాకేష్ అనే వ్యక్తి ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని తక్కువ రేటుకు కొనుగోలు చేసి బులోరా గుడ్స్ వాహనంలో అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తుండగా పోలీసుల తనిఖీలో బియ్యం పట్టుబడినట్లు పేర్కొన్నారు.

వాహనాన్ని స్వాధీనం చేసుకొని పోలీస్టేషన్కు తరలించి రాకేష్ పై కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

వికారాబాద్, ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి): రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారని పక్కా సమాచారంతో పోలీసులు దాడులుచేసి పట్టుకున్న ఘటన కోస్గి మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని హకీంపేటలో ఆటోలో లోడ్ చేసిన బియ్యంతో వెళ్తున్న వాహనాన్ని స్థానిక పోలీసులు పట్టుకున్నారు. పట్టుబడిన వాహనంలో 3క్వింటాళ్ల బియ్యం ఉన్నట్లు నిర్ధారించారు. బియ్యాన్ని స్థానిక ఎంఎల్ఎస్ పాయింట్ లో అప్పగించి, ఆటో యజమానిపై కేసునమోదు చేసినట్లు ఎస్సై శేఖర్ గౌడ్ తెలిపారు.

## ఉచిత మంచి నీటి సౌకర్యం కల్పించిన మాజీ ఎంపీ

తాండూరు ,ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని పా 0 బండ శ్రీ రామలింగేశ్వర దేవాలయానికి వెళ్లే భక్తులకు మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఉచిత మంచినీటి సౌకర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సౌమ్య వెంకటరామిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల్లో ఘనంగా ఉగాది పూజలు పంచాంగం.





ఖానాపురం ,ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రజలు తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను నాయకులు ప్రజలు భక్తులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఉగాది పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంతోపాటు మండలంలోని 20 గ్రామ పంచాయతీల పరిధిలోని ఆయా ఆలయాలలోని నాయకులు ప్రజలు భక్తులు ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు నిర్వహించి గోత్రనామాలు చదివి తీర్థ ప్రసాదాలను భక్తులకు అర్చక స్వాములు అందజేశారు. అనంతరం ఖానాపురంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలోని, బుదరావుపేటలోని శ్రీ భూనీలా సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలోని, ధర్మరావుపేటలోని శివరామ క్షేత్రంలోని, పగడాల వెంకటేశ్వరస్వామి ఆలయంలోని, రంగాపురం లోని కోదండ రామాలయంలోని, కొత్తూరు లోని దుర్గామల్లేశ్వరస్వామి ఆలయంలో, అశోక్ నగర్ లోని కోదండరామాలయంలోని ఆయా ఆలయల అర్చకులు పర్వతపు శివప్రసాద్ శాస్త్రి, వేణు నాయకులకు ప్రజలకు భక్తులకు పంచాంగాన్ని చదివి వినిపించి నాయకుల భక్తుల జన్మనామాన్ని బట్టి వివిధ రకాల రాశుల గురించి వివరించి ఆదాయం వేయము, గౌరవం అవమానం తదితర వాటి గురించి క్షుణంగా పంచాంగాన్ని చదివి నాయకులకు ప్రజలకు భక్తులకు అర్చకులు వివరించి అనంతరం ఈ సంవత్సర కాలం గురించి వ్యవసాయం గురించి అర్చకులు నాయకులకు భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ చైర్మన్ గొల్లపూడి సుబ్బారావు, శ్రీ భూనీల సమేత వెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ మహాలక్ష్మి వెంకటనరసయ్య, పగడాల రామ్ నర్సింహారెడ్డి, గిరగాని నరసయ్య, కర్ర పిచ్చిరెడ్డి, బోడ పూలునాయక్, మల్లం దర్గయ్య, పసునూరి నరసయ్య, చిట్యాల దయాకర్, ఎల్లంశెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉగాది పండుగ వేడుకలు

## చైతన్య యూత్ ఆధ్వర్యంలో పచ్చడి పంపిణీ



ముధోల్:09ఏప్రిల్(వుదయం ప్రతినిధి)మండల కేంద్రమైన ముధోల్ తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలు క్రోధి నామ నూతన సంవత్సర ఉగాది వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రైతన్నలు ఉదయాన్నే తమ తమ వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి భూమాతకు, ఎడ్లకు ప్రత్యేక పూజలు చేసి తమ వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. అదేవిధంగా శ్రీ పశుపతినాథ్ ఆలయం, జటా శంకరాలయం, గణపతి గుట్ట, శ్రీ రామ మందిర ఆలయాల్లో భక్తులు అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేసి మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం చైతన్య యూత్ ఆధ్వర్యంలో బస్టాండ్ ప్రాంతంలో దక్షిణముఖి హనుమాన్ మందిరం వద్ద ప్రజలందరికీ ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. చేదు తీపి పులుపు కలిసి చేసే పచ్చడ్లగా ప్రతి ఒక్కరు కలిసిమెలిసి ఉండాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య సంఘం అధ్యక్షులు దప్కల్ సాయి, ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, ముధోల్ బీజేపీ మండల ఇన్చార్జి తాటివార్ రమేష్, మాజీ ఎంపీటీసీ పోతన్న యాదవ్, మాజీ ఉప సర్పంచ్లు సంజీవ్, దశరథ్, నాయకులు జంబుల రవి, గోపీ పటేల్, రమాకాంత్ పటేల్, గంగాధర్ పటేల్, గ్రామస్తులు చైతన్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముప్పారం గ్రామంలో దుర్గి సినిమా చిత్రీకరణ.!




ధర్మసాగర్, ఏప్రిల్ 09(వుదయం ప్రతినిధి) : ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలోని శ్రీ ముఖ్యనాథస్వామి దేవస్థానంలో దుర్గి సినిమా థ పవర్ ఆఫ్ 5 సినిమాలోని కొంత భాగం నెల క్రితం చిత్రీకరించడం జరిగినది. ఈ రోజు క్రోద్రి నామ ఉగాది 2024 పర్వదినం సందర్భంగా గ్రామ ప్రజలు ఊరేగింపుగా వెళ్లి ఉగాది పచ్చడి బోనం ఆలయంలో సమర్పించిన అనంతరం దుర్గి థ పవర్ ఆఫ్ 5 పిల్లల సినిమా టైటిల్ మరియు పోస్టర్ ఆవిష్కరణ జరిగినది.

బిగ్ రాక్ ఫిల్మ్ ప్రొడక్షన్ మరియు తెలంగాణ వాయిస్ సంయుక్త ఆధ్వర్యంలో రమేష్ కిషన్ గౌడ్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఇంటర్నేషనల్ చిల్డ్రన్ ఫిల్మ్ ఫెస్టివల్ లో ప్రదర్శించడానికి 1: 30 గంటలు గల ఈ చిత్రం పంచభూతాలు వాటి ఫిక్షన్ ఆధారంగా కథ నడుస్తుంది. కుమారి హంసిని దుర్గిగా నటించగా జీవేష్ రెడ్డి, షణ్ముఖ, శ్రీకర్, చతురా, ఆకర్షా, అక్షిత్ ప్రధాన పాత్రలు పోషించారు.

ప్రముఖ నటుడు రమేష్ గౌడ్ ముండా పోస్టర్ ని ఆవిష్కరించగా ముప్పారం గ్రామ ఎంపీటీసీ పెద్ది శ్రీను మరియు శ్రీ ముఖ్యనాథస్వామి దేవాలయం పునఃనిర్మాణ వ్యవస్థాపక చైర్మన్ శివసాని ప్రవీణ్ రవీంద్ర మూవీ టైటిల్ ని ఆవిష్కరించారు. ఇందులో భాగంగా మాజీ సర్పంచ్ గడ్డం లక్ష్మీ రాజేందర్, మాజీ ఎంపీటీసీ విజయ్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ అన్నం లక్ష్మీనారాయణ పాల్గొని అభినందనలు తెలిపినారు. ముప్పారం గ్రామం సినీమా షూటింగ్ లకు అన్ని విధాల అనుకూలంగా ఉంటుందని, కాకతీయుల కాలం నాటి గుడులు, విశాలమైన ఇనుపరాతి గుట్టలు, పెద్ద చెరువు, పచ్చని పొలాలు పురాతనమైన ఇల్లు ఈ చుట్టుపక్కల ఉన్నాయి అదేవిధంగా సినీమా షూటింగ్ లకు మా వంతు సహాయ సహకారాలు అందజేస్తాం అని తెలిపినారు, ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు దారపు రాములు, ప్రవీన్,మారబోయిన యాదగిరి, సదానందం, దారపు వినోద్,అన్నం అశోక్, చెల్లోజు నాగభూషణం, గజవెల్లి శ్రీను, గుల్ల కొమురయ్య, యాటల సారయ్య, సులుగూరి భిక్షపతి,ఏతిరాజుల యాదగిరి, నరసింహస్వామి, కొన్నె రవీందర్ రెడ్డి, కోరుకొప్పుల అనిల్, ముంజ మహేందర్, కాశీరెడ్డి రాజిరెడ్డి మరియు పిల్లల పేరెంట్స్ దీపక్ రెడ్డి, సురేష్ కోన, ప్రసాద్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 09( వుదయం ప్రతినిధి)

నారాయణపేట మండలం అంతవార్ గ్రామ జడ్పిటిసి పుష్పలత భర్త బాలరాజ్ మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా పుష్పలతను ఓదార్చి ప్రభుత్వపరంగా సహాయం అందే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## శ్రేష్ట ఫౌండేషన్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ

బాన్సువాడ, ,ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి): శ్రేష్ఠ ఫౌండేషన్ స్థాపన సమాజ సేవ కోసమే అని ఫౌండేషన్ వ్యవస్థాపకులు దేగాం శివ శంకర్ అన్నారు మంగళవారం బాన్సువాడ నియోజకవర్గం రుద్రూర్ ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పేదలకు సేవ చేయాలన్న ఉద్దేశంతోనే శ్రేష్ఠ ఫౌండేషన్ ను స్థాపించినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు దేగాం శివ శంకర్ అన్నారు.

# దోపిడీకి పాల్పడిన ఇద్దరు నేరస్థులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు.



కరీంనగర్, ఏప్రిల్09(వుదయం ప్రతినిధి):జగిత్యాల జిల్లా మేడిపల్లి గ్రామానికి చెందిన షేక్ షబ్బీర్ గత నెల 30వ తేదీన అవసర నిమిత్తం కరీంనగర్ కి రాగా , తన పని ముగించుకుని తిరుగు ప్రయాణంకై కోతిరాంపూర్ నుండి బస్ స్టాండ్ వెళ్ళుటకు ఆటోలో వెళ్ళగా, ఆటో లో డ్రైవర్ తో పాటు వున్న మరొక వ్యక్తి ఇద్దరు కలిసి తనని సిరిసిల్ల బైపాస్ వైపుగా తీసుకెళ్లి అతన్ని కొట్టి , మొబైల్ ఫోన్ తో పాటు బాగ్ ను ఎత్తుకెళ్లారని బాధితుడి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. విచారణలో సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం , గండిపెల్లి గ్రామానికి చెందిన, ప్రస్తుతం భగత్ నగర్ లో నివాసం ఉంటున్న నూనావత్ తిరుపతి, బానోత్ రాజు లు వృత్తిరీత్యా ఆటో డ్రైవర్లుగా వుంటూ , ఇరువురు ఒకే ఆటోలో వుండి ప్రయాణికుడైన షేక్ షబ్బీర్ ను సిరిసిల్ల బై పాస్ వైపు తీసుకెళ్లి అతన్ని, కొట్టి బెదిరించి అతని వద్ద గల పదమూడు వేల రూపాయల విలువ గల సెల్ ఫోన్ తో పాటు అతని వద్ద గల బ్యాగ్ అందులో గల బ్యాంకు పాస్ బుక్ , ఎటిఎం కార్డు , ఇతర కార్డుల దోపిడికి పాల్పడ్డారు.అంతేకాకుండా బాధితుడి మొబైల్ ఫోన్ లోని సిమ్ కార్డును నిందితుల మొబైల్ ఫోన్ లోకి మార్చి బ్యాంకు అకౌంట్ ద్వారా 99,000 రూపాయలను సైతం అపహరించారని తేలింది. నిందుతులిద్దరిని టవర్ సర్కిల్ ప్రాంతంలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా గుర్తించి పట్టుకుని 392 ఐపీసీ సెక్షన్ కింద కేసు నమోదు చేసి కోర్ట్ లో ప్రవేశపెట్టి రిమాండుకు తరలించారని కరీంనగర్ టౌన్ ఏసీపీ నరేందర్ తెలిపారు. దొంగతనానికి పాల్పడిన నేరస్థుడను పట్టుకొనుటలో కృషి చేసిన సిబ్బందిని ఏసీపీ నరేందర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ సరిలాల్ , ఎస్సై స్వామి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యక్తి మృతి...

కోరుట్ల ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన అబ్దుల్ రహీం 45 సంవత్సరాలు అనే వ్యక్తి తేదీ 8 4 2024 రోజున అర్ధరాత్రి వెంకటాపూర్ క్రాస్ రోడ్డు లోని ఓ ఇంటికి వెళ్లి ఆ ఇంటి ముందర బోర్లబొక్కల పడి చనిపోయి ఉన్నాడని అతని మరణం పై అనుమానం కలగని మృతుని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

# హెడ్ కానిస్టేబుల్ సస్పెండ్...

కోరుట్ల ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ పోలీస్ స్టేషన్ లో బయట వ్యక్తులతో కలిసి పార్టీ చేసుకున్న ఘటనలో స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ అశోక్ ను సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్-1ఐజి ఉత్తర్వులు జారీ చేశారు ఈ మేరకు జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్ ఒక ప్రకటన లో వెల్లడించారు కాగా ఈ ఘటన లో ఇది వరకు ఇద్దరు స్టేషన్ కానిస్టేబుల్లను సస్పెండ్ చేసింది పాఠకులకు విధితమే

# బయ్యారం సొసైటీలో ఉగాది పండుగ పూజ కార్యక్రమం నిర్వహించిన చైర్మన్,డైరెక్టర్స్.





బయ్యారం ,ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి): బయ్యారం మండల సొసైటీ కార్యాలయంలో ఉగాది పండుగ సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమన్ని బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బయ్యారం మండల రైతులు సకల సంపదలతో సుఖ సంతోషాలతో కళకళలాడుతూ అష్ట ఆశ్వార్యలతో కలిగి ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో బయ్యారం సొసైటీ డైరెక్టర్లు చేరుకుపల్లి నాగమణి, వేల్పుల శ్రీనివాస్,తిరుమల ప్రభాకర్ రెడ్డి ,జూలకంటి సీతారాంరెడ్డి,రైతులు కొల్ల హరినాధ్ బాబు,చల్లగుండ్ల వెంకట నారాయణ,ఉప్పలయ్య ,సూరం రవీందర్ రెడ్డి,భూక్య ప్రవీణ్ నాయక్ ,చేరుకుపల్లి నర్సయ్య,కాసం వీరరెడ్డి,నంది అమృతరెడ్డి,నామ బాబురావు,వసునూరి మాధవరావు,,వగడల శ్రీనివాస్,ఆడిదల వీరభద్రం,షైక్ బాబా,సంఘ సీఈఓ,సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ ఏడాదంతా శుభం జరగాలి

**- ఉగాది వేడుకల్లో "పులివర్తి నాని.**



తిరుపతి జిల్లా, చంద్రగిరి,ఏప్రిల్09(వుదయం ప్రతినిది): క్రోధి నామ సంవత్సరంలో అంతా శుభం జరుగుతుందని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. మంగళవారం తిరుపతి రూరల్ మండలంలో ఉన్న పార్టీ కార్యాలయంలో ఉగాది అమావాస్య పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పులివర్తి నాని వేడుకల్లో పాల్గొని పచ్చడి స్వీకరించి ఉగాది పచ్చడి వలె జీవితం కూడా షడ్రుచుల మాదిరిగా ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, అష్ట ఐశ్వర్యాలతో, పాడి పంటలతో వర్ధిల్లాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.

# చలివేంద్రాన్ని ప్రారంబించిన ఎమ్మార్వో.



లక్షెటిపేట ఏప్రిల్ 9:( వుదయం విలేకరి):ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక తహాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో చలివేంద్రం మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో రాఘువేంద్రరావు మాట్లాడుతూ......ఈ వేసవికాలం లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడం తో నిత్యం వారి వారి పనుల నిమిత్తం ప్రజలు ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయాలకు అధిక సంఖ్యలో వస్తున్నారన్నారు. కావున ప్రజల దాహార్తిని తీర్చడానికి ఈ చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రజలందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జనహిత సేవా సమితి సేవలు అభినందనీయం

**-బెల్లంపల్లి ఏసిపి రవికుమార్**



బెల్లంపల్లి, ఎప్రిల్9 (వుదయం ప్రతినిధి)జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ తృతీయ వార్షికోత్సవం ఉగాది పర్వదినం సందర్భంగా దాత జక్కుల స్వప్న-శ్రీనివాస్ గౌడ్ దంపతులచే నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ హాజరై ఉగాది పచ్చడి పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని మూడు సంవత్సరాలు గా నిరుపేదలు బాటసారుల ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న జనహిత సభ్యులని దాతల ని అభినందించారు.ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు అన్నదాతలు, జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతల సహకారంతో 237 సార్లు సుమారు 16 లక్షల రూపాయల వ్యయంతో కొన్ని వేల మంది ఆకలి తీర్చడం సంతోషమని ఇందుకు సహకరిస్తున్న అన్నదాతలకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత జక్కుల శ్రీనివాస్ గౌడ్, జనహిత సేవా సమితి ప్రధాన కార్యదర్శి ఇప్పు రవి, కోశాధికారి కొడిపెల్లి గిరిప్రసాద్, గౌరవ సలహాదారులు మురుకూరి బాలాజీ, సాంబారి నర్సయ్య, కందుల రాజన్న, కార్యవర్గ సభ్యులు పన్నాల సదానందం, బియ్యాల గణేష్,నిచ్చకోల గురుస్వామి, జెడల అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# శక్తిపీఠంలో ఘనంగా ఉగాది పంచాంగ శ్రవణ వేడుకలు



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 09( వుదయం ప్రతినిధి)

నారాయణపేట జిల్లా కేంద్రంలోని శక్తి పీఠం లో ఉగాది పంచాంగ శ్రవణ వేడుకలను మంగళవారం వ్యవస్థాపకులు శాంతానంద పురోహిత్ ఘనంగా నిర్వహించారు.శక్తి పీఠం వ్యవస్థాపకులు పూజ్యశ్రీ స్వామి శాంతానంద పురోహిత్ పంచాంగ శ్రవణ కార్యక్రమము తదనంతరం భక్తులకు ఉగాది పచ్చడి ప్రసాద వితరణ కార్యక్రమము నిర్వహించారు. సమాజములో ధార్మిక , ఆధ్యాత్మిక , సామాజిక , సేవా విభాగములలో విశిష్ఠ సేవలందించిన ప్రముఖులకు శక్తి పీఠం ఆధ్వర్యములో ఉగాది పర్వదినమున ఉగాది పురస్కారములను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో శక్తిపీఠం ట్రస్టు సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రామాలయంలో శాస్త్రోక్తంగా శ్రీక్రోధినామ సంవత్సర పంచాంగ శ్రవణం...



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 09(వుదయం ప్రతినిధి)జిల్లా కేంద్రంలోని రామాలయంలో శాస్త్రోక్తంగా శ్రీ క్రోధీనమా తెలుగు సంవత్సర పంచాంగ శ్రవణం ఉగాది పర్వదినం నాడు వేద పండితులు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ కందాడై వరదరాజన్ అయ్యంగారిచే జరుపబడినది.కుజుడు రాజుఅని,శనీశ్వరుడు మంత్రి అని ఈ సంవత్సరం అని రాశుల వారికి ఆదాయ,ఖర్చులు రాజపూజ్యం,అవమానం, హాలో జన్మరెత్యా గోచార రిత్యా ఉన్న పంచాంగ వివరాలు తెలిపారు. ఈ సంవత్సరంలో పాండే పంటలు,పడే వర్షాలు, గాలులు,మౌఢ్యాలు, సంవత్సరంలో వచ్చే పండుగ వివరాలన్నీ సంక్షిప్తంగా తెలిపారు. అనంతరం రామాలయ అన్నప్రసాద కమిటీ వారిచే ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఉగాది పచ్చడిని వేదమంత్రోచ్ఛారణ మధ్య ఉగాది పచ్చడిని భక్తులకు పంపిణీ చేశారు. భక్తిశ్రద్ధలతో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.భక్తుల జన్మ రిత్యా గోచార రీత్యా ఉన్న ఆదాయ, ఖర్చు రాజ్యపుజం అవమానం ఇతర పంచాంగ వివరాలు భక్తులు వ్యక్తిగతంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిత్య శాస్త్ర పారాయణ కమిటీ సభ్యులచే విష్ణు సహస్ర పారాయణ పఠనం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కందాడై శ్రీనివాసచార్యులు, రామాలయ కమిటీ సభ్యులు గొల్ల రాములు,వల్వ శ్రీనివాసులు,గిరి,శారద, బాలస్వామి, మన్యపు రెడ్డి, సాయిబాబు, భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తీపి చేదు సమ్మేళనమే.. ఉగాది

**నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు శ్రీ క్రోదినామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు**

**బిఎమ్మెల్యే వేముల వీరేశం**





నకిరేకల్ ఏప్రిల్ 9 (వుదయం విలేకరి)శ్రీ క్రోది సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం స్వగృహంలో ఏర్పాటు చేసిన ఉగాది పండుగ వేడుకల్లో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నకిరేకల్ నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీ క్రోది నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సంవత్సరం వ్యవసాయ సంవత్సరంగా పరిగణించే ఈ ఉగాది. రైతులకు, ప్రజలకు అన్ని రంగాల్లో శుభాలను చేకూర్చనున్నదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సాగునీరు, తాగునీరు, పచ్చని పంటలతో తెలంగాణలో నిత్య వసంతం నెలకొన్ననున్నదని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడం ద్వారా దాని అనుబంధ రంగాలు, వృత్తులు బలపడి, వ్యవస్థ పరిపుష్టమైతుందని ఆయన అన్నారు. తెలంగాణ సాధించిన ప్రగతి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. 'శ్రీ క్రోది 'నామ సంవత్సరంలో తెలంగాణతో పాటు భారతదేశం మరింత గొప్పగా అభివృద్ధి సాధించాలని ఆయన ఆకాంక్షించారు. శ్రీ క్రోది నామ సంవత్సరంలో ప్రజలందరికి శుభాలు చేకూరాలని ఆకాంక్షించారు. ఉగాది పండగను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. దినదినాభివృద్ధి సాధిస్తూ, దేశంలో అగ్రగామిగా వెలుగొందుతున్న తెలంగాణ రాష్ట్రం ప్రస్తుత శ్రీ క్రోదినామ సంవత్సరంలో మరింత ప్రగతిసాధించాలని,అన్నివర్గాలప్రజలుసుఖసంతోషాలతో ఆనందోత్సాహాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో. బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శ%శీ%బయ్య కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ క్రోధి నామ ఉగాది శుభాకాంక్షలు



కోరుట్ల ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ ప్రజలకు శ్రీ క్రోధి నామ తెలుగు సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కొత్త సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలకు శుభం కలగాలని ఆకాంక్షించారు మన సాంస్కృతి సాంప్రదాయాలను చాటి చెప్పాలా ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలని జువ్వాడి సోదరులు పిలుపునిచ్చారు

# ఇండియన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ లీగల్ అడ్వైజర్ గా సయ్యద్ రహీం పటేల్ నియామకం.



బయ్యారం ,ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లా స్థానిక వాసి అడ్వకేట్ సయ్యద్ రహీం పటేల్ సామాజిక సేవలను మరియు అనేకమైన కేసులలో ఆయన విజయాలు చూసి ఇండియన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ లీగల్ అడ్వైజర్ గా నియామకం జరిగింది.ఎన్నికను ఉద్దేశించి సయ్యద్ రహీం పటేల్ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు రాజ్యాంగంలో ఉన్న హక్కులను తెలియపరుస్తూ ప్రజలకు ఏ విధంగా హక్కులు వారికి ఉపయోగపడతాయో వివరించడం జరుగుతుంది.ఈ అవకాశం కల్పించిన ఇండియన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ అబ్దుల్ రహీం మరియు మహబూబాబాద్ జిల్లా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ రాయల సురేష్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

# వాసవి మాతకు ఒడిబియ్యం సమర్పించిన వాసవి వనిత క్లబ్ సభ్యులు...

**వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు చీరల పంపిణీ...**



కోరుట్ల ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని వాసవి మాత దేవాలయంలో వాసవి మాత అమ్మవారికి వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో చీర ఒడి బియ్యం పూలు పండ్లు సమర్పించారు అదేవిధంగా నిరుపేదల మహిళలకు నూతన వస్త్రాలు చీరలను పంపిణీ చేశారు అలాగే పంచాంగ శ్రవణం పాలెపు రాము శర్మ వైదిక నిర్వహణలో వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు భూష మాధురి సెక్రటరీ వేలుగూరి భాగ్య ట్రెజరర్ జనగాం మధురిమ మాజీ అధ్యక్షురాలు శ్రీపతి వాణి మానుక పద్మ పుత్తూరు భాగ్య వాసవి వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

# ఆత్మీయ అనుబంధం గుర్తుచేసే పండుగ ఉగాది

జనగామ, ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి): ఉగాది పండుగ సందర్భంగా జనగాం జిల్లా ప్రజలకు కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ శ్రీ క్రోది నామ తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పులుపు, తీపి, చేదు, వగరు, కారం, ఉప్పు షడ్రుచుల సమ్మేళనమే ఉగాది అని, రాబోతున్న కొత్త సంవత్సరంలో మధురమైన క్షణాలను అందించాలని మనసారా కోరుకుంటూ అందరికి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లా ప్రజలకు కలెక్టర్ ఉగాది శుభాకాంక్షలు

పటాన్‌చెరు, ,ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా ప్రజలకు కలెక్టర్ వల్లూరు క్రాంతి ఉగాది శుభాకాంక్షలు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. తెలుగు నూతన సంవత్సరం జిల్లాలోని ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఉగాది పండుగను ప్రతి ఒక్కరు కుల మతాలకు అతీతంగా ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని సూచించారు. క్రోధి నామ సంవత్సరంలో ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు.

# ఎంపీ బండి సంజయ్ నేతన్నల కోసం చేపడతానన్న దీక్ష కు దిగోచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

## : బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి.



కరీంనగర్, ఏప్రిల్09(వుదయం ప్రతినిధి):బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ సిరిసిల్లలో నేడు జరప తలపెట్టిన 'నేతన్నకు అండగా భరోసా దీక్ష' కు ప్రభుత్వం దిగివచ్చిందని, ఇది బండి సంజయ్ కుమార్ పోరాటే ఫలితమేనని , నేత కార్మికుల సమస్యలు, డిమాండ్లకు ప్రభుత్వం అంగీకారం తెలిపినందున, దీక్షా కార్యక్రమాన్ని ఎంపీ బండి సంజయ్ వాయిదా వేస్తున్నారని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ నేతన్నల ప్రధాన డిమాండ్లైన బతుకమ్మ చీరెల బకాయిలు చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించడంతోపాటు సంక్షోభంలో ఉన్న వస్త్ర పరిశ్రమను ఆదుకునేందుకు కొత్త ఆర్డర్లు ఇస్తామని ప్రకటించిన నేపథ్యంలో ఎంపీ బండి సంజయ్ దీక్షను వాయిదా వేశారని తెలిపారు. నేతన్నల ఇతర డిమాండ్లను సైతం అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉందన్నారు. నేతన్నలకు, ఆసాములకు మద్దతుగా బండి సంజయ్ వివిధ రూపాల్లో చేసిన పోరాటాలతోపాటు నేతన్నల ఐక్య పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చిందన్నారు.ప్రజల సమస్యలను పరిష్కరించకుండా పాలకులు నిర్లక్ష్యం చేస్తే పోరాటాల ద్వారానే వాటికి పరిష్కార మార్గాలు సాధ్యమనే విషయం నేతన్న పోరాటాలతో మరోమారు రుజువైందన్నారు. ఈ విషయంలో వస్త్ర పరిశ్రమ అసాములకు, నేత కార్మికులను భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ పక్షాన ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నావన్నారు.భవిష్యత్తులోనూ నేతన్నలకు బీజేపీ అండగా నిలుస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నేత కార్మికుల ప్రధాన డిమాండ్లను సమస్యలను ,హామీలను నెరవేర్చడంతోపాటు విద్యుత్ బిల్లులపై 50 శాతం సబ్సిడీ ఇవ్వాలని, 10 శాతం యార్న్ సబ్సిడీని అందించాలన్నారు. అట్లాగే నేత కార్మికుడిని ఆసామి చేయాలనే సంకల్పంతో గత ప్రభుత్వం రూ.370 కోట్ల వ్యయంతో ప్రవేశపెట్టిన 'వర్కర్ టు ఓనర్' పథకాన్ని కొనసాగించాలని, అట్లాగే వస్త్ర పరిశ్రమ సంక్షోభ నివారణకు, నేతన్నల అభ్యున్నతికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని బీజేపీ పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. నేత కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తే ఊరుకునేది లేదని, నేతన్నలకు అండగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ విషయంలో బండి సంజయ్ నేతన్నలకు నిరంతరం వెన్నుదన్నుగా ఉంటారని, అవసరమైతే మరోమారు దీక్ష చేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

# మహేక్ క్యాటరింగ్ బాబా పటేల్ కు ఆత్మీయ సత్కారం

కరీంనగర్, ఏప్రిల్09(వుదయం ప్రతినిధి):నగరంలోని ఐబి రోడ్ లో గల హెూటల్ మానేరు ఎదురుగా ఉన్న మహి క్యాటరింగ్ అధినేత, కింగ్స్ హలీం చెఫ్ బాబా పటేల్ కు, సున్నీ మర్కజి మిలాద్ కమిటీ అధ్యక్షుడు హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, జామ మస్జిద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ యూసుఫోద్దీన్ రియాజ్ ల ఆధ్వర్యంలో ఆత్మీయంగా సన్మానించారు. గత కొద్ది సంవత్సరాలుగా కరీంనగర్ నగరంలో హైదరాబాద్ నుండి కరీంనగర్ వచ్చి ఆహ్లాదకరమైన వాతావరణంలో రుచికరమైన హలీంను శుచి శుభ్రతతో తయారు చేసి, రుచికరమైన ప్రత్యేక వెరైటీ వంటలను, మాంసం పదార్థాలను, స్వీట్స్ ను తయారు చేస్తూ వినియోగదారులకు అత్యుత్తమ ప్రమాణాలతో సేవలందించినందుకు గాను బాబా పటేల్ కు, అతని టీం సభ్యులకు శాలువాలతో, పూలమాలతో ఘనంగా సన్మానించినట్లు హాఫీజ్ యూసుఫ్ తెలిపారు. రాబోయే రోజుల్లో బాబా పటేల్ బ్రాంచ్ లు మరింత విస్తరించి, అభివృద్ధిని సాధించాలని వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు. రంజాన్ మాసం ముగిసిన తర్వాత సైతం హలీమ్ స్టాల్ ను వీలైనన్ని రోజులు కొనసాగించాలని బాబా పటేల్ ను కోరినట్లు యూసుఫ్ తెలిపారు.



ఈకార్యక్రమంలో ఖాజా భాయి, యూసుఫ్, హబీబ్ ఖాద్రి, ఉమర్, జామ మస్జిద్ కు సంబంధించిన ముసల్లిలు పాల్గొన్నారు.

# సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ వర్ధంతి సందర్భంగా ఫాతేహ ఖానీ.. ప్రార్థనలు



కరీంనగర్, ఏప్రిల్09(వుదయం ప్రతినిధి): 29వ రంజాన్ మాసం పురస్కరించుకుని అఖిల భారత ఎంఐఎం మాజీ అధ్యక్షుడు, హైదరాబాద్ మాజీ ఎంపీ దివంగత సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం కరీంనగర్ దారుస్సలాంలో ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ సూచనల మేరకు ఫాతేహా ఖానీ, ప్రత్యేక దుఆ ప్రార్థనల కార్యక్రమం జరిగింది. హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ యూసుఫ్ ఖతం ఖురాన్ చదవగా, మౌలాన ఖయ్యుం జియాయి దుఆ చేశారు. దివంగత సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ సేవలు చిరస్థాయిగా చిరస్మరణీయంగా నిలిచి పోతాయని, ఆయనను స్వర్గం ప్రసాదించాలని అల్లాహ్ ను వేడుకున్నారు. బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ, శాసనసభ పక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీల కుటుంబీకుల ఆరోగ్యం కోసం, ఎంఐఎం పార్టీ దేశవ్యాప్తంగా విస్తరించి అభివృద్ధి చెందాలని, అసదుద్దీన్ ఒవైసీ నాయకత్వం దేశ వ్యాప్తంగా వర్ధిల్లాలని, పార్లమెంట్ ఎన్నికల్లో ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ తో పాటు ఇంతియాజ్ జలీల్, అక్తరుల్ ఈమాన్ లు ఘనవిజయం సాధించాలని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీ హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ యూసుఫ్, ఖమరుద్దీన్, కోశాధికారి ఇబ్రహీం అడ్వకేట్, కార్పొరేటర్ అఖీల్ ఫిరోజ్, నాయకులు అలిబాబా, అజర్, పార్టీ డివిజన్ స్థాయి అధ్యక్షులు సాజిద్, సలీం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బయ్యారంలో నకిలీ విలేకరుల బెదిరింపులు...?

## వాట్సాప్ గ్రూపులో వీడియోలు హల్ చల్...?





బయ్యారం ,ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి): బయ్యారం మండల కేంద్రంలో కొందరు యువకులు విలేకరుల మంటూ నానారచ్చ చేస్తూనట్లు సమాచారం.మండల కేంద్రంలో కొన్ని రోజులుగా బయ్యారం పరిసర ప్రాంతాల్లో కొంత మంది కనీస డిగ్రీ అర్హత లేని వాళ్ళు విలేకరుల ఐడి కార్డు జేబులో పెట్టుకొని బెదిరింపులకు దిగినట్లు ఆలస్యంగా వాట్సాప్ గ్రూపుల్లో వైరల్ గా మారినట్లు పలు ఆరోపణలు వెలువడుతున్నాయి. ఈ నకిలీ విలేకరులు మండలం లో సంచరిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న సంఘటనలు బయ్యారం మండల ప్రాంతంలో జరిగినట్లు విషయం కొందరు వ్యక్తులు వాట్సాప్ వీడియో తీసి కొన్ని వాట్సాప్ గ్రూపులో పోస్టు చేయడంతో వైరల్ గా మారి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.దీనితో ఈ వీడియో చూసిన స్థానికులు,విలేకరుల అంటే ఇలా ఉంటారని మండలంలో చర్చనీయాంశంగా మారింది.విలేఖరుల వృత్తికే కొంత మంది మచ్చ తెచ్చే పనులు చేయడంతో మండలంలో పలువురు జర్నలిస్టులు మండి పడుతున్నారు.మండలంలో జర్నలిస్టుల పరువు బజారు కీడుస్తూ పబ్బం గడుపుతున్నట్లు బాధితుల ద్వారా బలమైన ఆరోపణలు ఉన్నాయి.ఏదైనా సమాజం లో అక్రమాలు ఎవరు చేసినా సమాచారం సేకరించి వారి పేపరులో కానీ న్యూస్ చానల్లలో వార్తలు రాయాలి,ఇవేమి పట్టనట్టు మండలంలో కొంతమంది విలేకరులు చేస్తున్నా ఈ సంఘటనలతో అధికారులకు,ప్రజాప్రతినిధులకు స్థానికులకు తలనొప్పులుగా మారాయి.

# నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎన్నికల ఇన్చార్జి గా హబీబ్ ఉర్ రహ్మాన్



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 09(వుదయం ప్రతినిధి)నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ హబీబ్ ఉర్ రెహ్మాన్ ను నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జిగా నియమించారు. ఈ మేరకు ఆల్ ఇండియా కాంగ్రెస్ మైనారిటీ డిపార్ట్మెంట్ జాతీయ అధ్యక్షుడు ఇమ్రాన్ ప్రతాప్ ఘరి ఆదేశాలు జారీ చేశారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఆయనను నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం అబ్జర్వర్ గా నియమించారు. ఈ విధంగా కో అబ్జర్వర్ గా మహమ్మద్ సిరాజుద్దీన్ నియమించారు. దీంతోపాటు పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు సైతం అబ్జర్వర్లను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. నియోజకవర్గ చార్జీలు ఈ విధంగా ఉన్నారు.వనపర్తి కు మొహమ్మద్ రహీమ్,గద్వాల్ కు షేఖ్ రఫిక్ ,అలంపూర్ కుమొహమ్మద్ మహబూబ్, నాగర్ కర్నూల్ కు మొహమ్మద్ నసీరుద్దీన్,అచ్చంపేట కు మొహమ్మద్ సిద్దిక్ ,కల్వకుర్తి కు మొహమ్మద్ మక్బూల్, కొల్లాపూర్ కు షేఖ్ రహ్మాన్ పాషా లను నియమించారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు...

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 9,(వుదయం ప్రతినిధి ),బాచుపల్లి లోని 11కేవీ ఫీడర్స్ మరమ్మత్తుల కారణంగా ప్రణీత్, తరుణ్, బస్వానీ, వెంకట ప్రణీత్, ప్రాంతాలలో 10/04/24, రోజు ఉదయం 7.00 గంటల నుండి ఉదయం 9.30 గంటల వరకు, కొత్త 8 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ వర్క్ బాచుపల్లి సబ్ స్టేషన్ లో బెటర్ పవర్ సప్లై అందించటం కొరకు బాచుపల్లి లోని కొన్ని ప్రాంతాలలో ప్రణీతంటిలియా, తరుణ్ బస్వానీ, వెంకటప్రణీత్ లో 11కేవీ రాజీవ్ గాంధీ నగర్ ఫీడర్, సాయినగర్ ఫీడర్, బ్యాక్ ఫీడింగ్ ఆరెంజ్మెంట్ వలన 11కేవీ జీపీర్ లేఔట్, ఎస్ ఎల్ జి, ఫీడర్స్ మరమ్మత్తుల వలన 1.రాజీవ్ గాంధీనగర్, 2.కౌసల్యకాలనీ, 3.సాయినగర్,4. అర్ జీ కె లో విద్యుత్ ఉండదని బాచుపల్లి .ఏఈ శాంత కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# కలిసి మెలిసి ఉండాలని కులమతాల కతీతంగాజీవించాలి

## సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆనంద్ జీ



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 09(వుదయం ప్రతినిధి)క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో ఆదివారం నాడు జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో సమావేశం హాల్ లో కవి గాయకులు కల్వకోల్ మద్దిలేటి అధ్యక్షతన సామాజిక అంశంగా కవిసమ్మేళనం నిర్వహించారు. ఈకవి సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా హజరైన ఆనంద్ జీ మాట్లాడుతూ ప్రజలను చైతన్యవంతం చేసే కవిత్వం రావాలని ,దేశము ప్రమాదంలో ఉందని రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. దేశం అన్నీ రంగాలలో అభివృద్ధిలో ఉందని ప్రచారం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ప్రజాసంస్థల్ని అమ్ముకోవడం ఏ నీతికి తార్కాణమని అన్నారు.అవినీతి లేని ప్రభుత్వాలను ఎన్నుకోవాలని ఆ దిశగా కవులు కవిత్వం ఈటెలలా విసురాలని కోరారు. ఉగాది పండుగ నాడు నిర్వహించిన కవిసమ్మేళనమైనా ఇంత మంది కవులు రావడం సంతోషంగా ఉందని అన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన సి.ఎన్ ఆర్ విద్యాసంస్థల అధినేత చింతలపల్లి భాస్కర్ రావు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎదిగినట్లుగానే ఆహార పంటలలో దేశం ఎదుగాలని, సేంద్రియ ఎరువులతో రసాయనాలు లేని పంటలే సంపూర్ణఆరోగ్యమన్నారు. మన ఆహారంలో సిరి ధాన్యాలు భాగం కావాలని అన్నారు. ప్లాస్టిక్ భూతం ప్రజల్ని పట్టిపీడిస్తున్నదని ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కవులు తమ కళాలను పదునుపెట్టాలని కోరారు.

ఈ కవి సమ్మేళనంలో 40 మందికి పైగా కవులు ఉమ్మడి జిల్లాల నుంచి హాజరై కవిత గానం చేశారు. ఈ కార్యక్రమంలో నెలపొడుపు సంస్థ అధ్యక్షులు వనపట్ల సుబ్బయ్య గౌరవ అధ్యక్షులు కందికొండ మోహన్,గడ్డంపల్లి భూపాల్ రెడ్డి,వెన్నెల సాహిత్య అకాడమీ అధ్యక్షులు ముచ్చర్ల దినకర్ గన్నోజ్ గోపాల చారి, గుడిపల్లి నిరంజన్ ఇద్రీస్, గబ్బిశేఖర్, దేవరపాక కృష్ణయ్య ,ఆర్కల రాజేష్, గుడిపల్లి రవి, వాకిటి అశోక్ బోనాసి తిరుపతయ్య హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు

# అగ్నిగుండ కార్యక్రమంలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు...



కోరుట్ల ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండల కేంద్రంలో మల్లన్న స్వామి దేవాలయంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మల్లన్న స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం జరిగిన అగ్ని గుండాల కార్యక్రమంలో పాల్గొని తిలకించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు జలపతి రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి నందు మల్లయ్య రాజం తదితరులు పాల్గొన్నారు

**ఉగాది వేడుకలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తో పాటు పాల్గొన్న డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు**



వైరా ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి):ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఉగాది వేడుకలో కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పురోహితులు పంచాంగ శ్రవణం వినిపించారు.

ఈ సందర్భంగా రాందాస్ నాయక్ గారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు క్రోది నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఉగాది పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపుతుందని ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# వాటర్ ట్యాంక్ వితరణ




నాగర్ కర్నూల్ ఏప్రిల్ 09(వుదయం ప్రతినిధి) సోమవారం నాగర్ కర్నూల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వెయ్యి లీటర్ల వాటర్ ట్యాంక్ ను జిల్లా కేంద్రంలోనివశానింగ్ బోర్డుకాలనీ లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి లైన్స్ క్లబ్ మాజీ గవర్నర్ రాధాకృష్ణ చేతుల మీదుగా అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ కమిటీ సభ్యుల కోరిక మేరకు భక్తుల సౌకర్యం కోసం నీటి నిల్వ కొరకు వాటర్ ట్యాంక్ ను అందజేశామని, దేవాలయాలు, పాఠశాలలు ఇంకా ప్రజల సేవ కోసం పనిచేస్తున్న ఏ ఇతర సంస్థ కయినా వాటర్ ట్యాంకర్స్ అవసరం ఉంటే లయన్స్ క్లబ్ సభ్యులను సంప్రదించాలని కోరారు.క్లబ్ అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ నేను అధ్యక్షునిగ భాధ్యతలు తీసికొన్నప్పటినుండి ఈరోజు వరకు సుమారు 20 వాటర్ ట్యాంకులు పట్టణం మరియు పరిసర ప్రాంత పాఠశాలకు పంపిణీ చేసామని తెలిపారు.కార్యక్రమంలో లైన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు దొడ్ల రాజవర్ధన్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, ప్రేమకుమార్ రెడ్డి లు మరియు ఆలయ కమిటీ అధ్యక్షులు మలిశెట్టి నర్సింహ, కోశాధికారి బాలకృష్ణ మరియు ఆలయ కమిటీ సభ్యులు, ప్రధాన పూజారి టివిఎన్ అశోక చార్యులు గారు పాల్గొన్నారు.

# బైక్ మెకానిక్ లో ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

సంగారెడ్డి, ,ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి): సంగారెడ్డిలోని స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి కేంద్రంలో బైక్ మెకానిక్ ఉచిత శిక్షణ కోసం ఈ నెల 16వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని సంస్థ డైరెక్టర్ రాజేంద్రప్రసాద్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 45 సంవత్సరాల వయస్సున్న సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు చెందిన పురుష అభ్యర్థులు అర్హులని చెప్పారు. శిక్షణ కాలంలో భోజనంతో పాటు వసతి సౌకర్యం కల్పిస్తామని వివరించారు.

# సైబర్ అంబాసిడర్లపై అవగాహన

ఆందోల్, ,ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి): గుమ్మడిదల మండలం నల్లవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాల బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో విద్యార్థులు నేర్చుకొని నిపుణులుగా మారనున్నారు. తోటి విద్యార్థులకు, నివాస పరిసరాల్లో పెద్దలకు అవగాహన కల్పిస్తూ సైబర్ అంబాసిడర్లుగా అవతారం ఎత్తనున్నారు. విద్యాశాఖ,
మహిళా రక్షణ విభాగం సంయుక్తంగా సైబర్ కాంగ్రెస్ కార్యక్రమం చేపట్టి 6-10 తరగతులకు విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# పద్మశాలి సంక్షేమ సంఘంలో పంచాంగ శ్రవణం



కోరుట్ల ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ పద్మశాలి కులోన సంక్షేమ సంఘ భవనంలో శ్రీ క్రోధి నామ తెలుగు సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా వుద్దండి శ్రీధర్ శర్మ వైదిక నిర్వహణలో పంచాంగ శ్రవణం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం నేతలు జక్కుల ప్రసాద్ ముల్క ప్రసాద్ జక్కుల జగదీశ్వర్%ష% మచ్చ కవిత ఇతర పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు

# చక్కని ఆరోగ్యం

## వేప చెట్టు చక్కటి దివ్యఔషదం..!



మన దేశంలో వేపచెట్టును దివ్యవృక్షంగా భావిస్తూ పూజిస్తారు. వేప పుష్పాలు చిన్నగా, తెల్లగా, తీయని పరిమళముతో కూడి ఉంటాయి. వేరు, బెరడు, పత్రములు, పూవులు, విత్తనాలు, అన్నికూడ ఔషద బలాన్ని ఇస్తున్నప్పటికీ,. ఆకులు అధిక అధిక ఔషద ప్రాముఖ్యతను కలిగి ఉంటాయి. చర్మవ్యాధుల నివారణకు వేప పెట్టింది పేరు. వేప సాధారణంగా వేగంగా పెరిగే వృక్షము. వర్షాభావ పరిస్థితిని తట్టుకుంటుంది. బెరడు గరుకుగా, నల్లగా ఉంటుంది. జిగురు పదార్థము ముద్దలుగా దీనిపై ఏర్పడును. దీనిని ఈస్టిండియా గమ్ అని కూడా అంటారు. నాణ్యమైన కలప లభించడం వల్ల దీనని గృహ నిర్మాణము, గృహోపకరణ సామాగ్రికి, సేద్య పనిముట్లకు వాడుతారు. ఈ కలపలో కీటక నాశన రసాయనాలు ఉన్నందున చెదలు పట్టుటగానీ, పుచ్చిపోవడం గానీ జరుగదు. బెరడును టానిక్ గా వాడుతారు. జిగురును బట్టల నేంతకు సంబంధించిన పరిశ్రమలలో, రంగులు, అద్దకం పరిశ్రమలలో ఉపయోగిస్తారు. అలాగే కొన్ని రకాల మందులలోనూ ఉపయోగిస్తారు. విత్తనాల నుంచి తైలాన్ని తీస్తారు.

దోమలను పాదద్రోలేందుకు కాడా దీన్ని వాడుతారు. వేప చెక్కను, వేప పిండిని క్రిమిసంహారిక చెట్లకు వాడుతారు. పచ్చి ఆకులను ఎరువుగా కూడా వాడుతారు. వేప బ్యాక్టిరియాను, వైరస్ ను నశింపజేస్తుంది. ఆయుర్వేద మందులలో సైతం దీనిని విరివిగా ఉపయోగిస్తారు. ఎక్కువగా వేపనూనెను చర్మవ్యాధులకు వాడుతారు. అలంకార ద్రవ్యాలలోనూ, సబ్బులు, శాంపుల తయారిలోనూ, వాడుతారు. పళ్లకు వేప పుల్లలను వాడటం వల్ల చిగుళ్లు గట్టిపడి నోటి దర్వాసన పోతుంది


## తులసి ఆకుల్ని నీళ్ళలో వేసి మరిగించి...?

కొన్ని తులసి ఆకులను రాత్రి నీటిలో నానబెట్టి ఆ నీటితో ఉదయం పళ్ళు తోముకుంటే నోటి దుర్వాసన, నోటిపొక్కులు తగ్గుతాయి. ఉదయాన్నే తులసి ఆకులను పిడికెడు దంచి కషాయంగా కాచి లేదా ఆ రసంలో ఒక స్పూన్ తేనె చేర్చి తాగితే కఫం తగ్గుతుంది. తులసి ఆకుల రసంలో తేనెను కలిపి రోజుకు రెండుసార్లు చొప్పున తీసుకుంటే దగ్గు, జలుబు తగ్గుతాయి. జలుబు, దగ్గుతో భాదపడే వారు ఒక స్పూన్ శొంఠి, ఒక స్పూన్ మిరియాల పొడి, అయిదు నుండి పది తులసి ఆకులు వేసి మరిగించిన నీటిని(కషాయం) తాగితే ఫలితం ఉంటుంది. కళ్ళు మంటలు, కళ్ళవెంట నీరు కారడం వంటి సమస్యలతో బాధపడేవారు తులసి ఆకుల రసాన్ని దూదితో ముంచి కనురెప్పల మీద రాసి చూడండి. (కంట్లో పడకుండా జాగ్రత్త వహించండి).తులసి ఆకుల రసానికి శరీర ఉష్ణోగ్రతను సమతుల్యంగా ఉంచే గుణం ఉంది. తులసి ఆకులు, పుదీనా ఆకులు కలిపి కషాయంగా కాచి తాగితే రోజు వారీ వచ్చే జ్వరం తగ్గుతుంది. తులసి ఆకుల్ని నీళ్ళలో వేసి మరిగించి ఆ నీటితో పుక్కిలిస్తే గొంతు నొప్పులు తగ్గుతాయి. తులసి రసాన్ని తేనెతో కలిపి ఒక స్పూను ప్రతిరోజూ తాగితే నోటి పూత, గొంతునొప్పి, బొంగురుపోయిన గొంతు సాఫీగా ఉంటుంది.తులసి శరీరంలో ఉండే అధిక కొవ్వును నివారిస్తుంది. తులసి



ఆకులను మజ్జిగతో కలిపి సేవిస్తే బరువు తగ్గుతారు. నిద్రలేమితో బాధపడేవారికి తులసి గొప్ప ఔషధం. అడవి తులసి రసాన్ని పంచదారతో కలిపి ప్రతిరోజూ రాత్రి పడుకోబోయే ముందు రెండు చెంచాలు తాగితే చక్కగా నిద్రపడుతుంది.


## నేనే కాదు. నా విత్తనాలు ఎంతో ఆరోగ్యం : పుచ్చకాయ



హలో.. శుభోదయం.. వేసవి కదా.. ఈ సీజన్ లో నేను బాగా దొరుకుతాను. నేను పెరగడానికి కనీసం 80 రోజుల సమయం పడుతుంది. నన్ను తర్బూజా అని, పుచ్చకాయ అని. ఇంగ్లీషులో వాటర్ మిలన్ అని పిలుస్తారు. నా గురించి మీకు పూర్తిగా తెలియకపోవచ్చు.చాలా మంది నా గుజ్జును పంచదారతో కలిపి తినటానికి ఇష్టపడతారు. నన్ను జ్యూస్ చేసుకుని తాగుతారు అనుకోండి. అన్నట్లు నా కడుపులో ఉండే విత్తనాలను ఏం చేస్తున్నారు. కొంపతీసి పారేస్తురా..!. ఆ విత్తనాలు ఎంత ఆరోగ్యమో.. ఎన్ని రోగాలను నియంత్రిస్తుందో మీకు తెలుసా. తెలియదు లెండి. అందుకే వాటిని మీరు బయట పడేస్తున్నారు. అందుకే నేనే నా విత్తనాలు ఎంత ఆరోగ్యమో చెప్తాను వినండి. వాటితో పాటు నన్ను తింటే ఎంత మంచిదో కూడా చెప్తాను. నాలో 92 శాతం నీరు. పొటాషియం కూడా ఉంటాయి. అది గుండెకు ఎంతో మేలు చేస్తుంది. నాలో ఉన్న విటమిన్ బి రక్తపోటును నియంత్రిస్తుంది.నేను యాంటీ ఆక్సిడెంట్స్ కలిగి ఉన్నాను. దీని వల్ల హానికర వ్యర్థాలను, వాయువులను బయటకు పంపేందుకు ఉపయోగపడతాను. ఇక నా విత్తనాలలో ఎన్నో పోషక విలువలు ఉన్నాయి. నా విత్తనాలు మెగ్నీషియం, ఓమేగా 3, ఐరన్, కాపర్, మాంగనీస్ ఉన్నాయి. నా విత్తనాలు ఎలా తినాలా? అని ఆలోచిస్తున్నారా.. మీరు తాగే ప్రోటీన్ షేక్స్, మిల్క్ షేక్స్ ల్లో కలుపుకోవచ్చు. లేదంటే సాలడ్స్ లో కూడా కలపుకుని తినండి. మంచి బలాన్ని ఇస్తాయి.

నా గురించి ఇంకో ముఖ్యమైన విషయం ఏమిటంటే నా విత్తనాలతో చేసిన నూనే అనేక చర్మ సమస్యలకు చెక్ పెడుతుంది. మీ జుట్టు బలంగా పెరుగుతుంది. మీ చుండ్రు సమస్యలను దూరం చేస్తుంది. ఎర్రటి నా గుజ్జు.. నా విత్తనాలు కూడా మానవ శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. నేను మానవ శరీరంలో గ్లూకోజ్ స్థాయిలను అదుపు చేస్తాను. అంటే డయాబిటీస్ ను అదుపు చేసే శక్తి నాలో ఉంది. శరీరంలో ఉన్న ఎంజైములను మెగ్నీషియం, ఇతర పోషకాలను పీల్చుకునేలా నా విత్తనాలు సాయపడతాయి. నాలో ఉన్న మెగ్నీషియం మీ జ్ఞాపక శక్తిని పెంచుతుంది. నేను. నా విత్తనాలు కూడా చెడు కొలెస్ట్రాల్ ను అదపు చేయడంలో ముందుంటాం. ఇప్పుడు తెలిసిందా.. నా గొప్పతనం. నాలోని విత్తనాల గొప్పతనం. ఈ సారి వాటిని పారేయకండే.. దాచుకుని.. సాలడ్స్ లలో కాని. కూరలలో కాని. షేక్స్ లలో కాని వేసుకోండి. మీ ఆరోగ్యమే నా మహాభాగ్యం. ఈ వేసవే కాదు. ప్రతి వేసవిలోనూ మీకు నేను తోడు ఉంటా. బై..బై.. మీ. పుచ్చకాయ.తర్బుజా.. వాటర్ మిలన్.

## ఉసిరితో శిరోజ సంరక్షణ



నేటి వేగవంతమైన జీవనంలో జుట్టు సంరక్షణ కోసం చాలా మంది షాంపూలపైనే ఆధారపడుతుంటారు. కానీ కృత్రిమంగా తయారుచేసే ఈ షాంపూలే జుట్టు రాలడానికి సగం కారణం. అయితే వగరుగా ఉండే ఉసిరి.. జుట్టుకు ఎంతో మేలు చేస్తుంది. ఇందులో విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. ఉసిరి వెంట్రుకల కుదుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఎదిగేందుకు తోడ్పడుతుంది. జుట్టు తెల్లబడకుండా కాపాడుతుంది. ఉసిరికాయల్ని బాగా ఎండబెట్టి, వాటితో పాటు కొన్ని కుంకుడు, శీకాకాయల్ని కలిపి, నీళ్లలో వేసి పది నిమిషాల పాటు ఉడకబెట్టాలి. ఈ మిశ్రమంతో మాడునీ, వెంట్రుకల్నీ శుభ్రం చేసుకుంటే మురికి మొత్తం పోతుంది. ఈ మిశ్రమాన్ని షాంపూలాగానూ వాడుకోవచ్చు. ఉసిరి పొడికి కాస్త నిమ్మరసం కలిపి, దాన్ని మాడుకి రాసుకోవాలి. అరగంట తర్వాత గోరువెచ్చని నీళ్లతో కడిగేసుకుంటే సరి. ఇలా తరచూ చేస్తుంటే జుట్టు రాలడాన్ని నియంత్రించవచ్చు. ఉసిరి రసాన్ని హెన్నాలో కలిపి తలకు పెట్టుకుంటే జుట్టు రాలడం తగ్గుతుంది. వెంట్రుకలు తెల్లబడవు. జుట్టుకు కావాల్సిన పోషకాలూ అందుతాయి.

## దానిమ్మ తొక్కతో సౌందర్యం...



మనం బయట పడేసే పండ్లు మరియు కూరగాయల తొక్కలు పోషకాలను ఎక్కువగా కలిగి ఉండి, చర్మ ఆరోగ్యాన్ని పెంచుతాయని మీకు తెలుసా..... అవును ఇవి ఎంతగానో చర్మ ఆరోగ్యాన్ని పెంచుతాయి. ముఖ్యంగా దానిమ్మ పండు తొక్క వలన చర్మానికి కలిగే ప్రయోజనాల గురించి తెలిస్తే మీరు ఆశ్చర్యానికి గురవుతారు. దానిమ్మ పండు తొక్కలను చూర్ణ లేదా పొడి రూపంలో కూడా వాడవచ్చు. గాలి చొరబడని బాటిలో ఉంచి కొన్ని నెలల వరకు దానిమ్మ తొక్క పొడిని దాచుకొని వాడవచ్చు. ఈ పొడితో మాస్కను, ఫేస్ ప్యాక్ లేదా ముఖ తయారీకి వాడే ఇతర ఉత్పత్తులలో కూడా వాడవచ్చు. అవేంటో తెలుసుకుందాం. దానిమ్మ పండు తొక్క అనేక యాంటీ బ్యాక్టీరియల్ మరియు యాంటీ ఆక్సిడెంట్ గుణాలను కలిగి ఉంటుంది, ముఖ్యంగా ఈ గుణాలు చర్మ ఇన్ఫెక్షన్లను తగ్గించే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. మరోవైపు ఆస్ట్రిజెంట్ (రక్తస్రావనివారిణి) గుణాలను కూడా కలిగి ఉండే ఈ తొక్క, చర్మాన్ని ఉద్దీపనలకు గురి చేసి, చర్మాన్ని ప్రకాశవంతంగా మార్చి, యవ్వనంగా కనపడేలా చేస్తుంది. యాంటీ ఆక్సిడెంట్ మరియు ఆస్ట్రిజెంట్ గుణాలను కలిగి ఉండే దానిమ్మ పండు తొక్క, చర్మ రంధ్రాల పరిమాణాన్ని తగ్గించి, చర్మ నిర్మాణాన్ని కట్టడి చేసి, చర్మం సాగటం వంటి వాటికి దూరంగా ఉంచటం వలన దీనిని యాంటీ-ఏజింగ్ ఔషధంగా కూడా వాడవచ్చు. జర్నల్ ఆఫ్ ఎథ్నోఫార్మకాలజీ వారు తెలిపిన దాని ప్రకారం, దానిమ్మ తోలు చర్మాన్ని మరమ్మత్తుకు గురి చేసి మరియు అంతశ్చర్మం (డేర్మిస్) యొక్క పునరుత్పత్తిని ప్రోత్సహిస్తుంది. దానిమ్మ పండు నుండి తొక్కను వేరు చేసి, దంచండి. రెండు చెంచాల క్రీమ్ మరియు ఒక చెంచా ముడిశెనగలు పొడిని, ఒక చెంచా దంచిన దానిమ్మ తొక్క చూర్ణానికి కలపండి. ఈ మిశ్రమాన్ని బాగా కలిపి, ముఖానికి మరియు మెడకు అప్లై చేయండి. ఇలా 30 నిమిషాల పాటూ వేచి ఉన్న తరువాత, గోరువెచ్చని నీటితో కడిగి వేయండి. ఇలా చేయడం వల్ల ముఖం కాంతివంతంగా ఉంటుంది. దీనిని వాడే మరొక మార్గం ఏంటంటే... తాజా దానిమ్మ పండు తొక్కను తీసుకొని దంచి, ఎండిపోయిన చూర్ణ రూపంలో ఉండే దీనిని రోజ్‌వాటర్‌కు కలిపి పేస్ట్ వలే తయారుచేయండి. ఈ పేస్టును మీ ముఖానికి మరియు మెడకు అప్లై చేసి ఎండిపోయే వరకు వేచి ఉండండి. గోరువెచ్చని నీటితో కడిగి వేసి, తేమను అందించే ఉత్పత్తులను వాడండి. ఇలా చేయటం వలన మీరు యవ్వనంగా కనపడతారు.

## మొక్కజొన్నతో కీళ్ళనొప్పులు దూరం

మనకు తెలిసిన ధాన్యాల్లో మొక్కజొన్న కూడా ఒకటి. మొక్కజొన్న పొత్తులను సాధారణంగా నిప్పులపై కాల్చి వేడివేడిగా తింటుంటారు. మొక్కజొన్నను మనం స్నాక్స్ గా మాత్రమే కాకుండా వంటల్లో కూడా ఉపయోగిస్తారు. మొక్కజొన్న రుచిగా ఉండటమే కాక దీనివల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. మొక్కజొన్నలో ఫ్లేవనాయిడ్స్ అని పిలవబడే యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో ఏర్పడే ఫ్రీ ర్యాడికల్స్ ప్రభావాన్ని తగ్గిస్తాయి. దీని కారణంగా క్యాన్సర్లు రావు. మె?క్కజొన్నలో బీటా కెరోటిన్, విటమిన్ ఎ, విటమిన్ సి ఉండడం వలన చర్మ సంబంధ సమస్యలు పోతాయి. జింక్, పాస్పరస్, మెగ్నిషియం, ఐరన్‌లు, ఇతర మినరల్స్ కూడా మొక్కజొన్నలో ఉన్నాయి. ఇవి ఎముకలను పటిష్టంగా ఉంచడానికి దోహదం చేస్తాయి. కీళ్లనొప్పులతో బాధపడేవారు మొక్కజొన్నలను ఆహారంలో భాగం చేసుకుంటే మంచి ఉపశమనం లభిస్తుంది. మొక్కజొన్నల్లో పుష్కలంగా ఉన్న ఐరన్ వల్ల రక్తహీనత సమస్య తగ్గుతుంది మొక్కజొన్నల్లో ఉండే అధిక పీచు జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. మధుమేహం ఉన్నవారికి ఇది



దివ్యౌషధంగా పనిచేస్తుంది. ఫోలిక్ యాసిడ్ పుష్కలంగా ఉండడం వలన మొక్క జొన్న గర్భిణీ మహిళలకు ఎంతగానో మేలు చేస్తుంది. మొక్కజొన్నలను గర్భిణీలు తినడం వల్ల పుట్టబోయే పిల్లలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు రావు.

## కొబ్బరి పాలలో తేనె కలిపి.. ఇలా చేస్తే..?



ఎండ వలన నల్లగా మారి కమిలిన చర్మానికి కొబ్బరి, కొబ్బరి నీళ్లు ఎంతో మేలు చేస్తాయి. కుదుళ్లను బలంగా మార్చడంలో కొబ్బరి పాల గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. జుట్టు పొడిబారి ఎండు గడ్డిలా కనిపిస్తున్నప్పుడు.. కప్పు కొబ్బరి పాలలో నాలుగు చెంచాల తేనె, ఒకటి లేదా రెండు కోడిగుడ్ల తెల్ల సొన చేర్చి బాగా కలిపి తలంతా పట్టించాలి. అరగంటయ్యాక తలస్నానం చేస్తే జుట్టు వట్టుకుచ్చులా తయారవుతుంది.అప్పటికప్పుడు చర్మానికి మెరుపు రావాలంటే.. కొబ్బరి పాలల్లో దూదిని ముంచి ముఖమంతా మృదువుగా మర్దన చేసి కాసేపయ్యాక కడిగేసుకోవాలి. ఇలా వారంలో రెండుసార్లు క్రమంగా చేస్తే ఫలితం ఉంటుంది. శరీరం కోమలంగా తయారై.. ప్రకాశవంతంగా కనిపించాలంటే.. స్నానానికి అరగంట ముందు.. కొబ్బరిపాలతో బాగా మర్దన చేసుకుని సోయాపిండిలో కొద్దిగా బత్తాయిరసం కలిపి నలుగులా పెట్టుకోవాలి.బయటినుంచి వచ్చాక 5 నిమిషాలు విశ్రాంతి తీసుకుని కొబ్బరి నీటితో ముఖం కడుక్కుంటే.. ఎండ వలన నల్లగా మారిన చర్మం తాజాదనాన్ని పొందుతుంది. కొబ్బరినీటిలో దూదిని ముంచి రాసుకున్నా తేడా కనిపిస్తుంది. కొబ్బరి నీటిలో కొద్దిగా నిమ్మరసం కలిపి ముఖానికి అప్లై చేసుకోవాలి. గంటపాటు అలానే ఉంచి ఆ తరువాత గోరువెచ్చని నీటితో శుభ్రంగా కడుక్కోవాలి. ఇలా తరచు చేస్తుంటే.. ముఖంపై గల నల్లటి మచ్చలు, మొటిమలు పోతాయి.

## చెడు కొలెస్ట్రాల్ తొలగించేందుకు...

ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్‌లు, కొవ్వు అధికంగా ఉండే ఆహారపదార్థాలకు దూరంగా ఉంటే గుండె పదికాలాల పాటు పదిలంగా ఉంటుందని వైద్య పరిశోధకులు వెల్లడిస్తున్నారు. ఆహారంలో కొన్ని పదార్థాలను తీసుకోవడం ద్వారా గుండె జబ్బులకు దూరంగా ఉండవచ్చని పోషకాహారనిపుణులు సూచిస్తున్నారు. చెడు కొలెస్ట్రాలను తొలగించేందుకు ఆహారంలో తీసుకోవల్సిన జాగ్రత్తలు.. మొలకెత్తిన గింజల్లో ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు ఉంటాయి.ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తొలగించడంలో బాగా పని చేస్తాయి. అలాగే వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి. ఇవి ఒత్తిడి తగ్గించి, గుండె పని విధానాన్ని మెరుగుపర్చుతాయి. చేపల్లో ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. అలాగే దీంట్లో ఉండే ప్రోటీన్లు గుండె కండరాలను దృఢంగా తయారు చేస్తాయి. గుండెకు అవసరమైన పోషకాలు ఓట్స్‌లో సమృద్ధిగా ఉంటాయి. ఇది గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో కీలకమైన పాత్ర పోషిస్తుంది. దీంట్లో ఉండే ఫైబర్, ఆమ్లాలు కొలెస్ట్రాల్‌ను కరిగిస్తాయి. కాబట్టి రాత్రి సమయంలో ఓట్స్ తీసుకోవడం మంచిది. రాత్రి సమయంలో వేడిగా ఉండే సూప్స్‌ను తీసుకోవడం మంచిది. బీన్స్, క్యారెట్స్, ఆకుకూరలతో తయారు చేసినా సూప్స్ తాగడం వల్ల గుండె బలంగా తయారవుతుంది. ఆరోగ్యకరమైన గుండె కోసం తీసుకోవలసిన ఆహార పదార్థాలను ఆరోగ్యనిపుణులు ఇలా సూచిస్తున్నారు. గోధుమలు, రాగులు, సద్దలు, జొన్నలు, పప్పులు, మొలకెత్తిన పప్పుదినుసులు, తక్కువ కొవ్వు కలిగిన పాలు, మజ్జిగ, కోడిగ్రుడ్డు లోని తెల్లసొన, చేపలు, తాజా పండ్ల రసాలు, తక్కువ మోతాదులో ఉప్పు తీసుకోవాలి. నడక, జాగింగ్, సైక్లింగ్ వంటి తేలికపాటి వ్యాయామాలు తప్పని సరిగా చేయాలి.

## లివర్ ఆరోగ్యంగా ఉండాలంటే.. వీటిని నిత్యం తీసుకోవాలి..!

మన శరీరంలో ఉన్న అతి పెద్ద అవయం.. లివర్.. ఇది మన శరీరంలో పలు ముఖ్యమైన జీవక్రియలను నిర్వర్తిస్తుంది. మనం తీసుకునే ఆహారంలో ఉండే విటమిన్లు, మినరల్స్, ప్రోటీన్లను లివర్ మన శరీరంలో నిల్వ చేస్తుంది. అనంతరం అవసరం అయినప్పుడు వాటిని ఉపయోగిస్తుంది. అలాగే శరీరంలో ఉండే వ్యర్థాలను లివర్ బయటకు పంపుతుంది. శరీరానికి శక్తి నిరంతరం సరిగ్గా సరఫరా అయ్యేలా చూస్తుంది. ఇంకా ఎన్నో ముఖ్యమైన పనులను లివర్ నిర్వర్తిస్తుంది. అయితే లివర్ ఆరోగ్యం బాగున్నప్పుడే అది సరిగ్గా పనిచేయగలుగుతుంది. మరి లివర్ ఆరోగ్యం బాగుండాలంటే మనం నిత్యం తీసుకోవాల్సిన ఆహారం ఏమిటో ఇప్పుడు తెలుసుకుందామా..!

1. వెల్లుల్లిలో ఆలిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది లివర్ లివర్‌లో ఉన్న వ్యర్థ పదార్థాలను బయటకు పంపుతుంది. కనుక వెల్లుల్లిని నిత్యం ఆహారంలో భాగం చేసుకుంటే లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

2. సిగరెట్, మద్యం తాగడం వల్ల లివర్ పడే చెడు ప్రభావాలను తగ్గించుకోవాలంటే.. నిత్యం బీట్‌రూట్‌ను తీసుకోవాలి. బీట్‌రూట్‌ను తీసుకోవడం వల్ల కార్సినోజెన్ల ప్రభావం లివర్‌పై పడదు. లివర్‌లో ఉండే ఆయా విష పదార్థాలు బయటకు వెళ్లిపోతాయి. 3. గ్రీన్ టీని నిత్యం తాగడం వల్ల లివర్ సిర్రోసిస్, ఫ్యాటీ లివర్, హెపటైటిస్ తదితర లివర్ వ్యాధులు రాకుండా ఉంటాయని సైంటిస్టుల పరిశోధనల్లో వెల్లడైంది.

4. క్యారెట్లలో ఉండే మినరల్స్, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు, డైటరీ ఫైబర్ లివర్‌లో ఉండే కొవ్వు పదార్థాలను కరిగిస్తాయి. లివర్‌ను శుభ్రంగా చేస్తాయి. అలాగే నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ సమస్య నుంచి బయట పడేస్తాయి. 5. నిత్యం నిమ్మరసం తాగడం వల్ల లివర్ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చు. లివర్‌కు జరిగే ఆక్సిడేటివ్ డ్యామేజ్‌ను నివారించాలంటే.. నిత్యం నిమ్మరసం తాగాలి.

# అధిక బరువు తగ్గాలంటే ఇవి తినండి!



చెడు బాక్టీరియాను తొలగించడంలో పెరుగు ఎంతో సహాయపడుతుంది. పెరుగు మీ pHని బాగా బ్యాలెన్స్ చేస్తుంది. అవిసె గింజల flax seeds వల్ల చాలా ప్రయోజనాలు Health అనేవి ఉన్నాయి. ఇందులో చాలా మొత్తంలో పీచు ఉంటుంది. ఇందులో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ కూడా ఉంటాయి. కాబట్టి బరువు తగ్గడానికి అవిసె గింజలను ఎక్కువగా తినండి.ఇక బరువు తగ్గడానికి ప్రోటీన్ ఉన్న మంచి వనరులను తీసుకోవడం చాలా అవసరం.ఇక అవిసె గింజలు ఇందులో మొదటి స్థానంలో నిలుస్తాయని చెప్పాలి. 100 గ్రాముల విత్తనాలలో 18 గ్రాముల ప్రోటీన్ అనేది ఉంటుంది. ఇది కణాలను సరిచేయడానికి ఇంకా అలాగే కండరాలను నిర్మించడంలో సహాయపడే ముఖ్యమైన మాక్రోన్యూట్రియెంట్.

ఇది మ్యుసిలేజ్ అని పిలువబడే ఫైబర్ ని కూడా కలిగి ఉంటుంది. ఇది ఆకలిని అణచివేయడంలో ఎంతగానో సహాయపడుతుంది. దీంతో అతిగా తినకుండా కూడా సహాయపడుతుంది.ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు ఇందులో పుష్కలంగా ఉంటాయి. ఇక అవిసె గింజల్లో ఒమేగా-3 చైన్ ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. అవిసె గింజలు మంటను తగ్గించడంలో ఎంతగానో సహాయపడతాయి. ఆటో ఇమ్యూన్ వ్యాధులతో పోరాడటానికి ఇవి ఎంతగానో సహాయపడతాయి.


ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ గుండెకు చాలా మంచి మేలు చేస్తాయి. దీనితో పాటు, చెడు కొలెస్ట్రాల్‌ను కూడా తగ్గించడంలో ఇది మీకు చాలా సహాయపడుతుంది. ఇందులో ఉండే అధిక ఫైబర్ ఇంకా అలాగే లిగ్నాన్ కారణంగా ఇది సాధ్యమవుతుంది.ఫైబర్‌కు మంచి మూలం అని చెప్పాలి. ఈ అవిసె గింజలు ఫైబర్‌కు మంచి మూలం. మీరు ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారాన్ని తిన్నప్పుడు, ఎక్కువ సమయం పాటు కడుపు నిండిన అనుభూతిని మీరు చెందుతారు. మీరు బరువు తగ్గడానికి కేలరీలను కనుక తగ్గిస్తున్నట్లయితే, ఇది తినాలనే మీ కోరికను అణచివేయడంలో ఎంతగానో సహాయపడుతుంది. పేగుల ద్వారా ఆహారాన్ని తరలించడానికి ఫైబర్ తినడం అనేది చాలా అవసరం అని చెప్పాలి. అదనంగా, ఇది రక్తంలో చక్కెరను తగ్గించడంలో కూడా ఎంతగానో సహాయపడుతుంది.కాబట్టి అధిక బరువు సమస్య నుంచి బయట పడాలనుకునేవారు ఖచ్చితంగా అవిసె గింజలను ఇంకా అలాగే పెరుగుని తినండి. ఎల్లప్పుడూ కూడా ఆరోగ్యంగా ఉండండి.

# అతిగా మొబైల్ వాడుతున్నారా?



అయితే క్యాన్సర్ ముప్పు తప్పదని హెచ్చరిస్తున్నారు నిపుణులు. ఈ రోజుల్లో ప్రజలు రోజంతా మొబైల్ లేదా ల్యాప్‌టాప్‌పై నిమగ్నమై ఉంటున్నారు. మొబైల్ వ్యసనం కాలక్రమేణా మన సంతోషాన్ని దూరం చేస్తుంది. అయితే మొబైల్ ఎక్కువగా వాడటం ఆరోగ్యానికి మంచిది కాదంటున్నారు నిపుణులు. ఎక్కువసేపు మొబైల్‌ని ఉపయోగించడం వల్ల ఫోన్ నుంచీ రేడియో ఫ్రీక్వెన్సీ ఎనర్జీ వెలువడుతుంది. ఇది ఆరోగ్యానికి హానికరం. ఎక్కువ మొబైల్స్ వాడటం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశాలు కూడా ఎక్కువగా ఉన్నాయని పలు అధ్యయనాల్లో తేలింది. అలాగే ఒత్తిడి, ఆందోళన వంటి మానసిక సమస్యలను ఎదుర్కొంటున్నారు. అటువంటి పరిస్థితిలో ఎక్కువ ఒత్తిడికి గురవ్వడం క్యాన్సర్ అవకాశాలను పెంచుతుంది.ఎక్కువ ఒత్తిడికి లోనయ్యే వారి రక్తపోటు పెరుగుతుంది, గుండె వేగంగా కొట్టుకుంటుంది. రక్తంలో చక్కెర స్థాయి కూడా పెరుగుతుంది. ఇది క్యాన్సర్ ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. ధూమపానం, మద్యం తాగడం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశాలు పెరుగుతాయి. రోజంతా ఎక్కువ సేపు కూర్చోవడం ద్వారా క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెప్తున్నారు.

# కిడ్నీ స్టోన్స్ కి ఈ రసాలతో చెక్ పెట్టొచ్చు!



ఒక వ్యక్తి కిడ్నీల్లో రాళ్లు ఏర్పడినప్పుడు.. ఆ బాధితుడు చాలా బాధాకరమైన పరిస్థితిని ఎదుర్కోవలసి ఉంటుంది. కిడ్నీల్లో రాళ్ల సమస్యతో బాధపడుతున్న వారు మంచి డైట్ ప్లాన్‌ను ఫాలో కావడం మంచిదని.. దీంతో సమస్యలను అధిగమించవచ్చని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. కిడ్నీలో రాళ్ల సమస్య కనుక ఉంటే.. కొన్ని రసాల సహాయంతో ఈ సమస్యకు ఫుల్ గా చెక్ పెట్టవచ్చు. ఇక ఎలాంటి రసాలు (జ్యూస్‌లు) కిడ్నీల్లో రాళ్ల సమస్యను దూరం చేస్తాయి. వాటిని ఎలా తయారు చేసుకోవాలి అనే ఈ విషయాల గురించి మనం ఇప్పుడు తెలుసుకుందాం..మీరు కిడ్నీల్లో రాళ్లతో బాగా ఇబ్బంది పడుతుంటే.. ఇక ఈ 3 రకాల రసాలను మీ ఆహారంలో చేర్చుకోవచ్చు. వీటితో నొప్పితో సహా అనేక సమస్యల నుంచి మంచి ఉపశమనం అనేది పొందవచ్చు.ఇక కిడ్నీల్లో రాళ్లను తొలగించడంలో టమాటో రసం చాలా బాగా ఉపయోగపడుతుంది. రెండు టమోటాలు తీసుకొని శుభ్రంగా కడిగి వాటిని మెత్తగా చేయాలి. ఈ జ్యూస్‌లో ఉప్పు ఇంకా అలాగే ఎండుమిరియాల పొడి కలుపుకుని తాగాలి. కావాలంటే ఎక్కువగా తయారు చేసుకొని ఈ మిశ్రమాన్ని ఫ్రిజ్‌లో ఉంచి ఆ తర్వాత జ్యూస్ రూపంలో తాగవచ్చు.అలాగే నిమ్మకాయలో ఎక్కువ మొత్తంలో సిట్రిక్ యాసిడ్ అనేది ఉంటుంది. కిడ్నీ స్టోన్ సమస్యతో బాగా బాధపడుతున్న వారు నిమ్మరసం గనుక తీసుకుంటే.. ఈ సమస్యను చాలా ఈజీగా అధిగమించవచ్చు. ఇక పెరుగును ఒక గిన్నెలో తీసుకుని అందులో ఒక చెంచా నిమ్మరసంని వేసి.. దాని రుచికి తగినట్లుగా ఉప్పు వేసి బాగా కలపాలి. ఇక ఆ తర్వాత తినడం వల్ల కిడ్నీల్లో రాళ్ల సమస్య నుంచి మంచి ఉపశమనం అనేది మీరు పొందవచ్చు.ఇంకా కిడ్నీల్లో రాళ్ల సమస్యను పూర్తిగా దూరం చేయడంలో తులసితో చేసిన రసం చాలా బాగా ఉపయోగపడుతుంది. కొన్ని తులసి ఆకుల రసాన్ని తీసి ఇక దానికి ఒక చెంచా తేనె ను కలిపి తాగాలి. ఉదయం ఇంకా అలాగే సాయంత్రం వేళల్లో ఈ మిశ్రమాన్ని తాగడం వల్ల కిడ్నీల్లో రాళ్ల సమస్యల నుంచి మంచి ఉపశమనం అనేది మీరు పొందవచ్చు.

# ఎక్కువసేపు ఏసీలో ఉంటున్నారా..!



పెరుగుతున్న వేడి ప్రభావం వల్ల ప్రతి ఒక్కరు చెమట నుంచి ఉపశమనం పొందడానికి ఎక్కువగా ఏసీని ఉపయోగించుకుంటూ ఉంటారు. అయితే ప్రస్తుతం మనిషికి ఈ ఏసి అనేది చాలా వ్యసనంగా మారిపోతోంది. ఇల్లు ,ఆఫీస్ ,కార్ ఇలా ప్రతి ఒక్క చోట ఎయిర్ కండిషన్ ని ఉపయోగించుకుంటున్నారు. ప్రస్తుతం ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెల్సియస్ చేరడంతో ప్రజలు ఏసీ లేకుండా కొద్దిసేపు కూడా ఉండలేకపోతున్నారు అని చెప్పవచ్చు. అయితే ఈ ఎయిర్ కండిషన్ వ్యసనం మన శరీరాన్ని చాలా దారుణంగా ప్రభావితం చేస్తుందట.

1).ఎక్కువసేపు ఏసీలో ఉండటంవల్ల.. ముక్కు , గొంతు సంబంధిత వ్యాధులు వస్తాయట. అంతేకాకుండా శ్వాసకోస సమస్యలను ఎదుర్కోవాల్సి కూడా ఉంటుంది.


2).ఆస్తమా అలర్జీలతో బాధపడేవారు ఎక్కువగా ఏసి ఉపయోగించుకోవడం చాలా ప్రమాదకరం. అయితే కాలుష్యాన్ని నివారించేందుకు తరచుగా ప్రతి ఒక్కరు ఇంట్లో ఏసీని ఉపయోగించుకుంటున్నారు కాని ఏసి శుభ్రం చేయకపోతే ఆస్తమా , అలర్జీ తో బాధపడే వారికి ఇబ్బందులు వస్తాయట.

3).ఎక్కువగా ఏసీ కింద ఉండడం వల్ల మొక్కలు పొడిబారిపోయి శ్లేష్మ పొరల సమస్య వస్తుందట.

4).గది ఉష్ణోగ్రత తో పోలిస్తే ఏసీలో నివారించలేని వారిలో డీహైడ్రేషన్ సమస్య చాలా ఎక్కువగా కనిపిస్తోందట.

5). ఈ ఏసి వల్ల వచ్చే డీహైడ్రేషన్ సమస్య వల్ల తలనొప్పి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందట. ఏసీ లో ఉండి వెంటనే ఎండలోకి వెళితే చాలా మందికి తలనొప్పి సమస్యలు వస్తున్నాయని వైద్యులు తెలియజేస్తున్నారు. 6). కళ్ళు పొడిబారడం: మీలో ఎవరికైనా సరే కళ్ళు పొడిబారడం వంటి సమస్యలు ఉంటే ఎక్కువ సేపు ఏసీలో ఉండటం మంచిది కాదు. ఇక కళ్ళల్లో దురద ,అసౌకర్యం వంటి సమస్యలు ఎక్కువ అవుతాయి. ముఖ్యంగా డ్రై ఐస్ సిండ్రోమ్ సమస్యతో బాధపడే వారు అసలు ఏసీలో ఉండకూడదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇక అంతే కాదు పొడిచర్మం ఉన్నవారు కూడా ఏసి కింద ఎక్కువసేపు ఉండక పోవడమే మంచిది.

# కడుపు నొప్పి అధికంగా బాధిస్తోందా..?



వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్నప్పుడు కడుపు నొప్పి సమస్య రావడం కామన్.. అంతేకాదు తినే తిండిలో కూడా ఏదైనా కల్తీ అయితే కచ్చితంగా కడుపునొప్పి వస్తుంది. పిల్లలతో పాటు పెద్దలు కూడా తరచూ కడుపునొప్పి తో ఇబ్బంది పడుతున్నారు. అలాంటి వారికి ఇంటి నివారణ పద్ధతులు చాలా చక్కటి పరిష్కారాన్ని అందిస్తాయి. అక్రమ సంపాదనకు అలవాటు పడిన ఎంతో మంది వ్యక్తులు తినే ఆహారంలో కూడా కల్తీ చేస్తున్నారు. వీటివల్ల ఆరోగ్యం పాడవుతుంది. అజీర్తి , గ్యాస్ట్రిక్ సమస్యలు, సరైన ఆహారం తీసుకోకపోవడం వల్ల కూడా కడుపునొప్పి వచ్చే అవకాశం ఉంటుంది. కొన్ని సార్లు కడుపునొప్పి తీవ్రతరం అయి నీరసంగా అనిపించడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు వంటి సమస్యలకు కూడా దారి తీయవచ్చు. కడుపు నొప్పి అధికంగా ఉన్నప్పుడు అల్లం తీసుకుంటే తక్షణ ఉపశమనం కలుగుతుంది. మనకు యాంటీ ఆక్సిడెంట్ తో పాటు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉండటం వల్ల కడుపు నొప్పి నుంచి తక్షణ రిలీఫ్ కలుగుతుంది. అల్లం కు కొద్దిగా తేనె చేర్చి తీసుకోవడం వలన వాంతులు, వికారం కూడా తొలగిపోతాయి. గోరు వెచ్చగా ఉండే ఉప్పు నీరు కూడా కడుపు నొప్పిని కూడా దూరం చేయడానికి సహాయపడుతుంది.

భోజనం తిన్న వెంటనే అసిడిటీ సమస్యతో బాధపడుతుంటే అలాంటి వాళ్ళు ఒక గ్లాస్ నీటిలో ఒక టేబుల్ స్పూన్ సోంపు గింజలు వేసి రాత్రంతా నానబెట్టాలి. ఉదయాన్నే వడగట్టి ఆ నీటిని వేడి చేసుకొని తాగడం వల్ల మంచి ఫలితాలు కలుగుతాయి. రుచి కోసం ఒక టేబుల్ స్పూన్ ఉప్పు, ఒక టేబుల్ స్పూన్ తేనె కలుపుకొని తాగవచ్చు. కడుపులో నొప్పి, మంట వంటి సమస్యలు ఏర్పడితే కొద్ది మొత్తంలో బెల్లం తినడం వల్ల కూడా కడుపు నొప్పి తగ్గుతుంది. ఆహారాన్ని జీర్ణం చేసే ఎంజైములు విడుదల అవడం వల్ల కడుపులో మంట సమస్య కూడా తగ్గిపోతుంది. కడుపు నొప్పి తో ఇబ్బంది పడుతుంటే ఇలాంటి చిట్కాలు పాటించవచ్చు.

# గుల్కండ్.. ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలుసా?



గుల్కండ్ అనేది చాలా రుచికరమైన ఆయుర్వేద టానిక్. మనలో చాలా మంది కూడా ఆహారం తిన్న తర్వాత కొన్ని భారతీయ మసాలా దినుసులు తీసుకుంటారు. వాటిలో ఒకటి పాన్ అని చెప్పాలి. ఇక గుల్కండ్ ని తరచుగా పాన్‌తో పాటు ఇస్తుంటారు. గుల్కండ్‌ను పాన్‌లో తీసుకోవడం వల్ల పాన్ రుచి బాగా పెరుగుతుంది. పాన్‌లోని గుల్కండ్ చాలా సువాసనగా ఉంటుంది. ఇది నోటికి మంచి సువాసనను తెస్తుంది. తమలపాకుతో కలిపి దీన్ని తింటే దాని వాసన చుట్టుపక్కల సువాసనను వ్యాపింపజేయడమే కాకుండా నోటి దుర్వాసనను కూడా దూరం చేస్తుంది.ఇది కాల్షియం ఇంకా అలాగే యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇవి శరీరంలోని పిట్ట దోషాలను సరిచేయడంలో చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. ఆయుర్వేదం ప్రకారం, గుల్కండ్ వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.గుల్కండ్ తీసుకోవడం వల్ల అసిడిటీ, గ్యాస్ట్రిక్, అజీర్ణం ఇంకా అలాగే అల్సర్ వ్యాధులు నయమవుతాయి, ఇది చర్మానికి కూడా చాలా మేలుని చేస్తుంది.కొంతమందికి జలుబు చేసి తరచుగా ముక్కు కారటం ఉంటుంది, అలాంటి వారు గుల్కండ్ తింటే వారి కి ముక్కు కారడం ఆగిపోతుంది.వేసవిలో గుల్కండ్ తీసుకోవడం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇది శరీరాన్ని అధిక వేడి నుండి రక్షించే చల్లని ప్రభావాన్ని కలిగి ఉంటుంది.మొటిమలు, పొక్కులు, ముడతలు ఇంకా అలాగే గోళ్ల మొటిమలతో ఇబ్బంది ఉన్నవారు గుల్కండ్ ని తప్పనిసరిగా తీసుకోవాలి.ఇక శక్తిని పెంచే గుల్కండ్లో యాంటీఆక్సిడెంట్లు తగినంత పరిమాణంలో లభిస్తాయి.గుల్కండ్‌ను క్రమం తప్పకుండా తీసుకుంటే అల్సర్, మలబద్ధకం ఇంకా అలాగే ఛాతీలో మంటలు నయమవుతాయి.వేసవిలో గుల్కండ్ తీసుకోవడం వల్ల సన్ స్ట్రోక్ ముప్పు అనేది చాలా వరకు తగ్గుతుంది, అంతే కాకుండా ముక్కు నుండి రక్తం కారడం లాంటి సమస్య కూడా దూరమవుతుంది.గుల్కండ్ తింటే కళ్లు తిరగడం కూడా మానుతుంది.పీరియడ్స్ సమయంలో అధిక రక్తస్రావాన్ని తగ్గించడంలో కూడా ఈ గుల్కండ్ సహాయపడుతుంది.గుల్కండ్ రక్తహీనతను కూడా తొలగిస్తుంది, ఇది రక్తాన్ని బాగా శుద్ధి చేస్తుంది.అలాగే గుల్కండ్ జీవక్రియను మెరుగుపరుస్తుంది.కాబట్టి ఆరోగ్యానికి మేలు చేసే ఈ గుల్కండ్ ని మీరు కూడా తీసుకోవడం అలవాటు చేసుకోండి.ఎల్లప్పుడూ కూడా ఆరోగ్యంగా ఉండండి.

# ఈ ధాన్యాలతో లాభాలు ఎన్నో..?



చాలామంది మహమ్మారి వచ్చిన తర్వాత ఆరోగ్యం పట్ల ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు.. ముఖ్యంగా ఆరోగ్యంగా ఉండాలంటే ఏం తినాలి .. ఎంత తినాలి.. ఏమి తినడం వల్ల ఎలాంటి ప్రయోజనం కలుగుతుంది వంటి వాటిని పరిశీలించి మరి ఆరోగ్యాన్ని సంరక్షించుకుంటున్నారు.

చాలామంది హెల్తీ డైట్ వైపు ఆసక్తి చూపిస్తూ ఉండడం గమనార్హం. చిరుధాన్యాలు తీసుకోవాలని చెబుతున్నారు. ఇలా తీసుకోవడం వల్ల మనకు ఎన్నో రకాల ఆరోగ్యప్రయోజనాలు కూడా కలుగుతాయి.

జొన్నలు:మనకు కాల్షియం, ప్రోటీన్, పీచుపదార్థాలు పుష్కలంగా లభిస్తాయి. ఇవి గుండెజబ్బుల్ని దూరం చేయడంతో పాటు నరాల బలహీనత, మానసిక రుగ్మత , నోటి పుండ్లు వంటి సమస్యల నుంచి కాపాడుతాయి. కాబట్టి జొన్నలతో తయారు చేసిన వంటకాలను ఎక్కువగా తీసుకోవాలి.సబ్జా గింజలు:సబ్జా గింజలు నానబెట్టిన ఆ నీటిని తాగడం వల్ల దాహం తీర్చడమే కాదు జ్వరం, తలనొప్పి ,దగ్గు , ఆస్తమా వంటి సమస్యలు కూడా దూరమవుతాయి. శరీరంలోని కొవ్వును తగ్గించడంలో .. అజీర్తి సమస్యను దూరం చేయడంలో చక్కగా పనిచేస్తాయి. సబ్జా గింజలు లో మనకు ఇనుము, మాంసకృత్తులు, కొవ్వుపదార్థాలు క్యాల్షియం, పాస్ఫరస్, రైబోఫ్లేవిన్ వంటి పదార్థాలు పుష్కలంగా లభిస్తాయి.

కొర్రలు : ఊబకాయంతో బాధపడేవారు అలాగే డయాబెటిస్ తో బాధపడే వారికి కూడా కొర్రలు మంచి ఔషధంగా చెప్పవచ్చు. దీని వల్ల ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి .ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల కారణంగా బరువు తగ్గడమే కాదు.. రక్తస్రావం, కీళ్లవాతం, గుండె సమస్యలు కూడా దూరమవుతాయి.సాములు: వీటిలో ప్రోటీన్లు , ఫైబర్, మినరల్స్, కాల్షియం అధికంగా ఉండటం వల్ల శరీరానికి కావాల్సిన అదనపు శక్తి లభిస్తుంది. మైగ్రేన్ సమస్య దూరమవుతుంది.రాగులు:బి కాంప్లెక్స్ అధికం గా ఉండే వీటిని తినడం వల్ల మంచి ఆరోగ్యంతో పాటు ఎముకలు, నరాలు , కండరాలు బలంగా మారుతాయి. కాల్షియం అధికంగా లభించడం వల్ల పలు రోగాలు కూడా దూరమవుతాయి. వీటితోపాటు అరికెలు, అవిసేలు వంటివి తీసుకోవడం ఉత్తమం.

# మొటిమలను ఈజీగా నయం చెయ్యాలంటే ఎలా?



మొటిమలు అనేవి అతి ముఖ్యంగా యుక్తవయస్కులకు తీవ్రమైన మానసిక ఇబ్బందులను కలిగిస్తాయి. చర్మం ఏ రంగులో ఉన్నా కాని ముందుగా చేయాల్సిన అతి ముఖ్యమైన పని ఏమిటంటే దానిని స్పష్టంగా ఇంకా అలాగే చాలా శుభ్రంగా ఉంచడం.అలాగే మీరు తినేవి కూడా మీ చర్మ ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి.అందుకే పోషక విలువలున్న ఆహారాలు తీసుకుంటున్నారని నిర్ధారించుకోండి. ఇది హార్మోన్ల అసమతుల్యత, ఇన్ఫెక్షన్లు ఇంకా అలాగే సూర్యకాంతి వల్ల కలిగే సెల్యులార్ ఒత్తిడి ప్రభావాలను తగ్గించడం ద్వారా మొటిమలు ఇంకా అలాగే హైపర్పిగ్మెంటేషన్ సమస్యను నిరోధించడంలో సహాయపడుతుంది.ఇక మొటిమలను వదిలించుకోవడానికి లేదా మొటిమలను తొలగించడానికి గిల్లడం అస్సలు ప్రయత్నించవద్దు. మీరు అసలు చేత్తో మొటిమలని ఇలా గిల్లడం అనేది పూర్తిగా మానుకోవాలి ఎందుకంటే ఇది చర్మంపై నల్ల మచ్చలు కనిపించడానికి దారితీసే మంటను కూడా మీకు పెంచుతుంది. మురికి చేతులతో చర్మాన్ని అసలు తాకకుండా ప్రయత్నించండి. లేకుంటే అది మిమ్మల్ని మరింత ప్రమాదంలో పడేసి మీ చర్మాన్ని పాడు చేస్తుంది.అలాగే మీరు మొటిమలను ఈజీగా నయం చెయ్యాలంటే ఎండలో గడిపే సమయాన్ని పరిమితం చేయండి. ఇంకా ప్రత్యక్ష సూర్యకాంతిని మీరు నివారించండి. చర్మం రంగు మారడాన్ని నివారించడానికి మీరు సన్‌స్క్రీన్‌ను వాడాలి.ఇంకా అలాగే చర్మాన్ని కప్పి ఉంచే టోపీలు ఇంకా అలాగే దుస్తులను ధరించాలి. అలాగే అతినీలలోహిత కాంతి వల్ల కలిగే నష్టాన్ని తగ్గించడానికి మీరు మాయిశ్చరైజింగ్ క్రీమ్‌లను కూడా ఉపయోగించవచ్చు.ఇక సహజ ఉత్పత్తులు అనేవి చర్మం చీకటి ప్రాంతాలను కాంతివంతం చేయడానికి సాధ్యపడతాయి. మల్బరీ సారం నూనె, గ్రీన్ టీ, పసుపు ఇంకా అలాగే సోయాబీన్ సారం చర్మ పరిస్థితిని మెరుగుపరచడంలో ఇంకా అలాగే హైపర్పిగ్మెంటేషన్ రూపాన్ని తగ్గించడంలో బాగా సహాయపడతాయని కొన్ని ఆధారాలు కూడా సూచిస్తున్నాయి. ఇక ఈ విషయాలన్నీ కూడా జాగ్రత్తగా చూసుకుంటే కొంతవరకైనా మీకు మంచి పరిష్కారం దొరుకుతుంది.

# మీ దంతాలను నాశనం చేసే 10 ఆశ్చర్యకరమైన విషయాలు



హైదరాబాద్ , (ఎ.ఎం.ఎస్): ఈరోజుల్లో దంతవైద్యుల ఫీజులు అమాంతం పెరిగిపోవడానికి ఒకరకంగా మనమే కారణం, దీనికి వారిని నిందించలేము. మీ దంతాలను సహజసిద్ధమైన పద్ధతులతో కాపాడుకొనుట ద్వారా దంత వైద్యులను చీటికి మాటికీ సంప్రదించనవసరం లేకుండా చేస్తుంది. దంతక్షయానికి గురిచేసే కొన్ని ఆహారాలను పానీయాలను నిరోధించడం ద్వారా మీ జాగ్రత్త అనేది ప్రారంభమవుతుంది. హాని కలిగించే ఈ రెండు ప్రధాన అంశాలే కాకుండా, మీ దంతాలను నాశనం చేసే అనేక ఇతరములైన విషయాలు కూడా ఉన్నాయి. చాలాకాలంగా నిపుణులు చెప్తున్న వివరాల ప్రకారం, దంత క్షయానికి మొదటి కారణం పళ్ళను సరిగ్గా తోమకపోవడమే. కఠినమైన బ్రష్షుల వినియోగం ద్వారా లేక పళ్ళను ఎక్కువ రాపిడికి గురిచేసేలా తోమడం మూలంగా చిగుర్లు రక్తస్రావానికి గురవ్వడమే కాకుండా అనేకములైన నోటివ్యాధులు వచ్చే అవకాశం కూడా ఉంది. ఈ తప్పులను సవరించుకొనుట ద్వారా దంత వైద్యులను సంప్రదించే అవసరాలు తగ్గుతాయి అని నిపుణులు చెప్తున్నారు. మీ దంతాలను నాశనం చేసే 10 ఆశ్చర్యకరమైన విషయాలు టూత్ పిక్స్ వాడడం: చాలామందికి పళ్ళ మధ్య వ్యర్థాలను తొలగించుకోవడానికి , మరియు వ్యాపకంలా టూత్ పిక్ ని వినియోగించే అలవాటు ఉంటుంది. పైగా ఇవి రకరకాల రూపాల్లో, ఫ్లేవర్లలో కూడా లభిస్తుంటాయి. కాని వీటిని అధికంగా వాడడం వలన చిగుర్లు దెబ్బతినడం మరియు పళ్ళ మీద ఉన్న ఎనామిల్ గం అరిగిపోవడం వంటివి జరుగుతాయి. తద్వారా దంతక్షయానికి గురవుతారు. మన చేతులారా మనకి మనమే తెచ్చుకునే సమస్యలలో ఇది ఒకటి. టశ్రీనీబబతినిణభోజనం చేసిన తర్వాత సన్నటి నైలాన్ లేదా టెఫ్లాన్ దారంతో పళ్ళ మధ్యలో టశ్రీనీబబతినిణ చెయ్యడం ద్వారా, టూత్ బ్రష్ వెళ్ళలేని ప్రదేశాలు సైతం శుభ్రం చేసుకోవచ్చు. ఈ అలవాటు మీకు లేనట్లయితే తక్షణమే ఈ అలవాటు చేసుకోండి. మీ నాలికని సుద్ధి చెయ్యడానికి నాలికను శుభ్రం చేసే క్లీనర్స్ (బినీనిణబీవ ఇశ్రీవజీనివతీ) ని ఉపయోగించడం చాలా ముఖ్యం. మీరు ఈ పని చేయనట్లయితే అది నోటి దుర్వాసనకి కూడా కారణం అవ్వొచ్చు. మరియు రోజుకి ఒక్కసారే నాలికని శుభ్రం చేసుకునే వారు ఉంటారు, కాని కనీసం 2 ,3 సార్లయినా నాలిక శుభ్రం చెయ్యాలని డాక్టర్లు చెబుతుంటారు. ఎంచుకునే క్లీనర్లు కూడా సున్నితంగా ఉండేలా చూసుకోవాలి మరియు సున్నితంగా క్లీన్ చేసుకోవాలి. లేనిచో నాలిక గాయాల పాలయ్యే అవకాశం ఉంది పుక్కిలించుట అన్నిటికన్నా ముందుచాలామంది అన్నం తిన్న తర్వాత నోరు పుక్కిలించడం వంటివి చెయ్యరు , దీనికారణాన ఎన్నో రకాల క్రిములు నోటిలో చేరి అనేక సమస్యలకు తావిస్తుంది. కావున ఏం తిన్నా కూడా, ఎప్పటికప్పుడు నోరు పుక్కిలించడం చేస్తుండాలి. ఈవిధంగా రిన్సింగ్ మరియు పుక్కిలించడం అలవాటుగా చేయడం ద్వారా దంత క్షయం రాకుండా మరియు పళ్ళు పుచ్చిపోకుండా కాపాడుకోవచ్చు. పళ్ళు పుచ్చిపోవడం(కావిటీస్)ఈరోజుల్లో పళ్ళు పుచ్చడం అనేది సాధారణమైపోయిన, భయం అవసరంలేని సమస్య. మీ దంతాలకు ఒక రంధ్రం ఏర్పడి, క్రిములు చేరి నొప్పితో భాదిస్తుంటే, విస్మరించకుండా డాక్టరుని సంప్రదించడం మంచిది. దంత వైద్యుడు, ఆ పుచ్చుని శుభ్రం చేసి, వేరే ప్రాంతాలకు విస్తరించకుండా చేసి, ఆ రంధ్రాన్ని పూడ్చుతారు(రూట్ కెనాల్ ట్రీట్మెంట్). తద్వారా ఉపశమనం లభిస్తుంది. మీరు తీసుకునే జాగ్రత్తపైనే మీ పళ్ళ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. దంత వైద్యుని సంప్రదించుటముందు చెప్పినట్లు దంతవైద్యుని సంప్రదించుట ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. అయినప్పటికీ ప్రతి 6 నెలలకు ఒకసారి దంత వైద్యుని సంప్రదించుట మంచిది. తద్వారా పళ్ళకు సంబంధించిన సమస్యలు తెలుసుకోవడం ద్వారా, ఒక వేళ సమస్య ఉంటే తీవ్రతరం కాకుండా కాపాడుకోవచ్చు. చాలామంది పళ్ళు తెల్లగా రావాలన్న ఆలోచనతో ప్రకటనలను చూసి టూత్ బ్రష్, టూత్ పేస్ట్ ఎంపిక చేసుకోవడం చేస్తుంటారు. వీటిలో పంటిపై ఉన్న ఎనామిల్ ని నాశనం చేసేవే ఎక్కువ, పైగా ఇవి దీర్ఘకాలిక నష్టాన్ని కలిగిస్తుంది. ఎక్కువమంది తెలియకుండా చేసే తప్పిదం ఇది. టూత్ పేస్ట్, టూత్ బ్రష్ ఎంపికలో కూడా దంత వైద్యుని సూచనలు ముఖ్యం. మంచి టూత్ బ్రష్ ను ఎన్నుకోండిమీ టూత్ బ్రష్ నందు తల పెద్దదిగా, (ముళ్ళు) పొడవుగా ముందుకు వచ్చి ఉన్నాయా. అయితే తక్షణమే మీరు ఆ టూత్ బ్రష్ ని పడెయ్యండి. టూత్ బ్రష్ ఎప్పుడూ తల చిన్నదిగా ఉండేలా, సున్నితమైన ఎ ను కలిగి ఉండేలా తీసుకోవాలి. రాత్రి భోజనం తర్వాత బ్రష్ చేస్తున్నారాచాలామంది రాత్రి భోజనం తర్వాత బ్రష్ చేయడానికి ఇష్టపడరు. కాని బ్రష్ చేయకపోవడం వలన దంతాలపై ఆహారపదార్థాలు పేరుకుని పోయి నోటిలో క్రిముల సంఖ్య పెరగడంతో పాటు పళ్ళలో ఇరుక్కున్న ఆహారంలోని చక్కర నిల్వలను చక్కర ఆమ్లాలుగా మారేలా చేస్తుంది అని నిపుణులు చెప్తున్నారు. ఈ చక్కర ఆమ్లాలు దంతాల ఎనామిల్ పై దాడి చెయ్యడం మూలంగా తెలుపు రంగు పళ్ళు, లేత పసుపుపచ్చ రంగులోకి మారే అవకాశాలు ఉన్నాయి.' కావున రాత్రి వేళ భోజనం అయ్యాక బ్రష్ చెయ్యడం తప్పనిసరి. అయ్యో మీకు తెలుసాఒక టాయిలెట్ ఫ్లష్ 10 అడుగుల దూరం లోని మీ టూత్ బ్రష్ పై బాక్టీరియా పెరిగేలా చెయ్యగలదని మీకు తెలుసా. ఇది మీ దంతాలను నాశనంచేసే నమ్మశక్యంకాని విషయాలలో ఒకటి. కావున మీ బాత్రూమ్ వెలుపల మీ బ్రష్ను ఉంచడం ఉత్తమం, లేదా టాయిలెట్ మూతతో మూసివేసి ఫ్లష్ చెయ్యడం సూచింపదగినది.

# వేసవిలో పెరుగు తింటే ఎంతో ఉపశమనం.!



హైదరాబాద్ , (ఎ.ఎం.ఎస్): వేసవి వచ్చిందంటే చాలు.. చాలా మంది తమ శరీరాలను కూల్ చేసుకునే పద్ధతుల గురించి ఆలోచిస్తుంటారు. అయితే ముఖ్యంగా చాలా మంది వేసవిలో ఆసక్తిగా తీసుకునే ఆహారం పెరుగు. దీన్ని ఈ సీజన్‌లో రోజూ 200 గ్రాముల వరకు ప్రతి ఒక్కరు తినాలి. మలబద్ధకం ఏర్పడడం లేదంటే నీళ్ల విరేచనాలు అవడం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలకు చెక్ పెడుతుంది. పెరుగు వల్ల శరీర రోగ నిరోధక వ్యవస్థ పటిష్టమవుతుంది. వేసవిలో డయేరియా బారిన పడేవాళ్లు పెరుగు తింటే ఈ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు.

# టమోటో రైస్ రిసిపి



హైదరాబాద్ , (ఎ.ఎం.ఎస్): టమోటో రైస్ రిసిపి. ఇది ఒక ట్రెడిషినల్ రిసిపి . ముఖ్యంగా సౌంత్ ఇండియన్ వంటకాల్లో టమోటో రైస్ ఒకటి. దీన్ని రెగ్యులర్ మీల్స్ గా తయారుచేసుకుంటారు. చాలా సింపుల్ గా , సులభంగా, తగిన మసాలాలు జోడించి మంచి ఫ్లేవర్డ్ రైస్ లా తయారుచేసుకుంటారు. అందుకు బియ్యం, టమోటోలు, కొన్ని పోపు దినుసులు ఉపయోగిస్తారు. టమోటో రైస్ వివిధ రకాల ఫ్లేవర్ తో తయారుచేసుకుంటారు. పులుపైన రుచిని కలిగి ఉంటుంది. డ్రై మసాలాలతో తయారుచేయడం వల్ల మరింత రుచి, వాసన ఉంటుంది. ఈ టమోటో రైస్ రిసిపిని ఇంట్లో తయారుచేయడం చాలా సులభం. ఈ రైస్ లంచ్ బాక్స్ లకు కూడా బాగుంటుందిజటమోటో రైస్ సౌత్ ఇండియన్ స్పెషల్ రైస్. సహజంగా ఈ రైస్ ను పండగల సమయాల్లో కూడా సింపుల్ గా , సులభంగా అవుతుందని చేసేస్తుంటారు. టమోటో రైస్ కు కాంబినేషన్ గా పపాడ్స్, రైతా వంటివి సైడ్ డిష్ గా తయారుచేసుకుంటారు. టమోటో రైస్ సింపుల్ గా రుచికరమైనది మాత్రమే కాదు, ఒక సారి టేస్ట్ చూస్తే మళ్ళీ మళ్ళీ తినాలనే కోరికను మీలో కలిగిస్తుంది. మీరు కూడా ఈ రుచికరమైన రైస్ రిసిపిని ట్రై చేయాలనుకుంటున్నారా? అయితే ఈ వీడియో చూసి ఎలా తయారుచేయాలో తెలుసుకోండి. అలాగే స్టెప్ బై స్టెప్ తయారీ విధానం కూడా ఫోటోలతో సహా ఫాలో అవ్వొచ్చు. స్టెప్ బై స్టెప్ - టామోటా రైస్ ఎలా తయారు చేయాలి1. కుక్కర్లో బియ్యాన్ని తీసుకోండి. 2. సరిపడా నీరు మరియు ఉప్పు 2 టీస్పూన్లు వేయాలి. 3. తర్వాత మూత పెట్టి, 2 విజిల్స్ వచ్చే వరకూ ఉడికించుకోవాలి. 4. మిక్సిర్ జార్ అల్లం, వెల్లుల్లి వేసి పేస్ట్ చేసుకోవాలి. 5. తర్వాత జీడిపప్పును వేయాలి. 6. అలాగే ఏలకులు మరియు దాల్చిన చెక్క కూడా వేయాలి. 7. ఇంకా అదే జార్ లో 4 లవంగాలు మరియు 2 టమోటాలు(కట్ చేసినవి)వేసి మొత్తం మిశ్రమాన్ని మెత్తగా పేస్ట్ చేసుకోవాలి. 8. మొత్తం మిశ్రమం మెత్తగా పేస్ట్ చేసి పక్కన పెట్టుకోవాలి. 9. వేడిచేసిన పాన్లో నూనె వేయండి. 10. తర్వాత 2 లవంగాలు మరియు దాల్చిన చెక్కను వేయాలి. 11. స్టార్ సోంపు మరియు కల్పాసి మసాలా దినుసును కూడా వేయాలి. 12. ఏలకులు మరియు ఉల్లిపాయ ముక్కలు కూడా వేసి బాగా వేపుకోవాలి. 13. అలాగే సన్నగా తరిగిన పచ్చిమిర్చి,పుదీనా ఆకులు కూడా వేసి వేగించాలి. 14. తర్వాత టమోటో ముక్కల కూడా వేసి మొత్తం మిశ్రమాన్ని కలుపుతూ వేగించుకోవాలి. 15. ఇప్పుడు ఉప్పు వేసి మరో 2 నిముషాలు వేయించాలి. 16. ఇప్పుడు పాన్ లో ముందుగా మిక్సీ జార్ లో పేస్ట్ చేసి పెట్టుకున్న పేస్ట్ ను వేసి కలపాలి. 17. మొత్తం మిశ్రమాన్ని 5 నిముషాలు వేగించాలి, పచ్చివాసన పోయే వరకూ వేగించుకోవాలి. 18. అందులోనే కొంచెం సాంబార్ పొడిని కలిపి, 2 నిమిషాలు ఉడికించాలి. 19. తర్వాత వండిన అన్నం వేసి బాగా కలపాలి. 20. అంతే టమోటో రైస్ రెడీ మరో గిన్నెలోకి మార్చుకుని వేడి వేడిగా సర్వ్ చేయాలి.

# టమోటా రసం ఎలా తయారుచేయాలి:



హైదరాబాద్ , (ఎ.ఎం.ఎస్): రసం అనేది చాలా కుటుంబాలలో రోజువారీగా తయారుచేసే సాంప్రదాయ దక్షిణ భారతీయ ఆహారంగా చెప్పవచ్చు. రసం ఒక స్పైసి మరియు పుల్లని సూప్. వేడి అన్నంలో కలుపుకొని తింటారు. టమోటా రసం అనేది టమోటా మరియు భారతీయ మసాలా దినుసులతో కలిపి సుగంధ సూప్ గా తయారుచేస్తారు. దీనిని అందరు తినవచ్చు. సాధారణంగా అనారోగ్యంతో ఉన్న పిల్లలు మరియు పెద్దవారికి రసంతో భోజనం పెడతారు. ఈ రెసిపీలో పప్పుధాన్యాలు ఏమి ఉండవు. ఏది ఏమైనా రసం చిక్కదనం కోసం ఉడికించిన కందిపప్పును కలపవచ్చు. నిమ్మరసం, మిరియాలు రసం, ఉలవలు రసం వంటి అనేక రకాల రసాలను ˇయారుచేయవచ్చు. టమోటో రసం అనేది సాధారణంగా తయారుచేస్తారు. రసం చాలా సులభంగా తయారుచేసే ఆరోగ్యకరమైన మరియు రుచికరమైన దక్షిణ భారతీయ వంటకం. ఇక్కడ టమోటా రసం ఎలా తయారు చేయాలో వీడియో రెసిపీ ఉంది. అలాగే, రసమును ఎలా తయారుచేయాలో వివరణాత్మక స్టెప్ బై స్టెప్ విధానంలో చూసి అనుసరించండి. రసం వీడియో రెసిపీస్టెప్ బై స్టెప్ - రసం ఎలా తయారుచేయాలి1. టమోటాలు తీసుకోని టమోటా పై భాగంలో కట్ చేయాలి. 2. టమోటాకు మూడు నిలువు గాట్లు పెట్టాలి. 3. టమోటాలను హెవీ హీటెడ్ పాన్ లో వేయాలి. 4. దానిలో నీరు పోసి 15 నిమిషాల పాటు మృదువుగా మారే వరకు ఉడికించాలి. 5. టమోటాలను బౌల్ లోకి తీసుకోవాలి. పాన్ లో నీటిని తరవాత ఉపయోగించాలి. 6. టమోటాలను 5 నిమిషాల పాటు చల్లారనివ్వాలి. 7. టమోటాల తొక్క తీసేసి కొంచెం మాష్ చేసి పక్కన పెట్టాలి. 8. సనికిలిలో వెల్లుల్లి వేయాలి. 9. దానిలో ఒక స్పూన్ మిరియాలు మరియు ఒక స్పూన్ జీలకర్ర వేయాలి. 10. రోకలితో కచ్చా పచ్చాగా నూరాలి. 11. పాన్ లో నీటిని రెండు నిమిషాల పాటు వేడి చేయాలి. 12. దానిలో టమోటా గుజ్జు మరియు నూరిన వెల్లుల్లి పేస్ట్ వేయాలి. 13. ఉప్పు మరియు చింతపండు వేసి 8 నుంచి 10 నిమిషాల పాటు ఉడికించాలి. 14. రసం పొడి కలపాలి. 15. రసంను బౌల్ లోకి తీసుకోవాలి. 16. తాలింపు పాన్ పొయ్యి మీద పెట్టి ఒక స్పూన్ నూనె వేయాలి. 17. దానిలో ఆవాలు మరియు ఒక స్పూన్ జీలకర్ర వేయాలి. 18. ఆ తర్వాత ఇంగువ,కరివేపాకు వేయాలి. 19. బాగా వేగనివ్వాలి. 0. వేగిన తాలింపును రసంలో పోయాలి. 21. తరిగిన కొత్తిమీర కలపాలి. 22. నెయ్యి కలపాలి. 23. ఒక బౌల్ లోకి రసంను తీసుకోని అన్నంలోకి సర్వ్ చేయాలి.

# పన్నీర్ నగ్గెట్ 'స్ రిసిపి తయారీ విధానం



హైదరాబాద్ , (ఎ.ఎం.ఎస్): పేరు వినగానే నోరూరట్లేదూ? పన్నీర్ భారతీయులకి చాలా ఇష్టమైన ఆహార పదార్థం అందుకే దాదాపు ప్రతి భారతీయ వంటిట్లో కన్పిస్తుంది. ఇందులో ప్రొటీన్ ఎక్కువగా ఉండి క్యాలరీలు తక్కువగా ఉంటాయి! అందుకని, మీరు దాని రుచి మరియు పోషక విలువలు రెండిటితో లాభపడతారు. పన్నీర్ కి సంబంధించి మంచి విషయం ఏంటంటే అది మనం ఏ వంటక పద్ధతికి జతచేసినా దానిలో ఇమిడిపోతుంది. ఈ రెసిపిలో, పన్నీర్ నగ్గెట్'స్ చేయటం ఎంత సులభమో తెలుసుకుందాం. శాకాహారులు నగ్గెట్'స్ ఎంజాయ్ చేయరాదని ఎవరన్నారు? ఇప్పుడు మనకి ప్రత్యామ్నాయం కూడా దొరికింది - పన్నీర్ నగ్గెట్'స్ తో. దీన్ని ఎటువంటి బాధా లేకుండా హాయిగా ఆరగించవచ్చు. పన్నీర్ నగ్గెట్'స్ ఎలా తయారుచేయాలో తెలుసుకోటానికి వీడియో మరియు స్టెప్ బై స్టెప్ తయారీ విధానం, చిత్రాలతో చూసి తెలుసుకోండి. 1.ఒక పెద్ద గిన్నె తీసుకుని, అల్లం, వెల్లుల్లి పేస్టును దానిలో వేయండి. 2.ఒక చెంచా ఎర్రకారం వేయండి. 3.అరచెంచా మిరియాల పొడి, రుచికి ఉప్పును వేయండి. 4.ఇప్పుడు 1 కప్పు తరిగిన కొత్తిమీరను వేసి, నిమ్మరసం పిండండి. 5.బాగా కలిపి తరిగిన పన్నీర్ ముక్కలు వేయండి. 6.మిశ్రమం మొత్తం బాగా కలిసేట్టు 30 నిమిషాలు అలా నాననివ్వండి. 7.నాలుగు బ్రెడ్ ముక్కలను తీసి మిక్సీలో క్రంబ్స్ లాగా ముక్కలు చేయండి. 8.ఈ బ్రెడ్ క్రంబ్స్ ను వేడిచేసిన నూనె ఉన్న పెనంలో వేయండి. 9.3నుంచి 4 నిమిషాలు తక్కువ మంటపై ఉంచి, బంగారు గోధుమ రంగులోకి వచ్చేదాకా కలపండి. 10. ప్లేట్లోకి తీసుకుని, మాములు గది ఉష్ణోగ్రతలోనే చల్లబడనివ్వండి. 11.ఇప్పుడు, మీడియం సైజు గిన్నె తీసుకుని అరకప్పు మొక్కజొన్న పిండిని వేయండి. 12. 2 చెంచాల మైదాను వేసి, అరచెంచా మిరియాల పొడిని వేయండి. 13.చిటికెడు ఉప్పు, కొన్ని నీళ్ళు పోసి, గడ్డలు లేకుండా బాగా కలపండి. 14. ఇప్పుడు మెరినేటడ్ పన్నీర్ ముక్కలు తీసుకుని, ఈ మిశ్రమంలో ముంచండి. 15. తర్వాత ఈ ముక్కలను బ్రెడ్ క్రంబ్స్ పొడిపై దొర్లించి, నూనెలో వేయండి. 16.బంగారు బ్రౌన్ రంగు వచ్చేదాకా వేగనివ్వండి. 17. బంగారు రంగులోకి మారాక, నూనె నుంచి తీసేసి టమాటా కెచప్ తో వేడివేడిగా వడ్డించండి.

# టి.వి ని శృతిమించి చూడటం వల్ల అనేక వ్యాధుల భారిన పడే ప్రమాదం ఎక్కువగా ఉందని మీకు తెలుసా?

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): చాలా మంది వ్యక్తులు ఏ మాత్రం ఖాళీ సమయం దొరికినా టి.వి ముందు కూర్చొని రిమోట్ చేతిలో పట్టుకొని, గంటల తరబడి అలా చూస్తూనే ఉండిపోతారు. మనలో ఎంతమంది ఇలా చేస్తున్నారని మీరు అనుకుంటున్నారు ? సరే కారణం ఏదైనా కావొచ్చు మీరు కూడా అలాంటి వ్యక్తి అయితే గనుక తక్షణం ఆ అలవాటుని మానివేయండి. అలానే గనుక చేస్తున్నట్లైతే అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తి అవి అధికం అయ్యే ప్రమాదం ఉంది. ఒక నూతన అధ్యయనం ప్రకారం టి.వి ని చాలాసేపు గనుక చూస్తున్నట్లైతే రక్తం గడ్డకట్టే అవకాశం రెట్టింపు అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. సుదీర్ఘ సమయం టి.విని చూడటం వల్ల గుండె సంబంధిత వ్యాధులు తలెత్తే అవకాశం ఉందని ఇప్పటికే అధ్యయనాలు చెప్పాయి కానీ, కాళ్లల్లో, చేతుల్లో, పొత్తికడుపు మరియు ఊపిరితిత్తుల్లో ఉండే నరాల్లో రక్తం గడ్డకట్టే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని మొదటిసారి ఈ అధ్యయనం చెబుతోంది. దీనినే సిరలోని థ్రోమ్బోంబోలిజం అని అంటారు.' టి.వి చూడటం అనే అలవాటు చెడ్డ అని కాదు కానీ, ఆలా ఎక్కువ సేపు టి.వి చూస్తున్న సమయంలో చాలామంది విపరీతమైన చిరుతిండ్లను తింటూ టి.వి ని చూస్తూ ఉంటారని' అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయానికి చెందిన ఒక ఆచార్యుడు చెప్పాడు. పరిశోధనలో భాగంగా 45 నుండి 65 సంవత్సరాల వయస్సు గల 15,158 వ్యక్తులను పరిశోధకులు పరీక్షించారు. అస్సలు లేదా ఎప్పుడో ఒక్కసారి టి.వి చూసేవారికంటే కూడా, తరచూ టి.వి చూసే వారిలో ఈ రక్తం గడ్డకట్టడం అనే సమస్య 1.7 రేట్లు ఎక్కువగా ఉందని గుర్తించారు. టి.వి ని అస్సలు చూడని లేదా ఎప్పుడో ఒక్కసారి చూసే వారికంటే కూడా, వ్యక్తులు ఎవరైతే కావాల్సినంత శారీరిక వ్యయం చేసి మరియు తరచూ టి.వి చూస్తారో అలాంటి వారిలో ఈ సమస్య 1.8% రేట్లు అధికంగా ఉందని గుర్తించడం జరిగింది. ' మీకున్న సమయాన్ని అత్యుత్తమంగా ఎలా గడపవచ్చు మరియు ఆరోగ్యవంతమైన జీవితాన్ని ఎలా కొనసాగించవచ్చు అనే విషయమై ఆలోచించడం మంచిది ' అని నిపుణులు చెబుతున్నారు.' టి.వి ముందు ఒక ట్రెడ్ మిల్ లేదా కదలని బైకుని పెట్టుకొని టి.వి చూస్తూ వాటితో మీరు వ్యాయామం చేయండి లేదా టి.వి చూడటాన్ని వాయిదా వేసి ఓ అరగంట సేపు నడకకు వెళ్ళండి ' అని నిపుణలు చెబుతున్నారు. ప్రతి సంవత్సరం అమెరికాలో 3 లక్షల నుండి 6 లక్షల ప్రజలు ఈ వ్యాధి భారిన పడుతున్నారట. గుండెనొప్పి లేదా గుండెపోటు తరువాత నాళ సంబంధిత వ్యాధుల్లో ఈ రక్తం గడ్డ కట్టే వ్యాధే అధికంగా కనపడుతుందట. సాధారణంగా ఈ వ్యాధి 60 ఏళ్ళు పై బడిన వ్యక్తుల్లో ఎక్కువగా కనిపిస్తుందట కానీ, ఏ వయస్సు వారికైనా వచ్చే అవకాశం ఉంది.' టి.వి ని ఎక్కువసేపు చూడటాన్ని నియత్రించడమే కాకుండా ఈ వ్యాధి భారినపడకుండా ఉండటానికి శారీరకంగా ఎప్పుడు ఉత్సాహంగా ఉంటూ మరియు ఆరోగ్యవంతమైన ఆహారాన్ని తీసుకొని సరైన బరువుతో శరీరం ఉండటం చాలా ముఖ్యం ' అని చెబుతున్నారు వైద్యులు. ఈ సహజమైన చిట్కాల ద్వారా రక్తం గడ్డకట్ట కుండా అరికట్టవచ్చు. వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం. 1. అల్లం :రక్తం గడ్డకట్టకుండా అరికట్టడంలో అల్లం ఎంతో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది ఒక దివ్య ఔషధంలా పనిచేసే అత్యుత్తమ సహజ సిద్ధమైన వస్తువు. యాంటిఆక్సిడెంట్ మరియు కడుపు మంట విరుగుడికి సంబంధించి ఎన్నో ఔషధ గుణాలు అల్లంలో పుష్కలంగా లభిస్తాయి. ఇవి రక్తం గడ్డకట్టకుండా నియంత్రిస్తాయి. అల్లం ని టీ లో వేసుకో వచ్చు లేదా మీరు తినే ఆహారంలో కూడా వేసుకోవచ్చు. 2. దాల్చిన చెక్క :రక్తం గడ్డకట్టడాన్ని అరికట్టడానికి మసాలాదినుసుల్లో అత్యుత్తమ మైనది దాల్చిన చెక్క. రక్తం గడ్డ కట్టడాన్ని అరికట్టడమే కాకుండా, ఇంతకు మునుపు రక్తనాళాల్లో ఎక్కడైనా రక్తం గడ్డ కట్టి ఉంటే, వాటిని కరిగించడంలో కూడా దాల్చిన చెక్క కీలకపాత్ర పోషిస్తుంది. మీరు తీసుకొనే ఆహారంలో క్రమం తప్పకుండా దాల్చిన చెక్కను వినియోగించడం వల్ల రక్తం గడ్డకట్ట కుండా పూర్తిగా అరికట్టవచ్చు. 3. పసుపు :కడుపులో మంటకు విరుగుడుగా మరియు రక్తాన్ని పలుచన చేసే గుణాలు పసుపులో అధికముగా ఉంటాయి. మీరు తినే ఆహారంలో తరచూ పసుపుని వేసుకోవడం వల్ల మీ శరీరంలో రక్తం గడ్డకట్ట కుండా అరికట్టవచ్చు. 4. పిప్పరమెంటు ( పుదీనా రకానికి చెందిన మూలిక ) :పిప్పరమెంటు లో విటమిన్ కె అధికంగా లభిస్తుంది. ఇది శరీరంలో రక్తం గడ్డకట్టడాన్ని పూర్తిగా తగ్గిస్తుంది. అంతేకాకుండా రక్తప్రసరణ బాగా జరగడానికి మరియు గుండె ఆరోగ్యంగా ఉండటానికి పిప్పరమెంటు ఎంతగానో ఉపయోగపడుతుంది

Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702. E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.